శుక్రవారం
19.9.2025
సంపుటి : 22
సంచిక : 01
పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-

ninadam.in
# నినాదం
నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


## జిఎస్టీ సంస్కరణలకు ఎపి తొలిమద్దతు

- ప్రజలకు మేలు కలిగించాలన్నదే లక్ష్యం
- సంస్కరణతో ప్రజల ఆదాయం మెరుగవుతుంది
- శాసనసభలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ➤ 2వ పేజిలో..



## జిఎస్టీ సంస్కరణలు స్వాగతిస్తూ...

# అసెంబ్లీ తీర్మానం



- జీఎస్టీ 2.0 సంస్కరణలతో పేదలకు ఎంతోమేలు
- 140 కోట్ల మందికి మేలు జరుగుతుంది
- ఇలాంటి సాహసం కేవలం మోడీకే సాధ్యం
- అసెంబ్లీలో సిఎం చంద్రబాబు నాయుడు

అమరావతి, (నినాదం): జీఎస్టీ 2.0 సంస్కరణలను స్వాగతిస్తూ ఏపీ అసెంబ్లీ తీర్మానం చేసింది. ఇది పేదలకు పెద్ద ఊరట కలిగించే అంశంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. దేశంలో తొలిసారిగా జీఎస్టీ 2.0 సంస్క రణలపై ఏపీ శాసనసభ తీర్మానం చేసిందని తెలిపారు. జీఎస్టీ 2.0 కొత్త శ్లాబుల వల్ల జరిగే ప్రయోజనాల గురించి శాసనసభ ద్వారా రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. తన రాజకీయ జీవితంలో మొదటిసారి ఇలాంటి జీఎస్టీ సవరణలు చూశానని చెప్పుకొచ్చారు. గతంలో డబ్బులు లేనప్పుడు ➤ 2వ పేజిలో..

## పదిరోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు

### బిఎసి సమావేశంలో నిర్ణయం



ఏపీ అసెంబ్లీ సమావేశాలు 10 రోజుల పాటు నిర్వహించాలని స్పీకర్ అయ్యన్న పాత్రుడి అధ్యక్షతన జరిగిన బీఏసీ సమావేశంలో నిర్ణయించారు.. సభలో చర్చించేందుకు 18 అంశాలను తెదేపా ప్రతిపాదించింది. గురువారం ఏపీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో అసెంబ్లీ సమావేశాలు ఈనెల 30వ తేదీ వరకు జరగనున్నాయి. 10 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని బీఏసీ సమావేశంలో నిర్ణయించారు. శాసన సభ స్పీకర్ అయ్యన్న పాత్రుడి అధ్యక్షతన జరిగిన శాసనసభ వ్యవహారాల సలహా కమిటీ భేటీలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు ➤ 2వ పేజిలో..

## ఎపి లిక్కర్ స్కామ్ కేసులో

# ఈడీ దాడులు

ఏకకాలంలో 20 చోట్ల పెద్ద ఎత్తున తనిఖీలు

సిట్నివేదిక ఆధారంగా రంగంలోకి దిగిన ఇడి




అమరావతి, (నినాదం):రూ.3,500 కోట్ల విలువైన ఏపీ లిక్కర్ స్కామ్ అంశంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. తెలంగాణ, ఏపీ, తమిళనాడు, కర్ణాటక, దిల్లీలో ఈడీ తనిఖీలు చేపట్టింది. మద్యం కుంభకోణం కేసులో నిందితుల సంస్థలు, కార్యాలయాల్లో అధికారులు సోదాలు చేశారు. 5 రాష్ట్రాల్లోని 20 ప్రాంతాల్లో ఈ సోదాలు జరిగాయి. మరోవైపు ఏపీ మద్యం కుంభకోణం కేసులో సిట్ ఇప్పటివరకూ 29 మంది వ్యక్తులు, 19 సంస్థలను నిందితులుగా చేర్చింది. 12 మందిని అరెస్టు చేసింది. ధనుంజయరెడ్డి (ఏ-31), కృష్ణమోహన్‌రెడ్డి (ఏ-32), బాలాజీ గోవిందప్ప (ఏ-33), పైలా దిలీప్ (ఏ-30)లు బెయిల్‌పై బయటకు రాగా.. చెవిరెడ్డి భాస్కరరెడ్డి, వెంకటేశ్‌నాయుడు సహా మొత్తం 8 మంది ఇంకా జైల్లోనే ఉన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఏకకాలంలో తెలంగాణ, ఏపీ, తమిళనాడు, కర్ణాటక, ఢిల్లీలలోని 20 ప్రాంతాల్లో దాడులు జరిగాయి. మద్యం కుంభకోణం నిందితుల సంస్థలు, కార్యాలయాల్లో అధికారులు సోదాలు చేశారు. లిక్కర్ స్కాంలో ఉన్న నిందితుల ఇళ్లలోనూ ఈడీ సోదాలు జరిగాయి. నకిలీ ఇన్వాయిస్‌లు, పెంచిన మద్యం ధరల వెనుక భారీ స్కాం జరిగినట్లు ఈడీ గుర్తించింది. ఈ కేసులో సిట్ ఇప్పటివరకూ 29 మంది వ్యక్తులు, 19 సంస్థలను నిందితులుగా చేర్చి.. 12 మందిని అరెస్టు చేసింది. ఏపీ మద్యం కుంభకోణం మొత్తం విలువ రూ. 3,500 కోట్లుగా ➤ 2వ పేజిలో..

## ప్రతిపక్షహోదా కాదు...సభకు వచ్చి మాట్లాడు

### సభకు రాకుండా హోదా కావానడం సిగ్గుచేటు - ఇలాంటి వారి గూబ పగులగొట్టాలన్న అచ్చన్న



మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి అచ్చెన్నాయుడు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. జగన్ ప్రతిపక్ష హోదా అడగడం పట్ల మండి పడ్డారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ... ప్రతిపక్ష హోదా అడుగుతున్న జగన్ చెంప పగలగొట్టాలంటూ సంచలన ➤ 2వ పేజిలో..

## అర్హులందరికీ పెన్షన్ ఇస్తున్నాం 2

- 11,98,501 మంది పింఛన్ సౌకర్యం
- ఎవ్వరినీ కూడా జాబితా నుంచి తొలగించలేదు

మండలిలో సభ్యుల ప్రశ్నలకు మంత్రి శ్రీనివాస్ సమాధానం

## ప్రతిపక్ష హోదా కోసం పట్టుబట్టమేంటి

### ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక అసెంబ్లీకి రావాల్సిందే

### జగన్, కెసిఆర్‌ల తీరుపై మండిపడ్డ నారాయణ



విజయవాడ, (నినాదం): తెలుగు రాష్ట్రాల్లో మాజీ ముఖ్యమంత్రులు అసెంబ్లీకి రాకపోవడంతో సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయినప్పటి నుంచి ఇరు రాష్ట్రాల మాజీ సీఎంలు అసెంబ్లీ 2

## సాఫ్ట్‌వేర్‌తో ఓట్ల తొలగింపు అసాధ్యం

- రాహుల్ విమర్శలను ఖండించిన ఇసి
- అబద్దాల ప్రచారంతో అస్థిరత సృష్టించే యత్నం
- రాహుల్ విమర్శలపై మండిపడ్డ బిజెపి నేతలు




న్యూఢిల్లీ, (నినాదం): ప్రత్యేక సాఫ్ట్‌వేర్ వాడి ఓట్లను తొలగిస్తున్నారంటూ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేసిన విమర్శలను కేంద్ర ఎన్నికల సంఘం ఖండించింది. అదంతా నిరాధార, అసత్య ప్రచారమని వెల్లడించింది. ఆన్‌లైన్ వేదికగా ఓట్లను తొలగించడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. సంబంధిత వ్యక్తికి సమాచారం ఇవ్వకుండా ఏ ఒక్కరి ఓటు తొలగించడం లేదు.. ఆన్‌లైన్‌లో మరెవరూ తొలగించలేరని కూడా వివరించింది. 2023లో అలంద్ అసెంబ్లీ నియోజవర్గంలో ఓటర్ల తొలగింపునకు విఫల ప్రయత్నాలు జరిగాయి. ఆ వ్యవహారంపై దర్యాప్తు కోసం ఎన్నికల ➤ 2వ పేజిలో..

## మత్స్యకారులు వేటకు వెళ్లొద్దు

### విశాఖ తుపాన్ హెచ్చరికల కేంద్రం




విశాఖపట్టణం: రాష్ట్రంలో పలు చోట్ల తేలిక పాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని విశాఖ తుపాన్ హెచ్చరిక కేంద్రం అధికారి తెలిపారు. రాయలసీమ, తెలంగాణ, మరాఠ్వాడ ప్రాంతాలలో ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని చెప్పారు. రాయలసీమలో కొన్ని చోట్ల పిడుగులతో ➤ 2వ పేజిలో..

## బంగ్లా చొరబాటుదారులకు అండ

### ఓట్లచోరీ ఆరోపణల వెనక ఇదే లక్ష్యం

### రాహుల్ తీరుపై మండిపడ్డ అమిత్ షా



పాట్నా, (నినాదం): ఓట్ల చోరీ అంటూ 'ఇండియా' కూటమి తప్పుడు ఆరోపణలు చేస్తోం దని కేంద్ర మంత్రి అమిత్ షా విమర్శించారు. భాజపా అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను తొలగిస్తుందని గతంలో ఇదే తరహా దుష్ప్రచారం ➤ 2వ పేజిలో..


## లిక్కర్ స్కామ్ కేసులో సిట్ కస్టడీకి మిథున్ రెడ్డి

### రెండ్రోజులు కస్టడీకి అనుమతించిన ఎసిబి కోర్టు



విజయవాడ, (నినాదం): ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టిస్తోన్న ఏపీ లిక్కర్ స్కాం కేసులో మరో కీలక పరిణామం చోటు చేసు కుంది.. ఈ కేసులో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎంపీ మిథున్ రెడ్డిని పోలీస్ కస్టడీకి ఇస్తూ విజయవాడలోని ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ➤ 2వ పేజిలో..

# ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌తో ఓట్ల తొలగింపు



- ఇతర రాష్ట్రాల ఫోన్లు ఉపయోగింపు
- ఒక రాష్ట్రం తరవాత మరో రాష్ట్రం
- కాంగ్రెస్‌కు పడే ఓట్ల జాబితా గుర్తించి చర్య
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాహుల్ వివరణ

న్యూఢిల్లీ, (నినాదం):కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి తీవ్ర ఆరోపణలు చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీకి పట్టున్న ప్రాంతాల నుంచి ఓట్లను తొలగించారని విమర్శించారు. రాష్ట్రం వెలుపలి నుంచి నకిలీ లాగిన్లు, ఫోన్ నంబర్లను ఉపయోగించి ఓటర్ ఐడీలను తొలగించినట్లు వ్యాఖ్యానిం చారు. సాఫ్ట్‌వేర్‌ను వినియోగించి కేంద్రీకృత ➤ 2వ పేజిలో..

## యూరియా కొరతపై వైసిపి

# వాయిదా తీర్మానం

- మండలిలో చర్చకు పట్టుబట్టిన వైకాపా సభ్యులు
- గందరగోళం మధ్య పది నిముషాలు వాయిదా




అమరావతి, (నినాదం):ఏపీ శాసనమండలి సమావేశాలు ప్రారంభమైన కొద్ది సేప టికే వైసీపీ సభ్యుల ఆందోళనతో వాయిదా పడింది. సభ మొదలవగానే యూరియా కొరత, గిట్టుబాటు ధరలపై వైసీపీ వాయిదా తీర్మానం ఇచ్చింది. అయితే వైసీపీ వాయిదా తీర్మానాన్ని చైర్మన్ తిరస్కరించారు. దీంతో వైసీపీ సభ్యులు సభలో నినాదాలు చేశారు. ➤ 2వ పేజిలో..

# అనేక గ్రామాల్లో తొలగని బురద

### సీజనల్ వ్యాధుల నివారణకు ఇదే మార్గం - సవాల్‌గా మారిన పారిశుద్ధ్య నిర్వహణ

ఏలూరు, (నినాదం): ఏటా వానాకాలంలో అంటు వ్యాధులు ప్రబలడం సర్వసాధా రణంగా మారింది. చలికాంల వచ్చే సరికి స్వైన్ ఫ్లూ లాంటి వ్యాధులు విజృంభిస్తుంటాయి. పట్టణాలు, పల్లెలు అనే తేడా లేకుండా స్వచ్ఛంగా ఉంచాలని పదేపదే ప్రచారం చేస్తున్నా ప్రజలు పట్టించుకోవడం లేదు. ఎవరికి వారు తమకేంటన్న భావనతో అపరిశుభ్రతకు కారణమవుతున్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో ఇటీవలి వర్షాలు వరదల కారణంగా పలుప్రాంతాలు కంపు కొడుతున్నాయి. అనేక లంకగ్రామాలు, విలీన మండలాల గ్రామాలు ఇంకా బురదలోనే ఉన్నాయి. ప్రజలు దీంతో సహవాసం చేస్తూ అవస్థలు పడుతున్నారు. మురుగునీటి పారుదల సక్రమంగా లేకపోవడం వల్ల ఏలూరులో వింతవ్యాధి ఇటీవల ప్రజలను తీవ్రంగా భయపెట్టింది. ఇకపోతే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నామని నాయకులు చెపుతున్నా వాస్తవం వేరే రకంగా కనిపిస్తోంది. పారిశుద్ధ్య లేమి కారణంగానే ఇటువంటి వ్యాధులు ప్రబలుతున్న విషయం సుస్పష్టం. అపరిశుభ్రత కారణంగా దోమలు విజృంభించడం, వింతవ్యాధులు ➤ 2వ పేజిలో..



నినాదం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం
19.9.2025
ninadam.in

# యూరియా కొరతపై వైసిపి వాయిదా తీర్మానం

అయితే యూరియా, గిట్టుబాటు ధరలపై సమయం కేటాయించాలని మంత్రి అచ్చెన్నాయుడు కోరారు. చర్చకు తము రెడీ అంటూ సమాధానం ఇచ్చారు. ఎవరి ప్రభుత్వంలో ఏం చేశారు అనేది చర్చలో తేలుద్దామంటూ మంత్రి సవాల్ విసిరారు. యూరియా, పంటలకు గిట్టుబాటు ధరలపై బీఏసీ సమావేశంలో సమయం కేటాయిస్తే ఎన్ని గంటలు అయినా చర్చ చేయడానికి ప్రభుత్వం సిద్ధం అని అచ్చెన్న స్పష్టం చేశారు. అయితే మంత్రి సమాధానం చెప్పినప్పటికీ వైసీపీ ఎమ్మెల్సీలు నినాదాలు చేస్తూ చైర్మన్ పోడియం వద్ద ఆందోళనకు దిగారు. యూరియా కొరత సిగ్గు సిగ్గు అంటూ నినాదాలు చేశారు. పంటలకు గిట్టుబాటు ధరలు లేవంటూ సిగ్గు సిగ్గు చైర్మన్ పోడియం దగ్గర నినాదాలు చేస్తూ ఆందోళనకు దిగారు వైసీపీ సభ్యులు. అయితే వైసీపీ ఎమ్మెల్సీలకు టీడీపీ ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ స్ట్రాం÷-రగ్ కౌంటర్ ఇచ్చారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వసతులు కల్పించక పోవడం సిగ్గు సిగ్గు అంటూ ప్రశ్న అడుగుతూ వ్యాఖ్యానించారు ఎమ్మెల్యే. కాగా.. బీఏసీ సమావేశంలో సమయం కేటాయిస్తే చర్చించేందుకు తాము సిద్ధం అని మంత్రి చెబుతున్నారని వైసీపీ ఎమ్మెల్సీలకు నచ్చచెప్పేందుకు చైర్మన్ ప్రయత్నించారు. అయినా వైసీపీ సభ్యులు నినాదాలు ఆపని పరిస్థితి. మరోవైపు సభలో వైసీపీ సభ్యుల నినాదాలకు పోటీగా టీడీపీ సభ్యులు కూడా నినాదాలు చేశారు. రైతు ద్రోహి జగన్ అంటూ కావలి గ్రీష్మా నినాదాలు చేశారు. ఈ క్రమంలో సభలో పరిస్థితి గందరగోళంగా మారడంతో మండలి చైర్మన్ సభను పది నిమిషాల పాటు వాయిదా వేశారు.

## అర్హులందరికీ పెన్షన్ ఇస్తున్నాం

**అమరావతి, (నినాదం):** అర్హులయిన వారికి పింఛన్లు ఎక్కడా తొలగించలేదని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు. లబ్ధిదారులు ఎవరైనా చనిపోతే వెంటనే ఆ కుటుంబంలో మరొకరికి ఇస్తున్నామని చెప్పారు. అనర్హులకు మాత్రమే నోటీసులు ఇస్తున్నామని చెప్పారు. పింఛను పథకంపై శాసన మండలిలో ప్రశ్నోత్తరాలు సమయంలో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. రాష్ట్రంలో 50-59 ఏళ్ల మధ్య ఉన్న 11,98,501 మంది పింఛను పొందుతున్నారని చెప్పారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పేదలకు ఇచ్చే పింఛన్లను రూ. 3వేల నుంచి రూ. 4వేలకు ఒకేసారి పెంచామన్నారు. అనర్హులకు నోటీసులు ఇచ్చి 2 నెలల్లో రీ వెరిఫికేషన్ చేయాలని వైద్యశాఖకు సూచించామని తెలిపారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వం పింఛన్లు ఇస్తోందన్నారు. శాసనమండలి సమావేశాల్లో ప్రశ్నోత్తరాల్లో 50 ఏళ్లకు పింఛన్ పథకంపై చర్చ జరిగింది. సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమాధానం ఇచ్చారు. 50-59 వయసు మధ్య ఉన్నవారు 11,98,501 మంది పింఛన్ పొందుతున్నారని.. ప్రతి నెలా ఒకటో తేదీన పేదలకు పింఛన్లు ఇస్తున్నామని వెల్లడించారు. వృద్ధులకు ఇచ్చే పింఛన్లను 3 వేల నుంచి 4 వేలకు ఒకేసారి పెంచామని... అర్హులకు ఎక్కడా పింఛన్లు తొలగించలేదని స్పష్టం చేశారు. పెన్షన్ తీసుకునే భర్త చనిపోతే భార్యకు స్పౌజ్ పెన్షన్ అందిస్తున్నామన్నారు. పెన్షన్‌లను 200 నుంచి వెయ్యి రూపాయలు చేసినా, ఆ తర్వాత నాలుగు వేలు చేసినా, 15 వేల వరకు పెన్షన్ అందిస్తోన్న ఘనత ఎన్డీయే ప్రభుత్వానిదే అని మంత్రి చెప్పుకొచ్చారు. పెన్షన్‌లు పెంచుకుంటూ పోతామని మాయ మాటలు చెప్పలేదన్నారు. అత్యవసర పరిస్థితిలో ఊరు దాటి వెళ్ళిన వాళ్లకు మూడు నెలలు సమయం ఇచ్చామని.. తెలిపారు. అర్హులకు ఎక్కడా పెన్షన్‌లను తొలగించలేదని, ప్రతీ అర్హుడికి ఈ ప్రభుత్వంలో పెన్షన్ అందుతుందని స్పష్టం చేశారు. చేనేత కార్మికులకు 50 సంవత్సరాల వయస్సు వారికి ఫించన్ మంజూరు చేశామన్నారు. ఆదివాసి గిరిజనులకు, కల్లు గీత కార్మికులకు పెన్షన్‌లను మంజూరు చేస్తున్నామని మంత్రి కొండపల్లి చెప్పారు. పెన్షన్‌ల పంపిణీపై వైసీపీ తప్పుడు ప్రచారాలు మానుకోవాలని హితవుపలికారు. మూడు వేల పెన్షన్‌ను 5 వేలు పెంచారని, ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే మూడు నెలల పెంచిన పెన్షన్ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులలో డయాలసిస్ చేయించు కుంటున్న వారికి వయస్సుతో సంబంధం లేకుండా పెన్షన్ ఇచ్చిన ఘనత ఈ ప్రభుత్వానిదే అని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమాధానం ఇచ్చారు.

### ప్రతిపక్ష హోదా కోసం

## పట్టుబట్టమేంటి

ముఖం చూపించిన దాఖలాలే లేవని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎమ్మెల్యేలుగా గెలిచిన.. ప్రజా సమస్యల తరపున వారు మాట్లాడక పోవడంతో.. నియోజకవర్గ ప్రజల్లో నుంచి అసంతృప్తి వ్యక్తం అవుతుంది. అయితే.. ఏపీలో మాజీ సీఎం జగన్ తనకు ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీలో అడుగు పెడతానంటూ.. భీష్మించుకుని కూర్చున్న సంగతి తెలిసిందే. రాజ్యాంగంలో ప్రతిపక్ష హోదాకు ఉన్న నియమ నిబంధనల ప్రకారం జగన్‌కు ప్రతిపక్ష హోదా ఇచ్చేది లేదని కూటమి ప్రభుత్వం ఇప్పటికే పలుమార్లు స్పష్టం చేసింది. మరోపైపు తెలంగాణలో మాజీ సీఎం కేసీఆర్ తన అనారోగ్య సమస్యల వల్ల అసెంబ్లీ సమావేశాలకు రాలేకపోతున్నానని.. కాలం గడుపుతున్నారు. ఈ నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల మాజీ సీఎంలపై సీపీఐ నేత నారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో పోటీ- చేసి ఎమ్మెల్యేలుగా గెలిచిన మాజీ సీఎం జగన్ రెడ్డి, తెలంగాణ మాజీ సీఎం చంద్రశేఖర్ రావులు అసెంబ్లీకి రావాలని ఆయన డిమాండ్ చేశారు. అసెంబ్లీకి రాకపోవడం అంటే.. మీకు ఓటు- వేసిన ప్రజానీకాన్ని మోసం చేయటడమే అని మండిపడ్డారు. ప్రతిపక్ష హోదా ఇవ్వలంటే కొన్ని లెక్కలు వుంటాయని.. అవేవి తెలియకుండా జగన్ మాట్లాడుతున్నారని విమర్శించారు. ఎన్నికల్లో గెలిచి అధికారం వస్తే అసెంబ్లీకి వస్తారు.. లేకపోతే ముఖం చాటేస్తారా అని నిలదీశారు. అధికారం ఉన్నా లేకపోయినా అసెంబ్లీకి రావాలని ఆయన డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేలుగా గెలిచి అసెంబ్లీకి రాకపోవటం అంటే.. పెళ్లి చేసుకుని కాపురానికి రాకపోవటమే అని నారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు.

## బంగ్లా చొరబాటుదారులకు అండ

చేసిందన్నారు. బిహార్‌లోని డెహరీ ఆన్ సోన్‌లో పార్టీ శ్రేణులతో సమావేశమైన సందర్భంగా ఆయన ఈ మేరకు మాట్లాడారు. బంగ్లాదేశీ చొరబాటుదారులను రక్షించడమే లక్ష్యంగా రాష్ట్రంలో ఇటీవల రాహుల్ గాంధీ యాత్ర నిర్వహించారని ఆరోపించారు. ఒకవేళ ప్రతిపక్ష కూటమి అధికారంలోకి వస్తే.. రాష్ట్రమంతా చొరబాటు-దారులతో నిండిపోతుందని వ్యాఖ్యానించారు. బంగ్లాదేశ్ నుంచి వచ్చిన చొరబాటుదారులను రక్షించడమే రాహుల్ గాంధీ 'ఓటర్ అధికార్ యాత్ర' ప్రధాన ఉద్దేశం. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికీ తిరుగుతూ.. 'ఇండియా' కూటమి అధికారంలోకి వస్తే బిహార్ చొరబాటు దారులతో నిండిపోతుందని చెప్పండి. అదేవిధంగా 'ఓట్ల చోరీ' అంటూ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టండి. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను రద్దు చేయడానికి భాజపా యత్నిస్తుందని గతంలో ఇదే తరహా ఆరోపణలు చేశారు. కానీ.. అలాంటిదేమీ జరగలేదు కదా' అని కాషాయ శ్రేణులను ఉద్దేశించి అమిత్ షా పేర్కొన్నారు. బిహార్‌లో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించేందుకు అమిత్ షా ఈ పర్యటన చేపట్టారు. మగధ-శాహాబాద్ ప్రాంతంలోని 10 జిల్లాల నేతలతో సమావేశమయ్యారు. 2020 అసెంబ్లీ ఎన్నికలు, గత ఏడాది లోక్‌సభ ఎన్నికల్లో ఇక్కడ ఎన్డీయే పనితీరు అంతంతమాత్రంగానే ఉండటంతో ప్రత్యేక దృష్టి సారించినట్లు- సమాచారం. అంతకుముందు సీఎం నీతీశ్ కుమార్ పాట్నాలో అమిత్ షాను కలిశారు. తాను ఎన్డీయేలోనే ఉంటానని ఇటీ-వల ప్రధాని మోదీ సమక్షంలో నీతీశ్ స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

# జీఎస్టీ సంస్కరణలు స్వాగతీస్తూ అసెంబ్లీ తీర్మానం

ట్యాక్స్ వేసేవారని.. దీంతో ప్రజలు ఇబ్బందులు పడేవారని తెలిపారు. ఆర్థిక సంస్క రణలు, టెక్నాలజీ, సవరణలను అమలు చేయడానికి తాను ముందు ఉంటానని ఉద్ఘాటించారు. ఎవరైతే సంపద సృష్టించలేరో వారికి సంక్షేమం ఇచ్చే అర్హత లేదని చమత్కరించారు. జీఎస్టీ స్లాబ్‌లలో మార్పు వస్తే ఇబ్బందులు వస్తాయని.. ఆదాయం తగ్గుతుందని ఆర్థిక శాఖ అధికారులు తనకు మొదట చెప్పారని గుర్తుచేశారు. అయితే వారితో దేశమే తొలి ప్రాధాన్యమని.. దాని తర్వాతే ఆదాయమని తాను చెప్పానని అన్నారు. ముందు ఏపీ నుంచి అధికారులు వెళ్లి జీఎస్టీ 2.0 సంస్కరణలకు మద్దతు ఇవ్వాలని ఆదేశించినట్లు చెప్పారు. ఐదు టైర్ల స్లాబ్‌ల నుంచి 2 స్లాబ్‌లకు జీఎస్టీని మార్చడం వల్ల 140 కోట్ల మందికి మేలు జరుగుతుందని తెలిపారు. ఈసారి అన్ని పండుగలు ఘనంగా చేసుకునే అవకాశం వస్తుందని చెప్పుకొచ్చారు. గతంలో సంక్రాంతికి కానుక ఇచ్చామని ఈరోజు జీఎస్టీ సవరణలతో 12 శాతంలో ఉన్న వారు సున్నా శాతం జీఎస్టీ కిందకు వచ్చేస్తారని తెలిపారు. కొంతమందే ఇలాంటి జీఎస్టీ సవరణలు చేయగలుగుతారని అలాంటి వారిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముందుంటారని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. 11 సంవత్సరాల్లో ప్రధాని మోదీ నిర్ణయాలు చూస్తే ట్యాక్స్ పేయర్స్ 130 శాతం మంది పెరిగారని వివరించారు. జీఎస్టీ బిల్లులు 207 శాతం పెరిగాయని... ఈరోజు రూ. 22.08 లక్షల కోట్ల ఆదాయం జీఎస్టీ ద్వారా వస్తోందని వెల్లడించారు. అన్ని రాష్ట్రప్రభుత్వాలకు జీఎస్టీ 2.0 సవరణలను వివరించిన తర్వాతనే ఆమోదించారని తెలిపారు. ఇంకా కొంచెం కష్టపడితే డబుల్ డిజిట్స్ సాధించే ఏ-కై-క దేశం భారతదేశమే అవుతుందని నొక్కిచెప్పారు సీఎం చంద్రబాబు. జీఎస్టీ వల్ల రూ. 2లక్షల కోట్లు- జనరేట్ అవుతుందని వివరించారు. ఎంత ఇన్సెంటివ్స్ ఇస్తున్నామో అంత ప్రభావం జీఎస్టీ 2.0 సవరణల ఒక్క నిర్ణయం వల్ల వస్తుందని అన్నారు. ట్యాక్స్ , ఉద్యోగాలు, ఆదాయం ఇలా ఒకదానికి ఒకటి ఆధారపడి ఉండి ఆర్థిక వ్యవస్థకు బూస్ట్‌గా తయారు అవుతాయని చెప్పుకొచ్చారు. ఈ బెనిఫిట్‌ను డబుల్ ఇంజన్ సర్కార్ ఎలా ఉపయోగపడుతుందో ప్రజలకు చెప్పాలని సూచించారు. నిత్యావసరాలు చాలా వరకూ బెనిఫిట్ లభిస్తుందని పేర్కొన్నారు.

### పదిరోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు

మంత్రులు నాదెండ్ల మనోహర్, పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యేలు జీవీ ఆంజనేయులు, విష్ణుకుమార్ రాజు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అసెంబ్లీ సమావేశాల నిర్వ హణపై తుది నిర్ణయం తీసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ స్లాబ్ లు తగ్గించడంతో ధరలు తగ్గడం, ప్రజలకు కలిగిన లాభంపై ఇవాళ్టి సభలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రకటన చేయనున్నారు. ఈ ప్రకటనపై పలువురు ఎమ్మెల్యేలు మాట్లాడనున్నారు. కేంద్రాన్ని అభినందిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు సమాధానం ఇవ్వనున్నారు. అలాగే, జలవనరుల శాఖపై నేడు చర్చ జరపనున్నారు. ఈ నెల 22న శాంతి భద్రతలు, 23న వైద్యారోగ్యం, 24న పరిశ్రమలు, 25న సూపర్ సిక్స్ పథకాలు, 26న క్వాంటం, 27న లాజిస్టిక్స్, 29న స్వర్ణాంధ్ర దిశగా ఏపీ, 30వ తేదీన రాయలసీమ- కోస్తా- ఉత్తరాంధ్ర అభివృద్ధిపై ప్రధానంగా చర్చించనున్నారు. ఈ నెల 20, 21, 28 తేదీల్లో అసెంబ్లీకి సెలవులు ఇచ్చారు. ప్రతీ రోజు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ అసెంబ్లీ సమావేశాలు జరపాలని బీఏసీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ప్రశ్నోత్తరాలతో పాటు జీరో అవర్ లోనూ సభలో మంత్రులు ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు. అసెంబ్లీలో చర్చించేందుకు 9 అంశాలను బీజేపీ ప్రతిపాదించింది.

### ప్రతిపక్షహోదా కాదు...సభకు వచ్చి మాట్లాడు

వ్యాఖ్యలు చేశారు. 11 సీట్లు- వచ్చిన పార్టీ నేతలు ప్రతిపక్ష హోదా అడుగుతుంటే గూబ పగలగొట్టాలి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓడిపోయిన నాయకుడు అసెంబ్లీలోకి వచ్చి కూర్చుంటే ఎంత తప్పో ... జగన్ ప్రతిపక్ష హోదా అడగటం కూడా అంతే తప్పు అని అన్నారు. వైసీపీ ఎమ్మెల్యేల అనర్హత వేటుపై అసెంబ్లీలో చర్చించి స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని.. అది స్పీకర్ పరిధిలోని అంశమని వెల్లడించారు. జగన్ ప్రతిపక్ష హోదా అడగటం మానేసి అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై చర్చించాలి అంటూ అచ్చెన్నాయుడు హితవుపలికారు. వైసీపీ నేతలపై శాసనమండలి చీఫ్ విప్ పంచమర్తి అనురాధ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన జగన్, వైసీపీ నేతలు బావిలో దూకాలంటూ మండిపడ్డారు. పోలవరం కట్టనందుకు జగన్ బావిలో దూకాలన్నారు. శాసనమండలిలో వైసీపీ ఎమ్మెల్సీలు పిచ్చి పిచ్చి ప్రశ్నలు అడిగి సమాధానం వినకుండా సభ నుంచి పారిపోతున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. వార్డు మెంబర్‌గా కూడా గెలవని సజ్జల కూటమిపై విమర్శలు చేస్తున్నారన్నారు. వైసీపీ నేతలు బయట ఉండి పిచ్చిపిచ్చి విమర్శలు చేస్తే సహించమని.. సభకు వచ్చి మాట్లాడాలని అనూరాధ హితవు పలికారు.

# ఎపి లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ దాడులు

ఈడీ అంచనా వేసింది. నకిలీ ఇన్‌వాయిస్‌లు, పెంచిన బిల్లుల ఆధారంగా కిక్ బ్యాక్‌లు చెల్లింపులు జరిగాయని దర్యాప్తులో బయటపడింది. పలు కంపెనీలు, మద్య వ్యాపారాలకు సంబంధించిన కీలక వ్యక్తులు ఈ స్కాంలో ప్రమేయం ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేస్తోంది. ఫ్రంట్ కంపెనీలు ద్వారా డబ్బు లావాదేవీలు జరిగాయని ఈడీకి ఆధారాలు లభించాయి. కిక్ బ్యాక్‌ల కోసం తప్పుడు ఖర్చుల చూపులు, మేనిప్యులేటెడ్ బిల్లులు వాడారని ఆరోపణలు ఉన్నాయి. నిందితుల ఇళ్లు, ఆఫీసులు, గోదాములు, సంబంధిత అకౌంటింగ్ సంస్థల ప్రాంగణాల్లో శోధనలు జరుగుతున్నాయి. ఏపీ ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ రిపోర్టులు, ఐటీ శాఖ సమాచారం ఆధారంగా ఈడీ కేసు నమోదు చేసింది. కుంభకోణంలో రాజకీయ సంబంధాల కోణాన్ని కూడా పరిశీలిస్తోంది. ఈడీ దాడుల్లో పెద్ద మొత్తంలో డాక్యుమెంట్లు, డిజిటల్ డేటా, లావాదేవీల రికార్డులు స్వాధీనం చేసుకునే అవకాశం ఉంది. హవాలా మార్గంలో సుమారు వందల కోట్ల సొమ్ము తరలింపులు జరిగాయని అనుమానం వ్యక్తం చేస్తోంది. ఈ దాడులు మరికొన్ని రోజులు కొనసాగే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ కేసుకు సంబంధించిన ఇప్పటికే పలువురు నిందితులు.. ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్పలు అరెస్ట్ అయి.. బెయిల్‌పై జైలు నుంచి విడుదలయ్యారు. ఇక ఇదే కేసులో అరెస్ట్ అయి.. రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి సైతం బెయిల్ కోసం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అలాంటి వేళ.. ఈ మద్యం కుంభకోణంలో దర్యాప్తు చేసేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రంగంలోకి దిగింది. ఆ క్రమంలో చెన్నై, హైదరాబాద్, న్యూఢిల్లీలోని పలు ప్రాంతాల్లో ఈడీ అధికారులు గురువారం ముమ్మర దాడులు నిర్వహించారు. దాదాపు 10 బృందాలు ఈ దాడుల్లో పాల్గొన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఈ కేసులో ప్రధాన నిందితుడు రాజ్ కసిరెడ్డి ఆస్తులపై ఈడీ దృష్టి సారించినట్లు సమాచారం. మద్యం వ్యవహారంలో పొందిన ముడుపులను షెల్ కంపెనీలకు పంపిన తద్వారా నల్ల ధనాన్ని వైట్‌గా మార్చారంటూ ఇప్పటికే రాజ్ కసిరెడ్డిపై సిట్ నిగ్గు తేల్చింది. ఈ వ్యవహారానికి సంబంధించి..

సిట్ నుంచి ఈడీ సీనియర్ అధికారులు అందుకు సంబంధిందచిన సమగ్ర సమాచారాన్ని మూడు రోజుల క్రితమే తీసుకున్నట్లు తెలుస్తోంది. మొత్తం 23 సూట్ కేసు కంపెనీలలో జరిగిన లావాదేవీలపై ఈడీ ఈ సందర్భంగా దృష్టి సారించినట్లు తెలుస్తోంది. అలాగే ఇప్పటి వరకు సిట్ దాఖలు చేసిన చార్జిషీట్‌లోని నిందితుల ఆస్తులు, కంపెనీలపై సైతం ఈడీ దృష్టి సారించింది. అదే విధంగా హైదరాబాద్‌లో సిట్ స్వాధీనం చేసుకున్న రూ. 11 కోట్ల నగదు వివరాలను సైతం ఈడీ అధికారులు అడిగి తెలుసుకున్నట్లు తెలుస్తోంది. ఈ దాడులు సమయంలో ఎప్పటికప్పుడు సిట్ అధికారులతో సంప్రదిస్తూ.. తమకున్న సందేహాలను ఈడీ అధికారులు నివృత్తి చేసుకుంటున్నారని సమాచారం. తిరుపతి, హైద్రాబాద్‌లోని మరి కొన్ని కంపెనీలపై కూడా ఈ దాడులు చేసేందుకు మరిన్ని బృందాలు ఇప్పటికే ఢిల్లీ నుంచి బయలు దేరినట్లు తెలుస్తుంది. అందుకోసం ఉన్నతాధికారులు ఆదేశాలు మేరకు తిరుపతిలో పలు బృందాలు ఎదురు చూస్తున్నాయి

# ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌తో ఓట్ల తొలగింపు

పద్ధతిలో ఈ చర్యలకు పాల్పడినట్లు ఆరోపించారు. ఈ మేరకు దిల్లీలో మీడియా సమావేశంలో ఆరోపణలు చేశారు. ఓట్ల తొలగింపు అంతా వ్యక్తులతో గాకుండా సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి చేస్తున్నారు. అదంతా ఒక పక్రియ ప్రకారం జరుగుతోంది. ప్రతిపక్షాలకు ఓట్లు- వేసే కమ్యూనిటీలను మరీ ముఖ్యంగా లక్ష్యంగా చేసుకుంటున్నారు. దీనికి సంబంధించి మేం 100 శాతం ఆధారాలను గుర్తించామన్నారు. త్వరలో ఎన్నికల సంఘంపై హైడ్రోజన్ బాంబ్ పేల్చబోతున్నట్లుగా ప్రకటించినట్టుగానే గురువారం రాహుల్‌గాంధీ పేల్చారు. ఓట్ల చోరీపై గతంలో కొన్ని ఆధారాలు బయట పెట్టగా.. ఈరోజు మరిన్ని ఆధారాలను బయటపెట్టారు. మీడియా ముందు వీడియో ప్రజెంటేషన్ ఇస్తూ... ఓట్ల చోరీపై 100 శాతం ఆధారాలతో రుజువులు బయటపెడుతున్నట్లు- ప్రకటించారు. దేశ వ్యాప్తంగా లక్షలాది ఓట్లు తొలగించాలని కొంత మంది కంకణం కట్టుకున్నారని.. దానికి ఎన్నికల సంఘం వత్తాసు పలుకుతుందని ఆరోపించారు. ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుంటే ఈసీ కళ్లప్పగించి చూస్తోందని ధ్వజమెత్తారు. ఈ రాష్ట్రంలో ఎన్నికలు అయిపోతే.. ఇంకొక రాష్ట్రంలో.. ఇలా అన్ని రాష్ట్రాల్లో ఎన్నికల సమయానికి లక్షలాది మంది ఓట్లను తొలగిస్తున్నారని తీవ్ర విమర్శలు చేశారు. ఇందుకోసం కేంద్రీకృత సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి.. కాంగ్రెస్ బూత్‌ల నుంచి ఓట్లు- తొలగించారని వివరించారు. ఇందుకు ప్రత్యేక ఉదాహరణగా 2023 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌కు బలమైన ఓటు బ్యాంక్ ఉన్న బూత్‌ల నుంచి వేలాది ఓట్లు తొలగించినట్లు వెల్లడించారు. వేరే రాష్ట్రాల ఫోన్ నెంబర్లు, నకిలీ లాగిన్‌లు ఉపయోగించి ఓటర్ పేర్లు తొలగించారన్నారు. ఇందుకోసం ప్రత్యేకమైన సాఫ్ట్‌వేర్ ఉపయోగించారని స్పష్టం చేశారు. ఒక ఎన్నిక తర్వాత ఒక ఎన్నికలో.. భారత దేశం అంతటా లక్షలాది మంది ఓటర్లను.. వివిధ వర్గాలను, ప్రధానంగా ప్రతిపక్షానికి ఓటు వేస్తున్న వర్గాలను, తొలగింపు కోసం ఒక సమూహం క్రమపద్ధతిలో లక్ష్యంగా చేసుకుంటున్నారు. దీనికి మేము 100 శాతం రుజువును కనుగొన్నాము. నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. రాజ్యాంగాన్ని ప్రేమిస్తున్నాను. ప్రజాస్వామ్య పక్రియను ప్రేమిస్తున్నాను. నేను ఆ పక్రియను రక్షిస్తున్నాను. మీరు నిర్ణయించగల 100 శాతం రుజువు ఆధారంగా కాకుండా నేను ఇక్కడ ఏమీ చెప్పబోవడం లేదు. తీర్పు మీదేనని రాహుల్ గాంధీ అన్నారు.ర్ణాటకలోని అలంద్ నియోజకవర్గంలో ఎవరో 6,018 ఓట్లను తొలగించడానికి ప్రయత్నించారని.. చివరికి ఎవరో పట్టుబడ్డారన్నారు. ఇది చాలా నేరాల మాదిరిగానే యాదృచ్ఛికంగా పట్టుబడినట్లు తెలిపారు. ఈ తొలగింపు ప్రయత్నాలు కేవలం కాంగ్రెస్ పార్టీ గెలిచే బూత్‌ల్లోనే జరిగిందని వివరించారు.

గోదాబాయి పేరుతో ఎవరో నకిలీ లాగిన్ సృష్టించి 12 మంది ఓటర్ల పేర్లు తొలగించారన్నారు. కానీ ఈ విషయం గోదాబాయికి తెలియదని చెప్పారు. వివిధ రాష్ట్రాలకు సంబంధించిన ఫోన్ నెంబర్ల ద్వారా ఈ తతాంగం అంతా చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. వారంలోపు ఈసీ డేటా విడుదల చేయాలని.. లేకపోతే ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజ్యాంగాన్ని నాశనం చేస్తున్నవారిని రక్షిస్తున్నారని భావించాల్సి ఉంటుందని తెలిపారు. కర్ణాటకలోని అలంద్‌లో ఆరువేల ఓట్లను తొలగించే ప్రయత్నం జరిగిందని విమర్శించారు. అలాగే ఓట్ల చోరీకి పాల్పడేవారిని ఎన్నికల సంఘం చీఫ్ రక్షిస్తున్నారని, ఈ వ్యవహారంపై విచారణ జరపాలంటూ చేస్తున్న అభ్యర్థనలను విస్మరిస్తున్నారని అన్నారు. ఇది హైడ్రోజన్ బాంబ్ కాదని, దానిని త్వరలో పేలుస్తానని వెల్లడించారు. ఈ విమర్శలను ఎన్నికల సంఘం, భారతీయజనతా పార్టీ ఖండించింది. బాంబ్ తుస్సు అందని భాజపా ఎద్దేవా చేసింది.

# మహిళలపై అకృత్యాలకు చర్యలేవీ

### కఠినంగా శిక్షలు వేస్తేనే మార్పు సాధ్యం

అమరావతి:ఇటీవల నల్లగొండలో ఫోక్సో కోర్టులు రేపిస్టులకు జైలుశిక్షలు వేశాయి. సీవిత ఖైదు విధించాయి. అయితే ఇవన్నీ ఆలస్యంగానే అమలవుతున్నాయి. కఠిన శిక్షలు వెంటనే అమలు కావాల్సిన అసవరం ఉంది. ఎన్ని కఠిన చట్టాలను తీసుకుని వచ్చినా లైంగిక వేదింపులు, ప్రేమదాడులు ఆగడం లేదు. అలాగే వరుస ఘటనలు ఎపిలో ఆందోళన కలిగిస్తున్నాయి. మృగాళ్ల కారణంగా ఆడపిల్లలకు భయం కలుగుతోంది. ఆడపిల్లలను కన్న తల్లిదండ్రులు మరింత క్షోభకు గురవుతున్నారు. ఇప్పుడు భయపడేలా పరిస్థితులు దాపురించాయి. దేశవ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలకు కఠిన శిక్షలు పడేలా చూడాలని సత్వర శిక్షలు అమలు చేయాలని యావత్ దేశం కోరుకుంటున్న వేళ కఠిన చట్టాలపై ఆలోచన చేయాలి. మహిళలు, బాలికలపై అత్యాచారాలు, అఘాయిత్యాలకు పాల్పడితే ఉరిశిక్ష విధించేలా చట్టాన్ని రూపొందించాలి. దీనిని నిర్ధారించే ఆధారాలున్నప్పుడు 21 రోజుల్లోనే తీర్పు ఇచ్చేలా చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవాలి. మహిళలపై అత్యాచారానికి పాల్పడితే అతి త్వరగా నిందితులకు మరణశిక్ష పడేలా చట్టం తీసుకుని రావాలి ఇటువంటి కేసుల్లో నిందితులను దోషులుగా నిర్ధారించే ఆధారాలున్నప్పుడు మూడు వారాల్లోగా అంటే 21 వర్కింగ్ డేస్ ల్లో తీర్పు వచ్చేలా క్రిమినల్ లా చట్టంలో మార్పులు తేవాలి.. కానీ ఇటీవలి ఘటనలు మృగాళ్లలో భయాన్ని కలిగించడం లేదని తెలిస్తోంది. ప్రేమించిన అమ్మాయి పెళ్లికి నిరకారించందనో లేక తనను ప్రేమించడం లేదనో లేకపోతే..ఒంటరి అమ్మాయిలను లేదా మహిళలను లక్ష్యంగా చేసుకుని రెచ్చిపోతున్నారు. రేప్‌లు చేయడం, హత్యలు చేయడం చాలా సులువైన పనిగా చూస్తున్నారు. మహిళలు, చిన్నారులపై నేరాల విచారణకు ప్రతి జిల్లాలోను ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టుల్ని ఏర్పాటు చేయాలి. అత్యాచారం, యాసిడ్ దాడులు, వేధింపులు, లైంగిక వేధింపులు వంటి హింసాత్మక ఘటనల్లో నేరాల విచారణకు ప్రతి జిల్లాల్లోను ప్రత్యే కోర్టుల ఏర్పాటుకు ప్రభుత్వాలు ముందుకు రావాలి. అంతేకాదు సోషల్ మీడియా వేదికగా బాధిత మహిళలకు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారాలకు అడ్డుకట్టవేసేలా చట్టాన్ని రూపొందించాలి. మహిళల గౌరవానికి భంగం కలిగించేలా పోస్టింగ్‌లు పెట్టేవారిపై ఉక్కుపాదం మోపాలి. నిజానికి ఆడవాళ్లపై అకృత్యాలు జరిగిన వెంటనే ఉపశమనం కలిగే చట్టం రావాలని తల్లిదండ్రులు, ప్రతి మహిళ, చెల్లి, ప్రతి ఇంట్లోని ఆడపిల్ల ఎదురు చూస్తోంది. ప్రభుత్వం కఠిన చట్టంతో మహిళలకు భద్రత ఇస్తోందన్న భరోసా రావాలి. భయం కలిగేలా పోలీసులు వ్యవహరించాలని కూడా యువతులు కోరుకుంటున్నారు.

## జీఎస్టీ సంస్కరణలకు ఎపి తొలిమద్దతు

**అమరావతి, (నినాదం):** రాష్ట్ర ఆదాయాలకు ఇబ్బందిగా ఉన్నా జీఎస్టీ చారిత్రాత్మక సంస్కరణలకు మద్దతు తెలిపిన తొలి రాష్ట్రం ఏపీనే అని డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ ఉద్ఘాటించారు. జీఎస్టీ పన్నుల నూతన విధానం ద్వారా ప్రజలకు మేలు చేసే విధానం మంచిదని.. దీనివల్ల దేశం స్థిరమైన వృద్ధి పెరుగుతోందని చెప్పుకొచ్చారు.జీఎస్టీ 2.0 సంస్కరణలపై ఏపీ శాసనసభలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీర్మానం చేశారు. 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జీఎస్టీ సంస్కరణలపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రకటనను స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. జీఎస్టీ మండలి 56వ సమావేశంలో జీఎస్టీ సంస్కరణలను కేంద్రమంత్రి నిర్మాలా సీతారామన్ ఆమోదించారని గుర్తుచేశారు. ఇది ప్రజలు, ఆర్థిక వ్యవస్థకు చాలా లాభదాయకని నొక్కిచెప్పారు. వ్యవసాయ పనిముట్లు, యంత్రాల రేట్లు తగ్గి ఉత్పత్తి పెరుగుతుందని పేర్కొన్నారు. పాలు, పెరుగుపై పన్ను 5శాతం నుంచి సున్నా శాతానికి అలాగే నిత్యావసరాల ధరలు చాలా వరకూ 18 నుంచి 5శాతానికి తగ్గుతున్నాయని గుర్తుచేశారు. సిమెంట్‌పై పన్నును 28 నుంచి 18కి తగ్గించారని తెలిపారు. అత్యవసర మందులపై జీఎస్టీ పన్ను లేకుండా చేయడం ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ సంస్కరణల ద్వారా ప్రజల చేతిలో సంపద పెరిగి వస్తువుల వాడకం పెరుగుతుందని పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు. జీఎస్టీ విషయంలో అన్ని వాణిజ్య, వ్యాపార సంఘాలు అంగీకారం తెలిపినందుకు ఏపీ ప్రభుత్వం తరఫున ధన్యవాదాలు చెబుతున్నట్లు- పేర్కొన్నారు. జిల్లా నుంచి గ్రామస్థాయి వరకూ ఏఏ బెనిఫిట్స్ జీఎస్టీ సంస్కరణల ద్వారా అమలు అవుతాయో తెలియజేయాల్సిన అవసరం కూడా ఉందని నొక్కి చెప్పారు పవన్. పరస్పర అవగాహనతోపాటు మీడియా వేదిక ద్వారా ప్రజలకు లాభాల గురించి తెలియజేయాలని కోరారు. జీఎస్టీ సంస్కరణలపై ఏపీ ప్రభుత్వం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## అనేక గ్రామాల్లో తొలగని బురద

విజృంభించడం ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నది. సీజనల్ వ్యాధుల నివారణ ప్రజల భాగస్వామ్యం తోనే సాధ్యమవుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు. బహిరంగ ప్రదేశాలు, పట్టణ ప్రాంతాల్లో మున్సిపాలిటీలు దోమల నివారణతో పాటుగా పారిశుధ్య నిర్వహణ చేసేందుకు అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో పారిశుధ్య నిర్వహణ పైన దృష్టి సారించి, ప్రభుత్వ ప్రయత్నాలతో కలిసి రావాలి.ముఖ్యంగా దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు సొంత ఇళ్లలోని పారిశుద్యం అత్యంత కీలకమైన అంశం. ఇళ్ళలో పారిశుధ్య నిర్వహణ కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టాల్సి ఉంది. ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్యవంతం చేసి, పారిశుధ్య నిర్వహణలో వారిని భాగస్వాములను చేసేందుకు ప్రభుత్వ అధికారులు, పురపాలక ప్రతినిధులు కృషి చేస్తూనే ఉన్నారు. ఇళ్ళలో పారిశుధ్య నిర్వహణ చేపట్టి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని పదేపదే కోరుతున్నారు. ముఖ్యంగా దోమల వృద్ధికి అవకాశం ఉన్న ఉన్న నీటి తొట్లు, నీటి నిలువ ప్రదేశాల్లో నీటిని తొలగించే చర్యలు తీసుకోవాలన్నారు. దీంతోపాటు ఇంటి మూలల్లో ఉన్న ఉపయోగంలో లేని వస్తువులను తీసివేసి, దోమల లార్వా వృద్ధికి అవకాశం లేకుండా చేసే చర్యలను చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి పారిశుధ్య నిర్వహణ పైన పైన దృష్టి సారించి సీజనల్ వ్యాధుల బారి నుంచి కాపాడుకునే ప్రయత్నం ప్రారంభించాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఇళ్ళ ముందు కానీ లేదా ఇంటి లోపల నీటి నిలువ ఉండే ప్రాంతాల్లో నీటిని తొలగించే ప్రయత్నం చేయడం లేదా వాటిపైన నూనెను చల్లడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. దీంతోపాటు ఇళ్లలో ఉన్న పనికిరాని లేదా ఉపయోగం లేని లేని వస్తువులను తొలగించుకోవాలని కోరారు. అప్పుడేసీజనల్ వ్యాధులను రాకుండా నిరోధించగలమని అన్నారు. కాలువల్లో వాడిపడేసిన వ్యర్తాలను, ప్లాస్టిక్‌ను పడేయడం వల్ల కూడా మురికినీరు నిలిచి పోతోంది. దీనికి ప్రజలే బాధ్యత వహించాలి.

## సాఫ్ట్‌వేర్‌తో ఓట్ల తొలగింపు అసాధ్యం

సంఘమే ఫిర్యాదు చేసింది. రికార్డుల ప్రకారం.. అలంద్ అసెంబ్లీకి 2018లో జరిగిన ఎన్నికల్లో భాజపా అభ్యర్థి విజయం సాధించారు. 2023లో కాంగ్రెస్ నేత బీఆర్ పాటిల్ గెలుపొందారని ఈసీ వెల్లడించింది. ఇలా తొలగంపు అన్నది జరగదని కూడా ఇసి స్పష్టం చేసింది. ఇదిలావుంటే ఓట్ల తొలగింపు అంటూ రాహుల్ తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారని భాజపా దుయ్యబట్టింది. రాహుల్‌కు రాజ్యాంగం, చట్టం అర్థం కావడం లేదు. 2014 నుంచి మోదీజీ సాధిస్తున్న విజయాలన్నీ నిజం కాదని ఆయన ఆరోపిస్తున్నారు. ఈ వ్యాఖ్యలు దేశ ప్రజలకు, ఓటర్లకు అవమానం. ఆయన బాంబు గురించి మాట్లాడుతున్నారు. ఈ ప్రకటనలను తీవ్రంగా ఖండిస్తు న్నాను అని మాజీ కేంద్రమంత్రి రవిశంకర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. హైడ్రోజన్ బాంబు పేలుస్తామని కాంగ్రెస్ వాళ్లు అంటున్నారు. ఆ బాంబ్ ఇలాగే ఉంటుందా..? వాళ్లు ఓటమిని చవిచూస్తున్నారు. ఈ సమయంలో వారు చేయాల్సింది దానిని అంగీకరించడం. కష్టపడి మీ స్థాయికి వస్తామనేలా వారి మాటలు ఉండాలి. అంతేకానీ దానికి బదులుగా వారు కోర్టుల జోక్యాన్ని కోరుకుంటున్నారు. లేకపోతే వేరొకరిపై నిందలు వేస్తున్నారని దిల్లీ మంత్రి మజీందర్ సింగ్ సిర్సా మండిపడ్డారు. బంగ్లాదేశ్, నేపాల్ తరహా అశాంతి భారత్‌లో సృష్టించాలని రాహుల్ భావిస్తున్నారని కమలం పార్టీ నేత అనురాగ్ ఠాకూర్ విమర్శించారు. రాహుల్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ దాదాపు 90 ఎన్నికల్లో ఓటమి చవిచూసిందని, దాంతో ఆయన అసహనం రోజురోజుకూ పెరుగుతోందని ఎద్దేవా చేశారు. క్షమాపణలు కోరడం, కోర్టు మందలింపులు ఆయనకు పరిపాటిగా మారిపోయాయని అన్నారు.

### లిక్కర్ స్కామ్ కేసులో

## సిట్ కస్టడీకి మిథున్ రెడ్డి

లిక్కర్ కేసులో ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని 5 రోజులు కస్టడీకి ఇవ్వాలని కోరుతూ ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది సిట్.. అయితే, సిట్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ఏసీబీ కోర్టు.. మిథున్‌రెడ్డిని రెండు రోజుల పాటు కస్టడీకి ఇస్తూ ఆదేశాలు జారీ చేసింది.. మిథున్ రెడ్డిని రెండు రోజుల పాటు అంటే ఈ నెల 19, 20 తేదీల్లో రెండు రోజులు కస్టడీకి ఇస్తూ ఆదేశాలు ఇచ్చింది.. ప్రస్తుతం రాజమండ్రి జైల్లో ఉన్న మిథున్ రెడ్డిని ఏసీబీ కోర్టు ఆదేశాల మేరకు సెప్టెంబర్ 19న ఉదయం 8 గంటలకు కస్టడీలోకి తీసుకోనున్నారు.రెండు రోజుల పాటు ఉదయం 8 నుంచి సాయంత్రం 6 గంటల వరకు కస్టడీకి ఇస్తూ ఆదేశాలు ఇచ్చింది ఏసీబీ కోర్టు.. గతంలో ఎంపీ మిథున్‌రెడ్డిని ప్రశ్నించిన తర్వాతే సిట్ అరెస్ట్ చేసింది.. ప్రస్తుతం ఆయన రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉండగా..రెండు రోజుల పాటు మిథున్‌రెడ్డి నుంచి లిక్కర్ స్కాం కేసులో మరిన్ని వివరాలు రాబట్టేందుకు సిద్ధమైంది సిట్ టీమ్.. కాగా, ఏపీలో సంచలనం సృష్టించిన లిక్కర్ స్కాం కేసులో ఏ-4గా ఉన్నారు ఎంపీ మిథున్ రెడ్డి.. భారత ఉప రాష్ట్రపతి ఎన్నికల సందర్భంగా ఓటు హక్కు వినియోగించు కోవా లంటూ గతంలో మిథున్ రెడ్డి కోర్టును ఆశ్రయించగా.. షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది కోర్టు.. ఇక, ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేసిన అనంతరం సెప్టెంబర్ 11వ తేదీ సాయంత్రం 5గంటల లోపు రాజమండ్రి సెంట్రల్ జైలులో లొంగిపోవాలంటూ కోర్టు షరతులు విధించగా.. ఆ మేరకు ఆయన కోర్టులో లొంగిపోయిన విషయం విదితమే..

## మత్స్యకారులు వేటకు వెళ్లొద్దు

కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. తీరం వెంబడి బలమైన ఈదురు గాలులు వీస్తాయని, ఈ సమయంలో మత్స్యకారులు ఎవరూ వేటకు వెళ్ళకూడదని విశాఖ తుపాన్ హెచ్చరిక కేంద్రం అధికారి హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉరుములతో కూడిన వర్షాలు పడేటప్పుడు చెట్ల కింద నిలబడటం మంచిది కాదని వ్యాఖ్యానించారు. ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, అనంతపురం జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. కోస్తాంధ్రలో పలు జిల్లాలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# చేతిరాతకు పూర్వ వైభవాన్ని తెస్తాం

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, సెప్టెంబర్ 18(నినాదం) :** స్థానిక నగరం లోని పారమిత విద్యాసంస్థల సహకారంతో కరీంనగర్ జిల్లాస్థాయి చేతిరాత పోటీలను ప్రభుత్వ పాఠశాల, కళాశాలల విద్యార్థులకు, ప్రభుత్వ అధికారులకు, ఉపాధ్యాయు లకు స్థానిక నగరం లోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఈ నెల 7వ తేదీన ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలలో దాదాపు 500 మందికి పైగా ప్రభుత్వ ఉద్యోగులు,విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల నుంచి పెద్ద సంఖ్యలో ఉద్యోగులు హాజరయ్యారు. చేతిరాతకు దాని పూర్వ వైభవాన్ని తిరిగి తీసుకురావడానికి, కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్, పమేలా సత్పతి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు 6 నుండి 10 తరగతులు , ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వ ఉపాధ్యాయుల కోసం చేతిరాత పోటీలను నిర్వహించడం జరిగిందని పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా ఇ.ప్రసాద రావు తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, కళాశాల విద్యార్థులు, ప్రభుత్వ అధికారులు స్థానిక కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లాస్థాయి అవార్డుల ప్రధానోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్ర మానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి , ఆడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ, డి.ఇ.ఓ. యస్. మొండయ్య, పారమిత విద్యా సంస్థల చైర్మన్ డా ఇ.ప్రసాద రావు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, వివిధ మండలాల విద్యాధికారులు, ప్రధానోపా ధ్యాయులు, కార్యక్రమ కోఆర్డినేటర్ అభినవ్ దిడ్డి, చేతిరాత నిపుణులు,పోటీల న్యాయ నిర్ణేత దిడ్డి.సతీష్, పారమిత విద్యా సంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోద్ రావు, వి.యు.యం.ప్రసాద్, హన్మంతరావు, ప్రధానోపాధ్యా యులు ప్రశాంత్, బాలాజీ, శ్రీకర్, కవితా ప్రసాద్, శర్మిష్ఠ, గోపీకృష్ణ, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వేములవాడ ఏఎస్పీకి అదనపు ఎస్పీగా పదోన్నతి



**వేములవాడ, సెప్టెంబర్ 18 (నినాదం) :** వేములవాడ ఏ ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న శేషాద్రిని రెడ్డి కి అదనపు ఎస్పీగా పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గత కొన్ని నెలలుగా వేములవాడ ఏ ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న ఆమెకు అదనపు ఎస్పీగా పదోన్నతి కల్పించడంతో పట్టణంలోని పలువురు అభినందనలు తెలిపారు.

# ప్లాస్టిక్ నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత

### సీజీఆర్ సంస్థ డైరెక్టర్ జెఎస్ఆర్ అన్నమయ్య
### గ్రీన్ ఫర్ రెవల్యూషన్ పర్యావరణ సంస్థ, యంగ్ లీడర్స్, అవగాహన





చేవెళ్ల సెప్టెంబర్ 18 (నినాదం): ఆరోగ్యానికి హానికరమైన రసాయనాలు, ప్లాస్టిక్ నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని సి.జి.ఆర్ సంస్థ డైరెక్టర్ జెఎస్ఆర్ అన్నమయ్య సూచించారు. గురువారం రంగారెడ్డి జిల్లా రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల కేంద్రంలోని, (టీజీ ఎంఎస్) పాఠశాల ప్రిన్సిపల్ చిన్నపరెడ్డి ఆధ్వర్యంలో,కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ పర్యావరణ సంస్థ, పాఠశాల విద్యార్థు సంయుక్తంగా, యంగ్ ఎర్త్ లీడర్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సి జి ఆర్ సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ జె ఎస్ ఆర్ అన్నమయ్య పాల్గొన్నారు. ఈ సేవ్వర్భంలో పాఠశాల ఆవరణంలో గల గుమ్మడి బాదం చెట్టును తల్లి వృక్షంగా ప్రకటించి, అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రపంచంలో ప్లాస్టిక్ భూతం [illegible] దాన్ని అరికట్టే బాధ్యత ప్రతి మానవుడి పై ఉంటుందని, పాఠశాల స్థాయిలో తడి చెత్తను, పొడి చెత్తను వేరుగా సేకరించి దాని నుండి సహజ సిద్ధమైన ఎరువులను తయారు చేసుకుని పాఠశాలలో ఉన్న కూరగాయల తోటల్లో, మొక్కల పెంపకంలో, ఔషధ మొక్కల వనంలో వాడాలని సూచించారు. ఔషధ మొక్కల తోట,ఇంకుడు గుంత, కంపోస్ట్ పిట్, కిచెన్ గార్డెన్,మొక్కల పెంపకం వంటి మెరుగైన కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మెంటర్ టీచర్ డాక్టర్ మహేశ్వర రావు, ఉపాధ్యాయులు,ఎర్త్ లీడర్స్ బిందు, సమ్మక్క, న్యాన్సి, మనస్విక, అశ్విని జెసిని, అర్చన, లక్ష్మీ తేజ,విద్యార్థులు మరియు పీడీ అంజనేయులు, సి జి ఆర్ సంస్థ ప్రతినిధి నరేష్, యంగ్ ఎర్త్ లీడర్స్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ మద్దిలేటి,తదితరులు పాల్గొన్నారు.

## గురువుని ప్రత్యక్షంగా చూడగలిగేది తరగతి గదిలో మాత్రమే : పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, (ప్రతినిధి, (నినాదం) :** మనిషి పుట్టినప్పటి నుంచి మరణించేదాకా ప్రతి అడుగులోనూ, ప్రతిక్షణం లోనూ అతను ఏదో కొత్త విషయాన్ని నేర్చుకుంటూనే ఉంటాడని, అతడు నేర్చుకునే ప్రతి అంశం వెనుక గుప్పంగా ఒక గురువు దాక్కుని వుంటాడని, కానీ ఆ గురువుని మనమందరం ప్రత్యక్షంగా చూడగలిగేది తరగతి గదిలో విద్యనభ్యసించినప్పుడు మాత్రమేనని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. గురువారం మియాపూర్ డివిజన్ పరిధిలోని జయప్రకాష్ నారాయణ్ నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ లో ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురుపూజోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని, మండల విద్యాధికారి ఎంఈఓ వెంకటయ్య, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, శేరిలింగంపల్లి మండల ప్రభుత్వ ఉపాధ్యాయులతో కలిసి పాల్గొన్న జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించి, అభినందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రపంచంలోనే గొప్ప వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని, గురుపూజోత్సవం సందర్భంగా శేరిలింగంపల్లిలోని ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించడం చాలా సంతోషంగా ఉందిన్నారు. నవ సమాజ నిర్దేశకులు గురువులను సన్మానించడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రుల తర్వాత మనం ఎక్కువగా నేర్చుకునేది గురువుల నుండి అని, మన జీవన ప్రయాణానికి దిశానిర్దేశం చేసే గురువులు సమాజ నిర్మాణానికి శిల్పులని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు

# పత్తి సేకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




**కరీంనగర్, సెప్టెంబర్ 18(నినాదం) :** జిల్లాలో పత్తి పంట సేకరించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మార్కెటింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో పత్తి కొనుగోలుపై సంబంధిత అధికారులు, ట్రేడర్లతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 44 వేల 885 ఎకరాల్లో పత్తి సాగైందని, 5 లక్షల 38 వేల 620 క్వింటాళ్ల దిగుబడి అంచనా వేశామని తెలిపారు. జిల్లాలోని కరీంనగర్, జమ్మికుంట, చొప్పదండి, గోపాలరావుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని 15 జిన్నింగ్ మిల్లుల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలుపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. పత్తి కొనుగోళ్లకు రైతుల ఆధార్ ప్రమాణికమని, రైతులందరు తమ బ్యాంక్‌ఖాతాలను ఆధార్‌తో అనుసంధానం, కపాస్ కిసాన్ ఆప్ లో నమోదు చేసుకునే విధంగా వ్యవసాయశాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. జిన్నింగ్ మిల్లులలో మరమ్మతులు పూర్తి చేసుకోవాలని, ఫైర్ సేఫ్టీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, జిల్లా మార్కెటింగ్ అధికారి షాబుద్దీన్, జిల్లా వ్యవసాయాధికారి భాగ్యలక్ష్మి, జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీనివాస్ రెడ్డి, సీసీఏ, విద్యుత్ తదితర శాఖల అధికారులు, ట్రేడర్లు తదితరులు పాల్గొన్నారు.


**పంజాబ్ నేషనల్ బ్యాంక్ punjab national bank**

**బ్రాంచ్ ఆఫీస్:** అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్ హైదరాబాద్
6-3-865,1వ అంతస్తు, మై హోమ్ జూపల్లి, అమీర్‌పేట్, హైదరాబాద్-500038.
ఫోన్ నెం. 040-29998839, ఇ-మెయిల్: cs4732@pnb.co.in

**స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) నిబంధనల క్రింద చదవబడే విధంగా స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.
ఈ నోటీసు ద్వారా ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదవ పెట్టిన దిగువ తెలిపిన స్థిరాస్తిని సెక్యూర్డ్ క్రెడిటార్/బ్యాంక్ వారి అధీకృత అధికారిచే నిర్మాణాత్మకముగా/భౌతికముగా/లాంఛనప్రాయముగా స్వాధీనం చేసుకొని సంబంధిత రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) నుండి బ్యాంక్/సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి రావలసిన బకాయిలను రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన పట్టికలో తెలిపిన విధంగా తేదిన "ఎక్కడ ఎలా ఉందో అది అలా" "ఏది ఎలా ఉంటే అది అలా" మరియు "ఏదైతే ఎలా ఉందో అది అలానే" పద్ధతిపై విక్రయించబడును. సంబంధిత ఆస్తులపై దిగువ పట్టికలో తెలిపిన విధంగా రిజర్వు ధర మరియు బయానా నిర్ణయించబడినది.

**సెక్యూర్డ్ ఆస్తి యొక్క షెడ్యూల్**

| క్ర.సం. | బ్రాంచ్ పేరు / ఖాతా పేరు / రుణగ్రహీత/హామీదారుల పేరు & చిరునామా ఖాతా | తనఖాపెట్టిన స్థిరాస్తుల వివరణ/యజమాని పేరు (తనఖాదారుల యొక్క ఆస్తి(లు)) | ఎ) SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు తేది బి) రావలసిన బకాయి మొత్తం సి) SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(4) క్రింద స్వాధీనతా తేది డి) స్వాధీనతా స్వభావం లాంఛనప్రాయంగా/భౌతికముగా/నిర్మాణాత్మకముగా | ఎ) రిజర్వు ధర బి) బయానా సి) బిడ్డు పెంపుదల మొత్తం | ఇ-వేలం తేది / సమయం | సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసినంత వరకు తాకట్టు రుణభారాల వివరాలు |
|---|---|---|---|---|---|---|
| 1 | కొంపల్లి (605600) బోదనంపల్లి లత & బోదనంపల్లి వెంకట్ రెడ్డి, ఇంటి నెం. 8-7-91/119 (పిటిఐఎన్: 130801087), ప్లాట్ నెం. 119, సర్వే నెం. 59 భాగము, వార్డు నెం. 8 క్రింద, బ్లాక్ నెం. 7, హస్తినాపురం సౌత్ కాలనీ, కర్మన్‌ఘాట్ గ్రా॥, సరూర్‌నగర్ రెవెన్యూ మం॥, రంగారెడ్డి జిల్లా జిహెచ్ఎంసి క్రింద, ఎల్‌బి నగర్ సర్కిల్. | ఎస్ఆర్ఓ ఎల్.బి. నగర్ వద్ద ఎల్‌బి నగర్ సర్కిల్ రిజిస్ట్రేషన్, జిహెచ్ఎంసి క్రింద రంగారెడ్డి జిల్లా, సరూర్‌నగర్ రెవెన్యూ మం॥, కర్మన్‌ఘాట్ గ్రా॥, హస్తినాపురం సౌత్ కాలనీ వద్ద బ్లాక్ నెం. 7, వార్డు నెం. 8 క్రింద, సర్వే నెం. 59 భాగములో 135 చ॥గ॥లు లేదా 112.86 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 119లో గల గ్రౌండ్ ఫ్లోర్‌తో కూడిన ప్లింత్ ఏరియా మరియు మొదటి అంతస్తుతో కూడిన ఆర్‌సిసి రూఫ్ ఇంటి నెం. 8-7-91/119 (పిటిఐఎన్: 130801087) యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 104, **దక్షిణం:** రోడ్డు, **తూర్పు:** ప్లాట్ నెం. 102, పడమర: ప్లాట్ నెం. 118. | ఎ) 01.02.2025 బి) రూ. 50,27,640.87 + 31.01.2025 నుండి తదుపరి వడ్డీ, ఛార్జీలు మరియు ఖర్చులు. సి) 17.04.2025 డి) లాంఛనప్రాయముగా స్వాధీనత | ఎ) రూ. 84,25,800/- బి) రూ. 8,42,580/- సి) రూ. 50,000/- | 24.10.2025న ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు | అధీకృత అధికారికి తెలిసిన సమాచారం మేరకు తాకట్టు రుణభారములు లేవు. అయినప్పటికి బిడ్డర్లు వారంతటవారే బిడ్డింగుకు పూర్వమే క్షుణ్ణముగా విచారించుకోవలెను. |

**నియమనిబంధనలు:** సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని నిర్దేశించిన నియమ నిబంధనలకు & తదుపరి నిబంధనలకు లోబడి అమ్మకం ఉండును.
(1) సదరు ఆస్తులను "ఏది ఎక్కడ ఎలా ఉన్నదో అది అక్కడ అలానే" మరియు "ఏది ఎలా ఉందో అది అలా" మరియు "ఏదైతే ఎలా ఉందో అది అలానే" ప్రాతిపదికన విక్రయించబడును. (2) పైన తెలిపిన షెడ్యూల్‌లో నిర్దేశించిన సెక్యూర్డ్ ఆస్తుల వివరాలు అధీకృత అధికారికి తెలిసిన సమాచారం మేరకు తెలుపబడినవి. కానీ అధీకృత అధికారి ఈ ప్రకటనలో ఏదేని తప్పిదము, అసంబద్ధత లేదా వైఫల్యములకు జవాబుదారి కాదు. (3) అమ్మకం ఇ-వేలం ప్లాట్‌ఫారం వెబ్‌సైట్ https://baanknet.com ద్వారా పైన తెలిపిన విధంగా 24.10.2025న ఉ. 11.00 గం॥ల నుంచి దిగువ సంతకముదారుచే నిర్వహించబడును. 4) అమ్మకం యొక్క వివరమైన నియమనిబంధనల కొరకు https://baanknet.com & www.pnbindia.in ను రెఫర్ చేయగలరు.

తేది: 18.09.2025, ప్రదేశము: హైదరాబాద్ — SARFAESI యాక్ట్, 2002 లోని రూల్8(6) క్రింద చట్టబద్ధ అమ్మకపు ప్రకటన — సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్, సెక్యూర్డ్ క్రెడిటార్

**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ HINDUJA HOUSING FINANCE**
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com
హెడ్ ఆఫీస్: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.

**అనుబంధము-IV (రూల్ 8(1)) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ నెం. 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ **హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు సదరు నోటీసు అందుకున్న తేదీ నుంచి 60 రోజులు పూర్తైన తరువాత దిగువ తెలిపిన రుణగ్రహీత/లు/హామీదారు/లు లకు డిమాండ్ నోటీసు జారీ చేశారు. సదరు రుణగ్రహీత/లు/హామీదారు/లు బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సదరు నిబంధనలోని నిబంధన 8తో చదవబడే సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు **భౌతికముగా స్వాధీనం** చేసుకోవడమైనదని రుణగ్రహీత/లు/హామీదారు/లు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

| క్ర.సం. | రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల పేరు & చిరునామా, దరఖాస్తు నెం. | నాటికి రావలసిన బకాయి మొత్తం | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | భౌతికంగా స్వాధీనతా తేది |
|---|---|---|---|---|
| 1 | 1. శ్రీ సుతారి రాజు ....రుణగ్రహీత, 2. శ్రీమతి సుతారి సునీత ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇం.నెం. 2-1-146, కోరుట్ల, తెలంగాణ రాష్ట్రం - 505326, కోరుట్ల, కోరుట్ల, అర్బన్, కోరుట్ల, తెలంగాన, ఇండియా - 505326. రుణ నెం॥. AP/KRM/VMLD/A000000004 & AP/WGL/KRNR/A000000372 & CO/CPC/CPOF/A000002075. | 17-09-2025. రూ. 14,37,625/- | 02/05/2024 మరియు రూ. 14,08,313/- (రూపాయలు పద్నాలుగు లక్షల ఎనిమిది వేల మూడు వందల పదమూడు మాత్రమే) | 16-09-2025 |
| | **ఆస్తి వివరణ:** సబ్ రిజిస్ట్రార్ కోరుట్ల అధికార పరిధి మరియు జగిత్యాల జిల్లా, కోరుట్ల టౌన్ మరియు మం॥, ప్రాంతం: తిలక్ రోడ్ వీధి నెం. 4 రోడ్డు వైపు వద్ద సర్వే నెం. 1378 లో 48.61 చ॥గ॥లు (40.64 చ॥మీ॥లు) విస్తీర్ణములో ఉన్న గ్రౌండ్ ఫ్లోర్ ఆర్.సి.సి. 212 చ॥అ॥లు మరియు మొదటి అంతస్తు ఆర్.సి.సి. 212 చ॥అ॥లు గల ఆస్తి ఇంటి నెం. 2-1-146/1 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: సుతారి గంగారాం ఖాళీ స్థలం, పడమర: 10 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: సుతారి గంగారెడ్డి గృహము ఇంటి నెం. 2-1-146. | | | |
| 2 | 1. శ్రీ మునిగాల సాయిచంద్ ....రుణగ్రహీత, 2. శ్రీమతి మునిగాల మల్లేశ్వరి ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇం.నెం. 11-113, బద్దిపల్లి, కరీంనగర్, తెలంగాణ - 505001. రుణ నెం. AP/WGL/KRNR/A000000489. | 18-09-2025. రూ. 8,96,370/- | 21/02/2024 మరియు రూ. 7,51,512/- (రూపాయలు ఏడు లక్షల యాభై ఒక్క వేల ఐదు వందల పన్నెండు మాత్రమే) | 17-07-2025 |
| | **ఆస్తి వివరణ:** సబ్ జిల్లా గంగాధర రిజిస్ట్రార్ అధికార పరిధి క్రింద, తెలంగాణ రాష్ట్రం, కరీంనగర్ జిల్లా, కొత్తపల్లి మం॥, బద్దిపల్లి గ్రామ పంచాయతీ, బద్దిపల్లి రెవెన్యూ గ్రా॥ వద్ద సర్వే నెం. 111/ఎ లో 212 చ॥గ॥ల విస్తీర్ణములో ఉన్న ఇంటి నెం. 2-91/5 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: మునిగాల మల్లమ్మ ఇల్లు, పడమర: 20 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: 10 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: దరఖాస్తుదారు ఇంటి ప్లాటు. | | | |

ఈ ఆస్తితో వ్యవహరించరాదని ఆస్తితో జరిపే ఏ వ్యవహారమైనా పైన తెలిపిన డిమాండ్ మొత్తానికి మరియు దానిమీద తదుపరి వడ్డీకి హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ హక్కుకు లోబడి ఉంటుందని ముఖ్యంగా రుణగ్రహీత/లు/హామీదారు/లు లను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.
ప్రదేశం: కరీంనగర్, తేది: 19-09-2025, సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

**MANAPPURAM HOME FINANCE LTD. మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN: U65923K12010PIC039179, యూనిట్ 301-315,
3వ అంతస్తు, ఎ వింగ్, "కనాకియా వాల్ స్ట్రీట్", అంధేరి-కుర్లా రోడ్డు, అంధేరి ఈస్ట్, ముంబయి-400093.

**డిమాండ్ నోటీసు**

భారత ప్రభుత్వం, ఆర్థిక సేవల శాఖ, ఆర్థిక మంత్రిత్వ శాఖ, న్యూ ఢిల్లీ వారిచే జారీ చేయబడిన నోటిఫికేషన్ నెం. S.O. 3466 (E), తేది: 18 డిసెంబర్, 2015తో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట సదరు చట్టముగా వ్యవహరించబడును)లోని సెక్షన్ 2 యొక్క సబ్ సెక్షన్ (1)లోని క్లాజ్ (m) లో సబ్-క్లాజ్ (iv) పరిధిలో ఆర్థిక సంస్థగా మరియు కంపెనీల చట్టము 1956 క్రింద నమోదైన కంపెనీగా భారత దేశములోని వివిధ ప్రదేశములలో బ్రాంచ్‌లు కలిగి ఉండి మరియు నమోదిత కార్యాలయము IV/470ఎ (పాతది) w/638ఎ (కొత్తది), మణప్పురం హౌస్, వలపడ్, త్రిస్సూర్, కేరళ-680567 కలిగిన మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇకమీదట "MAHOFIN"గా వ్యవహరించబడును) వారి అధీకృత అధికారి నివాస యూనిట్ల కొనుగోలు మరియు/లేదా నిర్మాణం కొరకు ముందస్తు రుణముల యొక్క వ్యాపారమును చేయుచున్నారు. దిగువ తెలిపిన టేబుల్‌లోని కాలమ్ నెం. 2 లో తెలిపిన రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు MAHOFIN నుండి రుణమును పొందినారు. SARFAESI చట్టము క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన MAHOFIN సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ నోటీస్‌లలో తెలిపిన మొత్తము మరియు దానిపై తదుపరి వడ్డీతో సదరు నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని దిగువ తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ నోటీసు జారీ చేసినారు. కానీ అట్టి నోటీసులు వివిధ కారణముల వలన వారిలోని కొందరికి అందజేయబడలేదు. వారి కొరకు మరియు అదనముగా దిగువ తెలిపిన సదరు రుణగ్రహీతల సమాచారం కొరకు ఈ బహిరంగ నోటీసు జారీ చేయడమైనది.

| క్ర.సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత పేరు/రుణ ఖాతా నెం./బ్రాంచ్ | ఆసక్తి వ్యక్తీకరించిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ | ఎన్‌పిఎ తేది | నోటీసు పంపిన తేది & బకాయి మొత్తం |
|---|---|---|---|---|
| 1 | సయ్యద్ అబ్దుల్ రహీం షా, తస్లీమ్ బేగం, ఎండి అయూబ్ ఖాన్/ NLAP0111006364/ తిరుమల టాకీస్ క్రాస్ రోడ్ | తెలంగాణ, పిన్: 502110, మెదక్, సంగారెడ్డి వద్ద రిజిస్ట్రేషన్ జిల్లా మెదక్ మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మెదక్, బ్లాక్ నెం. 2 వార్డు నెం. భూమిలోని జిల్లా మెదక్ మరియు మం॥, మెదక్ టౌన్, కువ్వత్-ఉల్-ఇస్లాం ప్రాంతం వద్ద 643.00 చ॥అ॥లు లేదా 72.00 చ॥లతో కూడిన మున్సిపల్ నెం. 1-3-77/7/2 కలిగిన ఖాళీ స్థలం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఇతరుల ఖాళీ స్థలం, పడమర: సయ్యద్ అబ్దుల్ అలీమ్ టిన్ షెడ్ మరియు సయ్యద్ అబ్దుల్ సమీ ఖాళీ స్థలం, దక్షిణం: సేరి, ఉత్తరం: సేరి నుండి అలీ బిన్ సలీం, ఇల్లు. | 18-08-2025 | 18-08-2024 & రూ. 2,72,324/- |
| 2 | గొల్లపల్లి వెంకట్రాజం, గొల్లపల్లి సుమలత, గంగారపు రాజు/ NLAP0072006346 /వరంగల్ | తెలంగాణ, పిన్: 506142, వరంగల్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయము భీమదేవర్‌పల్లి అధికార పరిధి మరియు రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ పరిధిలోని వరంగల్ అర్బన్ జిల్లా, ధర్మసాగర్ మం॥, ముప్పారం గ్రా॥ వద్ద సర్వే నెం. 618లో 296.00 చ॥గ॥లు (లేదా) 247.45 చ॥మీ॥ల విస్తీర్ణములో ఉన్న ఆర్‌సిసి ఇంటి నెం. 7-58/1 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: గ్రామపంచాయితీ రోడ్డు, పడమర: కసగోని రాజు ఇల్లు, దక్షిణం: ప్రభుత్వ స్కూల్, ఉత్తరం: గ్రామపంచాయితీ రోడ్డు. | 18-08-2025 | 18-08-2024 రూ. 10,45,441/- |

కావున ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా సంబంధిత రుణగ్రహీత/సహ-రుణగ్రహీతకు వ్యతిరేకముగా పైన చూపించిన విధముగా రావలసిన పూర్తి బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించమని పైన తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలను కోరడమైనది. పూర్తి బకాయి మొత్తము మరియు తదుపరి వడ్డీతో సంబంధిత రుణగ్రహీత/సహ-రుణగ్రహీత చెల్లించుటలో విఫలమైతే, MAHOFIN వారు పైన తెలిపిన విధముగా ఆస్తులపై సెక్యూరిటీ ఇంటరెస్ట్ అమలు చేయుట కొరకు సెక్షన్ 13(4) క్రింద ముందుకు సాగెదరు, చట్టము మరియు అందులో ఏర్పడిన రూల్స్ క్రింద పేర్కొన్న విధముగా ఇతర పద్ధతులలో నోటీసు సర్వీస్ కొరకు చర్యలు తీసుకొనబడును. SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(8)లో వివరించిన విధముగా అమ్మకం రూపములో బదిలీ కొరకు ప్రైవేట్ ఒప్పందం లేదా బహిరంగ వేలం కొరకు నోటీసు ప్రచురణ తేదీలోగా ఏ సమయములోనైనా పూర్తి బకాయి మొత్తము మరియు వ్యయాలు, ఛార్జీలు & MAHOFIN వారిచే వెచ్చించిన ఖర్చులతో మీరు చెల్లించినచో సదరు తనఖాను విడిపించుకొనవచ్చునని మీకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.
SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(13) ప్రకారం అమ్మకం, లీజు లేదా వేరే ఇతర పద్ధతులలో సెక్యూర్డ్ ఆస్తులను బదిలీ చేయుట మరియు/లేదా వ్యవహరించుట నుండి మీరు నిషేధించబడినారని గమనించగలరు.
తేది: 19.09.2025, ప్రదేశం: తెలంగాణ — సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

**SMFG Grihashakti — Nayi Asha. Naya Vishwas.**
**SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
కార్పొరేట్ కార్యాలయం: 503 & 504, 5వ అంతస్తు, జి-బ్లాక్, ఇన్స్పైర్ బికెసి, బికెసి మెయిన్ రోడ్, బాంద్ర కుర్లా కాంప్లెక్స్, బాంద్ర (ఇ), ముంబయి- 400051.
రిజిస్టర్డ్ కార్యాలయం: కమ్మర్ -జోన్, ఐటి పార్క్, టవర్-బి, 1వ అంతస్తు, నెం.111, మౌంట్ పూనమల్లే రోడ్, పోరూర్ చెన్నై-600116, TN

**స్థిరాస్తుల అమ్మకము కొరకు అమ్మకపు ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1) లోని నిబంధనల క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు 15 రోజుల ఇ-వేలం అమ్మకపు ప్రకటన.
ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/ కుదవ పెట్టిన దిగువ తెలిపిన స్థిరాస్తు (సెక్యూర్డ్ ఆస్తులు)లను SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (ఇకమీదట SMHFC గా రిఫర్ చేయబడును) ("సెక్యూర్డ్ క్రెడిటార్") వారి అధీకృత అధికారి ద్వారా స్వాధీనము చేసుకొని దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) నుండి SMHFC/ సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి రావలసిన దిగువ తెలిపిన బకాయి మొత్తం మరియు విడిపించుకొనే తేదీ వరకు తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో వసూలు చేసుకొనేందుకు దిగువ తెలిపిన తేది మరియు సమయమున "ఎక్కడ ఎలా ఉందో ఏది ఎలా ఉందో మరియు ఏదైతే ఎలా ఉందో అది అలానే" ప్రాతిపదికన అమ్మబడును.

| క్ర.సం. | రుణగ్రహీత(లు)/హామీదారు(ల) పేరు రుణ ఖాతా నెం. | ఆస్తుల వివరణ | రిజర్వు ధర : / ధరావత్తు సొమ్ము : | ఇ-వేలము తేది & సమయం | బయానా దాఖలు తేది |
|---|---|---|---|---|---|
| 1. | LAN No. 605607510595849 1) వనం మధు తండ్రి కొమురయ్య వనం 2) రాజేశ్వరి వనం 3) మధు సిల్వర్ వర్క్ | వరంగల్ ఫోర్ట్, సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయము అధికార పరిధిలో మరియు వరంగల్ జిల్లా, రిజిస్ట్రేషన్ పరిధిలో మరియు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 100 చ.అ.ల ప్లింత్ ఏరియా, 1వ అంతస్తు, ఎసిసి షీట్ రూఫ్ మరియు 256 చ.అ.ల ప్లింత్ ఏరియాతో గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి రూఫ్‌తో పాటు మరియు వరంగల్ సిటీ మరియు జిల్లా, ఉర్సు, సుభాష్‌నగర్ వద్ద గల 54.52 చ.గ.లు లేదా 45.58 చ.మీ.ల విస్తీర్ణం కలిగియుండి జిడబ్ల్యుఎంసి ఇం.నెం.17-10-117 గల ఖాళీ స్థలం ఆస్తితో ప్రస్తుతము ఉన్న ఇల్లు. సరిహద్దులు : తూర్పు : బి. లావణ్య యొక్క ఇం.నెం.17-10-118, పడమర : కె. చంద్రకళ యొక్క ఇం.నెం.17-10-119/ఎ, ఉత్తరం : ఇతరుల ఇల్లు, దక్షిణం : 20' రోడ్డు. | రూ.7,70,000/- / రూ.77,000/- | 07.10.2025 న ఉ.11.00 గం.ల నుండి మ. 01.00 గం.ల వరకు | 06.10.2025 |
| 2. | LAN No. 607307510618752 & 607307210574963 (1) కొండ్లేపు శంకర్ తండ్రి బాబయ్య కొండ్లేపు (2) కొండ్లేపు వనిత (3) శ్రీ గురుదత్త మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్ | తెలంగాణ- 503165, నిజామాబాద్, ధర్పల్లి గ్రామం & మండలం వద్ద ఉన్న 160.36 చ.గ.లు లేదా 134.08 చ.మీ.ల విస్తీర్ణము గల ధర్పల్లి గ్రామ శివారు, సర్వే నెం. 1190/ఏలో కలిగిన భూమిలో భాగము గల ఖాళీ ప్రదేశములోని ప్రస్తుత భాగము యావదాస్తి. **సరిహద్దులు:ఉత్తరం:** ఎన్.రాజా గంగయ్య యొక్క ఖాళీ ప్రదేశములోని భాగము, **దక్షిణం:** ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్, **తూర్పు:** రోడ్డు, **పడమర:** కొండ్లేపు శంకర్ యొక్క ఖాళీ ప్రదేశములోని భాగము. | రూ. 19,40,000/- / రూ.19,40,00/- | 07.10.2025 న ఉ.11.00 గం.ల నుండి మ. 01.00 గం.ల వరకు | 06.10.2025 |

అమ్మకము యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు మా/సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్‌లో ఏర్పాటు చేసిన లింక్/వెబ్ సైట్ చిరునామా: (https://BidDeal.in and https://www.grihashakti.com/pdf/E-Auction.pdf)కు రెఫర్ చేస్తూ అనుసంధానం చేయడమైనది. ఔత్సాహిక బిడ్డర్లు కె. సాయి రామ్, మొబైల్ నెం.7032999880, ఇ-మెయిల్ : Karri.Sairam@grihashakti.com మరియు శ్రీ నిలోయ్ దేయ్, మొబైల్ నెం.9920697801, ఇ-మెయిల్: Niloy.Dey@grihashakti.com కు సంప్రదించవచ్చును.
ప్రదేశం: వరంగల్/ నిజామాబాద్, తెలంగాణ
తేది: 17.09.2025
సం/- అధీకృత అధికారి, SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

**హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ HINDUJA HOUSING FINANCE**
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com
హెడ్ ఆఫీస్: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015

**అనుబంధము-IV (రూల్ 8(1)) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (యాక్ట్ నెం. 2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు దిగువ తెలిపిన రుణగ్రహీతలకు/ హామీదారులకు డిమాండ్ నోటీస్‌ను జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు రుణగ్రహీతలు/ హామీదారులు బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సదరు చట్టంలోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద వారికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకందారు భౌతికముగా స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు, హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

| క్ర.సం. | దరఖాస్తు నెం. రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల పేరు మరియు చిరునామాలు | రావలసిన బకాయి మొత్తం | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | భౌతికముగా స్వాధీనతా తేది |
|---|---|---|---|---|
| 1 | 1. బాలయ్య మద్దెలబండ, నివాసం: ఇ.నెం. 2-49, లింగోటం గ్రామం, అచ్చంపేట్ మండలం, నాగర్‌కర్నూల్ జిల్లా, తెలంగాణ-509375. 2. సరిత మద్దెలబండ, నివాసం: ఇ.నెం. 2-49, లింగోటం గ్రామం, అచ్చంపేట్ మండలం, నాగర్‌కర్నూల్ జిల్లా, తెలంగాణ-509375. LAN:AP/HDB/ MBNR /A000000802. | తేది: 13.09.2025 రూ. 25,54,352/- | 16.11.2024 & రూ. 23,02,610/- (రూపాయలు ఇరవై మూడు లక్షల రెండు వేల ఆరు వందల పది మాత్రమే) | 10-09-2025 |
| | **ఆస్తి వివరణ:** నాగర్‌కర్నూల్ జిల్లా, అచ్చంపేట గ్రామం మరియు మండలం పరిధిలో గల సర్వే నెం. 291/ఎ1, 291/ఎ2లలో ప్లాట్ నెం. 37లోని 180 చ.గ.ల విస్తీర్ణము ఇల్లు యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 36, దక్షిణం: 20' రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం. 32, పడమర: 20' రోడ్డు. | | | |
| 2 | 1. సుమన్ కుమార్ కొత్త, నివాసం: ఇ.నెం. 16-14, నల్లవెల్లి రోడ్, ఎర్రగడ్డ కాలనీ, నాగర్‌కర్నూల్ జిల్లా మరియు టౌన్ తెలంగాణ -509209. 2. దివ్య కొత్త, నివాసం: ఇ.నెం. 16-14, నల్లవెల్లి రోడ్, ఎర్రగడ్డ కాలనీ, నాగర్‌కర్నూల్ జిల్లా మరియు టౌన్ తెలంగాణ -509209. LAN: AP/HDB/ MBNR /A000000307. | 13.09.2025 రూ. 91,36,831/- | 08.10.2021 & రూ. 79,15,872/- (రూపాయలు డెబ్బై తొమ్మిది లక్షల పదిహేను వేల ఎనిమిది వందల డెబ్బై రెండు మాత్రమే) | 08-09-2025 |
| | **ఆస్తి వివరణ:** తెలంగాణ-509209, నాగర్‌కర్నూల్ జిల్లా మరియు పట్టణం, ఎర్రగడ్డ కాలనీ, నల్లవెల్లి రోడ్‌లోని సర్వే నెం. 29లో ప్లాట్ నెం. 11/ఎలో గల 534 చ.గ.ల విస్తీర్ణము, ఇ.నెం. 16-14 యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 36, దక్షిణం: 20' రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం. 32, పడమర: 20' రోడ్డు. | | | |
| 3 | 1. రాజేందర్ కొత్త కాపు నివాసం: ఇ.నెం. 7-96/1, తుక్కుగూడ గ్రామం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-501359. 2. భారతి కొత్త కాపు నివాసం: ఇ.నెం. 7-96/1, తుక్కుగూడ గ్రామం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-501359. LAN:AP/HDB/ MBNR /A000000802. | 13.09.2025 రూ. 26,91,876/- | 31.07.2024 & రూ. 26,91,876/- (రూపాయలు ఇరవై ఆరు లక్షల తొంభై ఒక వేల ఎనిమిది వందల డెబ్బై ఆరు మాత్రమే) | 10-09-2025 |
| | **ఆస్తి వివరణ:** వనపర్తి మున్సిపాలిటీ మరియు జిల్లా, వనపర్తి పట్టణం మరియు మండలం, శాంతినగర్ బి-కాలనీ పరిధిలో గల సర్వే నెం. 1131లో ప్లాట్ నెం. 14లోని ప్లింత్ ఏరియా 834.44 చ.మీ.ల ఆర్‌సిసితో కలిగి 201.66 చ.గ.ల విస్తీర్ణము ఇ.నెం. 41/301/2 గల ఆస్తి యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: మిరాసిపల్లి బాలయ్య భూమి, దక్షిణం: 33' వెడల్పు రోడ్డు, తూర్పు: ఆర్. ధర్మారెడ్డి ప్లాట్ నెం. 15, పడమర: అబ్దుల్ అత్తార్ ప్లాట్ నెం. 13 | | | |

కావున ప్రత్యేకించి రుణగ్రహీతలను/ హామీదారులను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు ఒకవేళ జరిపినట్లయితే పైన తెలిపిన డిమాండ్ చేసిన మొత్తం మరియు దానిపై తదుపరి వడ్డీ కొరకు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ఛార్జీకి లోబడి ఉండును.
ప్రదేశము: హైదరాబాద్, తేది: 19.09.2025 — సం/- (అధీకృత అధికారి), హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

**यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India — A Government of India Undertaking**
**దేవరకొండ బ్రాంచ్ (01131)** -మహబూబ్‌నగర్ రీజియన్
మొబైల్ నెం. 9949981994,
మెయిల్ ఐడి: ubin0801135@unionbankofindia.bank
LR. NO.: 01131/SARFAESIA/SALE NOTICE/622696747/2025-26 DATE: 16-09-2025

**అమ్మకం గురించి తెలియజేస్తూ, రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 6(2)/8(6)**

దిగువవారికి: రుణగ్రహీత: **శ్రీమతి ఆనందపు అమృత భర్త శ్రీ సత్యనారాయణ,** ప్లాట్ నెం. 182, అయ్యప్ప నగర్, దేవరకొండ టౌన్ & మం॥, నల్గొండ జిల్లా, తెలంగాణ-508248, మొబైల్ నెం. 9440953600, **సహ-దరఖాస్తుదారు: శ్రీ ఆనందపు సత్యనారాయణ తండ్రి ఆనందపు కొండయ్య,** ప్లాట్ నెం. 182, అయ్యప్ప నగర్, దేవరకొండ టౌన్ & మం॥, నల్గొండ జిల్లా, తెలంగాణ- 508248, మొబైల్ నెం. 9440953600.
సర్/మేడమ్,
**విషయం:** సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద బ్యాంక్‌కు రావలసిన బకాయి మొత్తం రాబట్టుకొనుటకు **శ్రీమతి ఆనందపు అమృత భర్త ఆనందపు సత్యనారాయణ** కు చెందిన ఆస్తి అమ్మకము.
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దేవరకొండ బ్రాంచ్** వారు **తేది: 15-05-2025 తో డిమాండ్ నోటీస్** జారీ చేసి నిర్ణీత గడువులోగా బకాయిలను తిరిగి చెల్లించమని కోరడమైనది, కానీ నిర్ణీత సమయంలోగా సదరు నోటీసులో తెలిపిన మొత్తమును చెల్లించుటలో మీరు విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడుతూ సెక్షన్ 13(4) క్రింద స్థిర సెక్యూర్డ్ ఆస్తులను **తేది: 31-07-2025**న స్వాధీనం చేసుకోవడమైనది.
సెక్యూర్డ్ ఆస్తిని లాంఛనముగా స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా బ్యాంక్‌కు చెందిన బకాయిలు చెల్లించుటలో మీరు విఫలమైనారు. కావునా ఆన్‌లైన్ విధానం ద్వారా ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి **30 రోజుల** తర్వాత బహిరంగ ఇ-వేలం నిర్వహించుట ద్వారా క్రింద తెలిపిన ఆస్తిని అమ్ముటకు తప్పనిసరి అయినది. సర్వీస్ ప్రొవైడర్ వివరములు మరియు ఆస్తి యొక్క రిజర్వు ధరతోపాటు ఇ-వేలం తేది మరియు సమయములను, ఇ-వేలం నిర్వహించుట గురించి మీకు విడిగా తెలియజేయబడును.
ఒకవేళ అమ్మకం నోటీసు ప్రచురణ తేదీ కంటే ముందుగా బ్యాంక్‌కు చెందిన బకాయి మొత్తము తదుపరి వడ్డీ, ధరలు, ఛార్జీలు మరియు బ్యాంక్ ద్వారా ఖర్చు చేయబడిన వ్యయములతో మీరు చెల్లించినచో, ఆస్తి అమ్మకం కొరకు ఎటువంటి తదుపరి చర్యలను చేపట్టరు మరియు సదరు చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద మీ ఆస్తిని విడిపించుకొనవచ్చును.

**ఆస్తి యొక్క షెడ్యూల్**
నల్గొండ జిల్లా, దేవరకొండ మం॥, దేవరకొండ టౌన్ & మున్సిపాలిటీ వద్ద బ్లాక్ నెం. 19, సర్వే నెం॥. 731, 732 & 745 లలోని ప్లాట్ నెం. 182లో గల మొత్తం విస్తీర్ణము 171.11 చ॥గ॥లు (నికరం: 156.45 చ॥గ॥లు) మరియు గ్రౌండ్ ఫ్లోర్ బిల్టప్ ఏరియా 869.61 చ॥అ॥లు గల ఆస్తి నివాస భవనము యావదాస్తి. **సేల్ డీడ్ ప్రకారం సరిహద్దులు: తూర్పు:** 30' ఇంటర్నల్ రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం. 195, **ఉత్తరం:** 24'0" వెడల్పు ఇంటర్నల్ రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం. 181. **స్థలం ప్రకారం సరిహద్దులు: తూర్పు:** 30'0" వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం. 195లోని పొరుగువారి ఇల్లు, **ఉత్తరం:** 24'0" వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం. 181లోని ఇల్లు.
తేది: 16.09.2025, ప్రదేశం: దేవరకొండ — చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దేవరకొండ బ్రాంచ్ (SOL ID: 01131)

**यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India**
**దేవరకొండ బ్రాంచ్ (SOL ID: 01131) - మహబూబ్‌నగర్ రీజియన్,**
మొబైల్ నెం. 9949981994,
ఇ-మెయిల్ ఐడి: ubin0801135@unionbankofindia.bank
Lr. No.: 01131/SARFAESIA/Possession Notice/37650773/2025-26 Date: 16.09.2025

**స్వాధీనతా ప్రకటన**
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1))
(స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) యాక్ట్, 2002 (చట్టం నెం. 2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దేవరకొండ బ్రాంచ్ (SOL ID: 01131)** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన **డిమాండ్ నోటీసు తేది: 11.06.2025** ప్రకారము రుణగ్రహీత/లు, **రుణగ్రహీత: శ్రీ గోగికర్ సురేష్ కుమార్ తండ్రి సతోజి రావ్, చిరునామా:** ఇంటి నెం. 12-191/సి, బెరచా చర్చి దగ్గర, శివాజి నగర్, దేవరకొండ టౌన్ & మండలం, నల్గొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-508248, మొబైల్: 9948941313. **సహ-దరఖాస్తుదారు: శ్రీమతి గోగికర్ శ్రీదేవి భర్త గోగికర్ సురేష్ కుమార్, చిరునామా:** ఇంటి నెం. 12-191/సి, బెరచా చర్చి దగ్గర, శివాజి నగర్, దేవరకొండ టౌన్ & మండలం, నల్గొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-508248, **హామీదారు: శ్రీ శంకర్ నాయక్ కేతావత్ తండ్రి వెంకటి, చిరునామా:** యాపలాయి తాండ, రేకులగడ్డ, చందంపేట మండలం, నల్గొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం- 508248 వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ. 6,76,350.31 (రూపాయలు ఆరు లక్షల డెబ్బై ఆరు వేల మూడు వందల యాభై మరియు పైసలు ముప్పై ఒక్కటి మాత్రమే) + వడ్డీ మరియు ఈ తేదీ వరకు ఇతర ఛార్జీలు** సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
సదరు రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **16 సెప్టెంబర్, 2025**న స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతకు మరియు సాధారణప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అమిస్తాన్‌పూర్ బ్రాంచ్ (SOL ID: 01131)** వారికి చెందవలసిన బకాయి మొత్తము **రూ. 6,76,350.31 (రూపాయలు ఆరు లక్షల డెబ్బై ఆరు వేల మూడు వందల యాభై మరియు పైసలు ముప్పై ఒక్కటి మాత్రమే) + వడ్డీ మరియు ఈ తేదీ వరకు ఇతర ఛార్జీల క్రింద వర్తించును.**
రుణగ్రహీత సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యత కొరకు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)ని గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

**ఆస్తి యొక్క షెడ్యూల్**
**శ్రీ గోగికర్ సురేష్ కుమార్ తండ్రి సతోజి రావ్** కు చెంది ఉండి తెలంగాణ రాష్ట్రం-508248, నల్గొండ జిల్లా, దేవరకొండ టౌన్ & మం॥, శివాజి నగర్, బెరచా చర్చి దగ్గర, బ్లాక్ నెం. 12, సర్వే నెం. 764, ప్లాట్ నెం. 73లో 154.08 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటా మరియు 729.65 చ॥అ॥ల కార్పెట్ ఏరియా విస్తీర్ణముతో గ్రౌండ్ ఫ్లోర్‌లోని నివాస భవనము ఇంటి నెం. 12-191/సి యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** 18 అడుగుల వెడల్పు ఇంటర్నల్ రోడ్డు, **పడమర:** ఇతరుల ప్లాట్ నెం. 67, **ఉత్తరం:** ప్లాట్ నెం. 72లోని ఇతరుల ఇల్లు, **దక్షిణం:** 18 అడుగుల వెడల్పు ఇంటర్నల్ రోడ్డు.
తేది: 16.09.2025, ప్రదేశం: దేవరకొండ — చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దేవరకొండ బ్రాంచ్ (SOL ID: 01131)


# పేదల పాలిట వరం సీఎం రిలీఫ్ ఫండ్



**మహేశ్వరం సెప్టెంబర్ 18 (నినాదం) :** బాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందించి అండగా ఉంటానని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వెల్దండ మండలం తెలంగాణ రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేని విధంగా పేద మధ్య తరగతి కుటుంబాల ఆరోగ్య రక్షణ కోసం సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో తోడ్పాటునందిస్తుందని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి పేర్కొనరు. మండలం గన్ గట్ తండాకు చెందిన కొర్ర దేవి గారు అనారోగ్యానికి గురికావడం జరిగింది. వారి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం గురువారం గోలి శ్రీనివాస్ రెడ్డి గారి సహకారం తో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన 19,000/-రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురమల్ల సుభాష్,బిఆర్ఎస్వి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సుమన్ నాయక్,నాయకులు శ్రీను నాయక్, పవన్ నాయక్, శ్రీకాంత్ నాయక్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

### జియావుద్దీన్ సంస్మరణ సభకు
# మంత్రి పొంగులేటి హాజరు..



**పాలేరు. సెప్టెంబర్. 18.( నినాదం):** తిరుమలాయపాలెం : యూటీఎఫ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోశాధి కారి, సీపీఎం రాష్ట్ర నాయకులు ఎస్.డి.జియావుద్దీన్ సంస్మరణ సభకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గురువారం హాజరై సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి, పొంగులేటి,మాట్లాడుతూ..జియావుద్దీన్ ఆశ్రమ పాఠశాలలో హెడ్మాస్టర్‌గా, వార్డెన్‌గా పనిచేసి అనేక ఆదివాసీ విద్యార్థులకు ఉత్తమ విద్యాబోధన అందించారని గుర్తుచేశారు. ఆయన ఉపాధ్యాయ ఉద్యమ నాయకుడిగా, ప్రజా ఉద్యమకారుడిగా చేసిన సేవలు, విద్యా, సామాజిక రంగాల్లో ముద్రవేసిన కృషి సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు.

# రోబోటిక్‌తో ఆపరేషన్లు విజయవంతం
### నోవా లైఫ్ హాస్పిటల్ వైద్యులు నవీన్ మాలు



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 18 (నినాదం) :** నిజామాబాద్ జిల్లాలో అత్యధికంగా రోబోటిక్ నూతన టెక్నాలజీతో 200 ఆపరేషన్లు విజయవంతంగా పూర్తి చేయడం నోవా లైఫ్ హాస్పిటల్ వైద్యులు నవీన్ మాలు, దీపమాలు తెలిపారు. నగరంలోని సరస్వతి నగర్‌లోని నోవా లైఫ్ ఆసుపత్రిలో 200 ఆపరేషన్లు విజయవంతంగా పూర్తి చేసుకున్నట్లు, ఆసుపత్రిలో చికిత్స పొందిన పేషంట్లతో గురువారం గెట్ టు గెదర్ కార్యక్రమాన్ని ఆస్పత్రిలో ఏర్పాటు చేశారు. వైద్యులు నవీన్ మాలు, దీపమాలు మాట్లాడుతూ కీళ్ల మార్పిడి, జనరల్ శస్త్ర చికిత్సలు, స్త్రీ వైద్య నిపుణులు, నెఫ్రాలజీ విభాగంలో అత్యంత సేవలు అందించడంలో వైద్యుల పాత్ర చాలా గొప్పదని అన్నారు. గెట్ టు గెదర్ పేరుగానే ఆపరేషన్ చేయించుకున్న పేషంట్లు రావడం ఆటపాటలతో అందర్నీ అలరించడం ఎంతో సంతోషాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. వారితో పాటు దాన్నులు వేయడం తనకు ఎంతో బాధ్యతను గుర్తు చేసినట్లు అనిపించిందన్నారు. ఇంతటి ఆనందానికి కారణం ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది వల్లే అది సాధ్యమైందన్నారు. నిజామాబాద్ ప్రజలు హైదరాబాద్ వరకు వెళ్లకుండా నిజామాబాద్ నగరంలోని నోవా ఆసుపత్రిలో అతి తక్కువ ఖర్చుతో ఆపరేషన్ చేయడం జరుగుతుందన్నారు. నిరుపేద ప్రజలకు గుర్తుపెట్టుకొని వారి బడ్జెట్ తగ్గట్టుగా వారికి అందుబాటులో నిలబడడమే నోవా లైఫ్ ఆసుపత్రి లక్ష్యమన్నారు. హైదరాబాద్ కంటే నోవా ఆస్పత్రిలోనే అత్యుత్తమ నూతన టెక్నాలజీతో ఆపరేషన్లు చేస్తున్నారని బాధితులు చెప్పడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

### నిజాం దాష్టీకత్వానికి నిదర్శనమే
# వెయ్యి ఊడల మర్రి, బైరాన్‌పల్లి సంఘటనలు
### ఛాయాచిత్ర ప్రదర్శనలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్




**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 18 (నినాదం) :** కేంద్ర సమాచార మంత్రిత్వ శాఖ వారు గిరిరాజ్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన హైదరాబాద్ విమోచన ఛాయా చిత్ర ప్రదర్శన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరయ్యారు. ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతూ తెలంగాణ పోరాట యోధుల చరిత్రను గత ప్రభుత్వాలు చేరిపివేసే కుట్ర చేసారన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం నిరంకుశ పాలనకు, బ్రిటిష్ వారికీ ఎదురు తిరిగిన రాంజీ గోండ్,దొడ్డి కొమురయ్య షోయబుల్లా ఖాన్,చాకలి ఐలమ్మ లాంటి వీరులు, విరవనీతల చరిత్ర భావి తరాలకు అందించాలన్నారు. నిజాం దాష్టీకత్వానికి, రజాకా రుల హింసకాండకు నిలువెత్తు రూపాలుగా ఉన్న నిర్మల్ జిల్లాలో వెయ్యి ఊడల మర్రి, భైరన్ పల్లి ఘటనల చరిత్ర పాఠ్యపుస్తకలలో వివరంగా చేర్చాలని అన్నారు. భైరన్ పల్లి,వెయ్యి ఊడల మర్రిని పర్యటన కేంద్రాలుగా మార్చి తెలంగాణ వీరుల చరిత్రను అమరంగా నిలుపాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. నిజాం మేడలు వంచి తెలంగాణకు విముక్తి కలిగించిన సర్దార్ వల్లభాయ్ తెగువను ఎప్పటికి మరువలేము అన్నారు. పటేల్ జీ లేకపోతె నిజాం హైదరాబాద్ సంస్థానాన్ని మరో పాకిస్తాన్ గా మార్చేవాడని అన్నారు.క్రూరమైన నిజాం ఆనవాళ్ళను తుడిపివేయాలని అన్నారు. నిజాం, కరీం, సికిందర్ ఎవడని మండిపడ్డారు, నిజామాబాదును ఇందూర్ జిల్లాగా మార్చాలని అలాగే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమనికి ఉపిరి పోసిన ఉస్మానియా యూనివర్సిటీ, నిజాం కళాశాల పేర్లు మార్చి తెలంగాణ పోరాట యోధుల పేర్లు పెట్టా లని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో సెంట్రల్ బ్యూరో కమ్యూనికేషన్ సమన్వయకర్త ధర్మనాయక్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. రామ్మోహన్ రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోల్ల లక్ష్మీనారాయణ,వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. రంగరత్నం, పి.ఆర్.ఓ. డాక్టర్ దండు స్వామి, ఎన్సిసి అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ రామస్వామి,అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ రామ్ కిషన్, సూపరిండెంట్ ఉదయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు చలో హైదరాబాద్
### లంబాడీల ఆత్మగౌరవ సభకు తరలి రావాలి..
### బంజారా అడ్వకేట్ జెఏసి నాయకులు హరినాయక్, వీరన్న




**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 18 (నినాదం):** ఓయూ విద్యార్థుల, లంబాడీల ఆత్మగౌరవ వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 19న శుక్రవారం హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద నిర్వ హించే లంబాడీల ఆత్మగౌరవ సభకు ఖమ్మం జిల్లా నుండి బంజారాబిడ్డలు భారీగా తరలిరావాలని బంజారా అడ్వకేట్ జెఏసి నాయకులుహరినాయక్స్,వీరన్నలు విజ్ఞప్తి చేశారు. ఈ సభతో ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా ప్రతి ఇంటికొక వ్యక్తి తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఖమ్మం లోనిప్రెస్‌క్లబ్‌లో గురువారం మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఎస్‌టిల మధ్య కొంతమంది చిచ్చుపెట్టి పబ్బం గడుపుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ ఎంఎల్ఏ తెల్లం వెంకట్రావ్‌పై చర్యలైనా తీసుకోవాలి లేదా సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్‌ను వెంటనే ఉపసంహరించుకునేలా చేయా లని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఒక జాతిపై ఘోరాతిఘోరమైన ఆరోపణలు జరుగుతుంటే ముఖ్యమంత్రి స్పందించకుండాచిన్నచూపు చూస్తున్నారని విమర్శిం చారు. అందుకే ప్రతితండాలో, ప్రతి గ్రామంలో బంజారాలను మేల్కొలిపేందుకు సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వెంటనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెంటనే చొరవ తీసుకుని ఈ సున్నితమైన సమస్యను పరిష్కరించకపోతే భారీమూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు. ఓట్లు మావి, సీట్లు మీవా అంటూ ప్రశ్నించారు. అందుకే తాము ఉద్యమ బాటపట్టామని, అందులో భాగంగా జరిగే చలో హైదరాబాద్‌కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. అలాగే ఈనెల 28న మానుకోటలో జరుగనున్న సభనూ జయప్రదంచేయాలని కోరారు. సమావేశంలో ధరావత్ ప్రసాద్, ధరావత్ ఉపేంద్రమ్మ, భూక్యా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

### హైకోర్టు ఆర్డర్‌ను ధిక్కరించిన
# పెట్రోల్ బంక్ కాంట్రాక్టర్!
### కోర్టు ఆర్డర్‌తో పనేంటి నా పని నాదే అంటున్న వైనం
### ఇంట్రీమ్ ఇంజక్షన్ ఆర్డర్ ఉన్న పట్టించుకోని అధికారులు



**దమ్మపేట, సెప్టెంబర్ 18 (నినాదం):** మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో పెట్రోల్ బంక్ నిర్మాణ పనులను వారం రోజులు ఆపివేయాలని హైదరాబాద్ హైకోర్టు ఇంట్రీమ్ ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చినప్పటికీ పట్టించుకోని సదరు కాంట్రాక్టర్ యధావిధిగా పెట్రోల్ బంకు నిర్మాణ పనులను కొనసాగించడం గమనార్హం. హైకోర్టు ఇచ్చిన ఆర్డర్‌ను అమలుపరచకుండా సంబంధిత అధికారులు ఇప్పటి వరకు పట్టించుకుపోగా చోద్యం చూస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. హైకోర్టు ఉత్తర్వులు వెలువడిన నాటి నుండి ఎప్పటిలానే పెట్రోల్ బంకు నిర్మాణ పనులను కాంట్రాక్టర్ హైకోర్టు ఉత్తర్వులను సైతం లెక్కచేయకుండా పనులు కొనసాగించడంపై కాంట్రాక్టర్ తెగింపును చూస్తున్న స్థానిక ప్రజలు ఆశ్చర్యపోతున్నారు. పెట్రోల్ బంకు కాంట్రాక్టర్ మొండిగా వ్యవహరిస్తూ కోర్టు ఉత్తర్వులను అపహాస్యం చేస్తున్నట్లు అనిపిస్తుందని నిర్మాణ పనులను చూస్తున్న ప్రజలు బహుబాటంగే చర్చించుకుంటున్నారు. కోర్టు ఉత్తర్వులు కూడా లెక్క చేయనంత ధైర్యం అతనికి ఎవరు ఇచ్చారని, అతని వెనక ఉన్నదెవరో తెలియక ప్రజలు అయోమయంలో ఉన్నారు. ఈ తతంగమంతా చూస్తున్న ఆర్టీసీ బస్టాండ్ నన్నెవరూ కాపాడలేరా అని మౌనంగా రోదిస్తున్నట్లు ఈ సందర్భంగా అనుకోక తప్పదు. ప్రజావాజ్యం వేసిన గ్రామ అభివృద్ధిని కోరుకునే మనసున్న మారాజులు ఇక్కడ జరుగుతున్న విషయాన్ని మరల కోర్టు దృష్టికి తీసుకెళ్లాలని దమ్మపేట ప్రజానీకం వేడుకుంటున్నది.

# డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం

గ్రామీణ ప్రాంతాలకూ విస్తరిస్తున్న డ్రగ్స్ ప్రభావం
100, 112 కి సమాచారం ఇవ్వండి, రహస్యంగా ఉంచుతాం
యువతే దేశ భవిష్యత్ మత్తు పదార్థాలకు నో చెప్పండి
కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్







**నాగర్ కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 18 (నినాదం) :** డ్రగ్స్‌రహిత సమాజమే లక్ష్యంగా విద్యార్థులు మత్తుకుకాదు, భవిష్యత్తుకే ప్రాధా న్యత ఇవ్వాలని, కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, యువతకు పిలుపునిచ్చారు. నెల్లికొండ ప్రభుత్వసైన్స్ డిగ్రీకళాశాలలో గురువారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్‌రఘునాథ్ ఆధ్వర్యంలో డ్రగ్స్ దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. కళాశాల విద్యార్థులతో జరిగిన సమావేశంలో అధికారులు డ్రగ్స్ వాడకం వల్ల కలిగే మానసిక, శారీరక, సామాజిక ప్రభావాలపై విశ్లేషణాత్మకంగా వివరించారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ, విద్యార్థులు మత్తుపదార్థాలకు లోనుకాకుండా తమ భవిష్యత్తుపై దృష్టిపెట్టాలని సూచించారు. డ్రగ్స్ వాడకం చదువుపై ప్రతికూల ప్రభావం చూపడంతోపాటు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని నాశనం చేస్తుందని, వ్యసనానికి లోనైనవారు నేరాలకు పాల్పడే అవకాశం పెరుగుతుం దని ఆయన హెచ్చరించారు. ఒకప్పుడు డ్రగ్స్ ప్రభావం ప్రధానంగా పట్టణ ప్రాంతాల్లో మాత్రమే ఉండేది, అయితే ఇప్పుడు అదిగ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరించడం ఆందోళన కలిగించే అంశమని కలెక్టర్ అన్నారు. గ్రామీణ ప్రాంతాల సంస్కృతి, సాంప్రదాయాలు కూడా దీనివల్ల దెబ్బతినే ప్రమాదం ఉందని ఆయన పేర్కొన్నారు.విద్యార్థులు తమ జీవిత లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకొని క్రమశిక్షణతో చదువుకుంటూ ముందుకు సాగాలని, నాజీవిత ఉన్నతి, నాకుటుంబ బాధ్యత ఇవే నాకు ముఖ్యమని, డ్రగ్స్‌కి నాజీవితంలో స్థానంలేదు అనే సంకల్పంతో ఉండాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ సూచించారు. డ్రగ్స్ రహిత జిల్లాను నిర్మించడంలో విద్యార్థులే సైని కుల్లా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లాఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ మాట్లాడుతూ డ్రగ్స్ రవాణా వాడకం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై పోలీస్‌శాఖకఠిన చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. విద్యా ర్థులు అనుమానాస్పద వ్యక్తులు లేదా ఘటనల గురించి నిర్భయంగా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. 100లేదా 112 నంబర్ ద్వారా సమాచారంఇవ్వవచ్చని, ఇచ్చేసమాచారాన్ని రహస్యంగా ఉంచుతామని ఆయన హామీ ఇచ్చారు.

విద్యార్థులు సమాజాన్ని మార్చగల శక్తి కలవారని, డ్రగ్స్ అనే అనర్థాన్ని తిప్పికొట్టడంలో వారు ముఖ్యపాత్ర పోషించాలన్నారు. విద్యార్థులు దేశభవిష్యత్తు, ఆరో గ్యంగా, సుస్థిర ఆలోచనలతో ఎదగాలి. డ్రగ్స్ అనే అగ్ని నుంచి మీరేమిమ్మల్ని రక్షించుకోవాలి. పోలీ సులు మీతో ఉన్నారు, ధైర్యంగా ముందుకు రండి అని స్పష్టం చేశారు. అనంతరం డ్రగ్స్‌రహిత అవగాహన గోడవ పత్రికను ఆవిష్కరించారు.

రాష్ట్రస్థాయిలో నిర్వహించిన డ్రగ్స్‌రహితపై చిత్రలేఖన పోటీల్లో ఉత్తమ ప్రతిభ సాధించిన ఇద్దరు విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ మదన్ మోహన్,నాగర్‌కర్నూల్ డిఎస్పి బుర్రి శ్రీనివాసులు, సీనియర్ లెక్చరర్లు అకాడమిక్ మానిటరింగ్ కోఆర్డినేటర్ అంజయ్య, కళాశాల యాంటీ డ్రగ్ కోఆర్డినేటర్ వనిత, నాగర్ కర్నూల్ సిఐ అశోక్‌రెడ్డి, ఎస్ఐగోవర్ధన్, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ పాఠశాల క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 18 (నినాదం) :** నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని జక్రాన్ పల్లి మండలం పడకల్ గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, మండల అంతర పాఠశాల క్రీడలను ఎమ్మెల్యే భూపతిరెడ్డి ప్రారంభించారు. మొదట వివిధ గ్రామా లోని క్రీడా విద్యార్థులు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం క్రీడ జ్యోతిని వెలిగించి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలను కూడా ఆదాలని ఆయన తెలిపారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజమని రెండిటిని సరిసమానంగా తీసుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. పడకల్ గ్రామంలో నూతన పాఠశాల భవన నిర్మాణానికి సహకరిస్తానని, స్మశాన వాటికకు వెళ్లే మాలాగు వద్ద బ్రిడ్జి నిర్మాణానికి , పడకల్ పెద్ద చెరువు అలుగు నిర్మాణానికి తనవంతు సహకారాలు అందిస్తానని ఆయనతెలిపారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్, హెచ్ఎం సురేందర్ రెడ్డి , పి ఈ టి శ్రీనివాస్, డీఈవో అశోక్, ఎమ్మార్వో కిరణ్ మై, ఎండీఓ సతీష్ కుమార్ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిన్నారెడ్డి,పడకల్ వీడిసి కమిటీ మెంబర్స్, నిజామాబాద్ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, డిసిఎంఎస్ మాజీ చైర్మన్, సాయి రెడ్డి, చిన్న సాయి రెడ్డి, ఆర్మూర్ గంగారెడ్డి, కొలి ప్యాక్ భాస్కర్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సూపర్ వినోద్, నట్టా తిరుపతి, లక్ష్మణ్, ఆర్మూర్ గంగారెడ్డి, నాగుల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రపంచ దేశాలు మోదీ నాయకత్వాన్ని కోరుకుంటున్నాయి
### ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ




**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 18 (నినాదం) :** ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా సేవా పక్షంలో భాగంగా బిజెపి శ్రేణులు నిర్వహించిన స్వచ్ఛభారత్‌లో ముఖ్యఅతిథిగా అర్బన్ శాసనసభ్యులు ధన్‌పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు.దేవి రోడ్ చౌరస్తానుండి పాత గంజ్ కమాన్ వరకు ఎమ్మెల్యే స్వయంగా రోడ్లను శుభ్రంచేసి, చెత్తను ట్రాక్టర్లో ఎత్తారు. అనంతరం మహిళామోర్చ ఆధ్వర్యంలో అక్షరధామ్ పాఠశాలలో నిర్వహించిన చిత్రాలేఖనం, వ్యాసరచనపోటీల్లో పాల్గొన్ని ప్రతిభను కనపర్చిన విద్యార్థులకు బహు మతులు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత దేశన్ని అన్నిరంగాలలో అభివృద్ధి పథంలో నడిపిస్తు ముఖ్యంగా ఆర్థిక, సాంకేతిక,రక్షణ రంగాలలో ప్రపం చ దేశాలలో విశ్వగురువుగా నిలబెట్టలనే సంకల్పంతో మోదీ అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. ప్రపంచ నాయకుడిగా మోదీ ఎదగడం భారతీ యులుగా గర్వించదగ్గ విషయంఅన్నారు. మోదీ లాంటి బలమైన నాయకత్వాన్ని ప్రపంచదేశాలు సైతం కోరుకుంటున్నాయని అన్నారు. గతకొద్దిరోజుల నుండి చెత్తనిల్వ ఉండటంపై మున్సిపల్ సిబ్బందిపై ఎమ్మెల్యే మండిపడ్డారు.రోజు చెత్తసేకరణ జరగాలని, చెత్తనిల్వలు కనిపిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, మున్సిపల్‌సిబ్బంది,కార్యకర్తలులు పాల్గొన్నారు.

# పేదలకు పని కల్పించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం
### ఈజీఎస్ పనిముట్లు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం



**మణుగూరు, సెప్టెంబర్ 18 (నినాదం):** పేదలకు పని కల్పించేందుకే కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన లక్ష్యంగా ముందడుగు వేస్తున్నట్లు పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. గురువారం మణుగూరు ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ఈజీఎస్ పనిముట్లు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ. 2006 సంవత్సరంలో అప్పటి యూపీఏ గవర్నమెంట్ ప్రధానమంత్రిగా ఉన్న మన్మోహన్ సింగ్ పేదల కోసం ఆలోచించి వారికి పట్టెడన్నం పెట్టేందుకే ఈజీఎస్ పనులను దేశవ్యాప్తంగా అమలు చేయడం జరిగిందని ఆయనఅన్నారు.దానిలో భాగంగానే నేటికీఅన్నిప్రభుత్వాలు దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాల్లో ఈజిఎఫ్ పనులను పక్కాగా అమలు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ముఖ్యంగా మన తెలుగు రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పనులు చేసే కూలీలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకే వారికి పనిముట్లు కూడా ఉచితంగా అందిస్తుందని ఆయన స్పష్టం చేశారు. దేశంలో భావ స్వేచ్ఛ వ్యక్తి స్వేచ్ఛతోపాటు పనిచేసుకునే స్వేచ్ఛను కూడా కూలీలకు కల్పించడం జరిగిందన్నారు.ఈజీఎస్ పనుల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో కుంటలు చెరువులు, చిన్న చిన్న లింకు రోడ్లుఈజీఎస్ పనుల ద్వారా అభివృద్ధి చేసుకునే అవకాశం కల్పిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రతిమనిషి కూడా ఈజీఎస్ పనులు నిర్వహించే వ్యక్తి రోజుకి 300 రూపాయలు చొప్పునపనులు చేసుకొని సంపాదించుకొనికుటుం బాల్ని ప్రశాంతంగా జీవించే అవకాశం ఉన్నదని ఆయన తెలిపారు. వ్యవసాయ పనులు అయిపోయిన తదనంతరము పనులు లేక ఎదురుచూస్తున్న కూలీలు కోసమే ఈజీఎస్ పనులను సృష్టించడం జరిగిందని అది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైందని పేర్కొన్నారు. ఈజీఎస్ పనుల్లో పనిచేసే కూలీలు జాబు కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా ఈ పనిముట్లను పంపిణీ చేస్తున్నట్లు అని తెలియజేశారు. ఈజేస్ పనులను పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా అధికారుల పర్యవేక్షణలో ఎటువంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా ఉండేందుకు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఈజిఎస్ పనులు నిర్వహణ బాధ్యతలో పాల్గొనే సిబ్బంది గానీ అధికారులు గానీ ఎటువంటి అవకతవకులు పాల్పడిన వెంటనే తమకు గానీ సంబంధిత అధికారులు కానీ తెలియజేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో శ్రీనివాసరావు తాసిల్దార్ అద్దంకి నరేష్ ఈజీఎస్ సిబ్బంది ఈజీఎస్ అధికారులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే జారెను కలిసిన తాండ్ర ప్రభాకర్, బత్తుల అంజి



**దమ్మపేట, సెప్టెంబర్ 18(నినాదం):** ములకలపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు బత్తుల అంజి, గండుగులపల్లి గ్రామంలో గురువారం ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత తెలంగాణ రాష్ట్రవ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావును,స్థానికఎమ్మెల్యే జారె ఆదినారాయణ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ ములకలపల్లి మండలంలో పామాయిల్ సాగు పెంచాలని, ములగ, వెదురు, పంటల పట్ల రైతులను చైతన్య పరచాలని అన్నారు. రైతులకు ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే స్థానిక ఎమ్మెల్యే జారె దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. రైతుల అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తులో ములకలపల్లిలో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి సమాలోచనలు జరుపుతున్నామని పేర్కొన్నారు.

అశ్వరావుపేట నియోజక వర్గంలో ములకలపల్లి మండలం ముందు వరుసలో ఉంచాలని తపనతోనే పనిచేస్తున్నానని, కాంగ్రెస్ పార్టీకార్యకర్తలు అందరూ సమిష్టిగా కృషిచేసి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన అన్నారు. అనంతరం తుమ్మలను ఘనంగా శాలువాతో సత్కరించారు.కార్యక్రమంలో ములకలపల్లి మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘ నాయకులు, తుమ్మల అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### బాలుర వసతి గృహ
# సమస్యలను పరిష్కరిస్తాం
### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**పాలేరు,సెప్టెంబర్18(నినాదం):** నేలకొండపల్లి, మండలం రాజేశ్వరపురం ఎస్సి బాలుర వసతి గృహ సమస్యలను పరిష్కరిస్తామని రాష్ట్ర రెవెన్యూ,హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.బుధవారం నేలకొండపల్లి మండలంలో పలు అభివృద్ధి పనుల శంఖుస్థాపనల పర్యటన సందర్భంగా మంత్రి,వసతి గృహాన్ని సందర్శించారు. వసతి గృహంలో నీటి శుద్ధి యంత్రం ( ఆర్వో ప్లాంట్) ఏర్పాటునకు,ప్రహరీ గోడ తక్షణ నిర్మాణానికి మంత్రి హామీ ఇచ్చారు.రెండో విడతలో అదనపు గదుల నిర్మాణానికి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. పంచాయతీ రాజ్ శాఖ అధికారులకు ఈ దిశగా మంత్రి ఆదేశాలు జారీచేశారు.బాగా చదువుకోవాలని విద్యార్థులకు హితవు పలికారు.వసతి గృహ సమస్యలను వసతి గృహం సంక్షేమాధికారి ఎం.ఏ రవూఫ్ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

### శరన్నవరాత్రి ఉత్సవాలకు సీఎంని
# ఆహ్వానించిన ఉత్సవ కమిటీ



**నాగర్ కర్నూల్ ప్రతినిధి సెప్టెంబర్ 18( నినాదం):** కల్వకుర్తి పట్టణంలోని వాసవికన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఈనెల 22 నుండి అంగరంగ వైభవంగా నిర్వహించే శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొనాలని కోరుతూ ఆలయ ఫౌండర్‌ట్రస్ట్‌చైర్మన్ జూలూరు రమేష్ బాబు ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ ,ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని హైదరాబాదులో ఆయన నివాసంలో కలిసి ఆహ్వాన పత్రికలను అందజేశారు ఉత్సవ కమిటీ అధ్యక్షులు గందె రవి, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వాస శేఖర్, కంది ప్రవీణ్, పాపిశెట్టి శ్రీనివాస్, ముత్యాలు, వేణు, వీరేష్, దుగ్గి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పాలనలో
# మాకు న్యాయం ఎక్కడ?




**గుండాల సెప్టెంబర్ 18 ( నినాదం ):** ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ డైలివేజ్, ఔట్సోర్సింగ్ వర్కర్ ల సమ్మె 7వ రోజుకు చేరిన నిరవధిక సమ్మె గుండాల మండల కేంద్రంలో తమ న్యాయమైన హక్కుల కోసం గత 7రోజులుగా జరుగుతున్న సమ్మె స్పందించని రాష్ట్ర ప్రభుత్వం సమ్మె మరింత ఉధృతం చేస్తామని జేఏసీ, సీఐటీయూ అల్టిమేటం ఇల్లందు లోని అన్ని గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్, పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ నిరవధిక సమ్మె లో ఉన్నాయి. సమ్మె శిబిరాన్ని ఉద్దేశించి సీఐటీయూ జిల్లా నేత మండల కన్వీనర్ వజ్జ సుశీల నాయకులు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్ డైలీ వేజ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ తో వెట్టి చాకిరీ చేయిస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆశా యూనియన్ సీఐటీయూ నేత పార్వతి, కోటైం బాలయ్య, హాస్టల్ డైలివేజ్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

### డైలీ వేజ్ వర్కర్లకు సమ్మెకు
# మాజీ ఎమ్మెల్యే తాటి మద్దతు



**దమ్మపేట, సెప్టెంబర్ 18(నినాదం):** రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన ఆశ్రమం పాఠశాలలు, హాస్టల్స్ లో పనిచేస్తున్న డైలీ వెజ్ వర్కర్స్ ను పర్మినెంట్ చేయాలని పాత పద్ధతిలోనే వేతనాలు చెల్లించాలని గత ఐదు రోజులుగా సమ్మె చేస్తున్న వర్కర్స్ కు అశ్వరావుపేట మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు మద్దతు తెలిపారు. అనంతరం కార్మికులు, అఖిలపక్ష నాయకులతో కలిసి ఎమ్మార్వో కార్యాల యాన్ని ముట్టడించి తాహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల నుండి విద్యార్థుల అన్ని వర్గాల ప్రజలు సమస్యల కోసం రోడ్డెక్కారని అన్నారు. ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ పని చేస్తున్న డైలీ వెజ్ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని పాత పద్ధతిలోనే వేతనాలు చెల్లించి, పెండింగ్ లో ఉన్న వేతనాలు వెంటనే చెలించాలని, అలాగే మరణించిన వారి వారి స్థానంలో కుటుంబ సభ్యులకు పని కల్పించాలని బిఆర్ఎస్ పార్టీ తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# సైబర్ నేరాలపై ప్రజలల్లో అవగాహన కల్పించాలి





గంజాయి, జూదం, పిడీఎస్ అక్రమ రవాణపై ప్రత్యేక దృష్టి సారించాలి: సీపీ సాయిచైతన్య

**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 18 (నినాదం) :** సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులకు ప్రజలకు అవగాహన కల్పించాలని, ఆన్‌లైన్ మోసాలకు గురయితే 1930కి కాల్ చేసేలా ప్రజలకు అవగాహన కల్పించాలని పోలీసు కమిషనర్ సాయిచైతన్య తెలిపారు. నెలవారీ సమీక్షలో భాగంగా గురువారం నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ అధికారులతో సమీక్ష సమావేశం పోలీస్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ హాల్ లో సీపీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా సీపీ సాయి చైతన్య మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న ( అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి అడిగి, గ్రేవ్ నాన్ గేవ్ లలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ప్రతీకేసులలో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్తో పూర్తి పారదర్శకంగా చేయాల న్నారు. కేసు నమోదు నుండి చార్జిషీటు వరకు ప్రతి విషయాన్ని కూలంకుశంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలన్నారు. ప్రతీఅధికారికిసి.సి.టి.ఎన్.ఎస్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలి అన్నారు. ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంటు తెలిసిఉండాలన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కరించేవిధంగా తగు చర్యలు తీసుకోవాలని, పెండింగ్ కేసుల విషయంలో నిరం తర పర్యవేక్షణ ఉంటుందని, కొత్తకేసులతోపాటు చాలా కాలం గా ఉన్న పెండింగ్ కేసులను ఎప్పటి కప్పుడు సమీక్షించడం వలన కేసుల సంఖ్య, తగ్గించే విధంగా అన్నిస్థాయిల అధికా రులు పనిచేయాల న్నా రు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవంతమైన సేవలు అందజేస్తూ సత్వరన్యాయం చేసే లా కృషి చేయాలన్నారు.గ్రామపోలీస్ అధికారులు (వి.పి.ఓ) ప్రతీరోజు గ్రామాన్ని సందర్శించి ప్రజలతో మమేకం మౌతూ నేర నియంత్రణకు కృషి చేయాలని అన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా గ్రామాలలో సి.సి కెమె రాల ప్రాముఖ్యత అవగాహణ కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలలో బ్లాక్ స్పాట్లుగా గుర్తించి సైన్బోర్డులను ఏర్పాటు చేయించాలని సూచించారు. పి.డి. యస్. రైస్ అక్రమరవాణలాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. వినాయకచవితి, మిలాద్-ఉన్-నభీ పండు గలను శాంతియుతంగానిర్వహించిన సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఉత్తమ విధినిర్వాహనలు నిర్వహించిన సిబ్బందికి ప్రశంసా పత్రములను అందజేశారు. సమావేశంలో అదనపు డి.సి.పి (అడ్మిన్) బస్వారెడ్డి, నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ ఎ.సి.పి లు రాజా వెంకట్ రెడ్డి, జె. వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం , సి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ సతీష్ , సి.ఐలు , ఎస్.ఐ లు తదితరులు పాల్గొనడం జరిగింది.





జామాకులతో లాభాలు..

జామకాయలు, జామపండ్లు.. ప్రతి సీజన్‌లోనూ దొరికే పండ్లలో ఈ జామపండ్లు ఒక్కటి. ఇందులోని ఔషధ గుణాల కారణంగా ఇన్సులిన్ లెవల్స్ బెటర్‌గా మారతాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం జామాకులని టీ చేసి తాగడం వల్ల ఇన్సులిన్ లెవల్స్ సరిగ్గా మారతాయి. దీనికి కారణం జామాకుల్లోని ఫ్లేవనాయిడ్స్, టానిన్స్, పాలీఫెనాల్స్ సమ్మేళనాలు. ఇవన్నీ కూడా రక్తంలో చక్కెర స్థాయిలని కంట్రోల్ చేస్తాయి.



# జామాకుల టీ తాగితే...

## రక్తంలో షుగర్ లెవల్స్ కంట్రోల్ అవుతాయా..

**ఇన్సులిన్ సమర్థవంతంగా..** అధ్యయనాల ప్రకారం జామాకులు కూడా ఇన్సులిన్ సెన్సెటివిటీని పెంచుతాయి. దీని వల్ల శరీరం ఇన్సులిన్ సమర్థవంతంగా ఉపయోగించుకునేలా చేస్తుంది. మెరుగైన ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగైన బ్లడ్ షుగర్ కంట్రోల్ అవుతాయి.



**రక్తంలో చక్కెర స్థాయిలు..** ఈ జామాకుల టీ తాగడం వల్ల జీర్ణ వ్యవస్థ నుండి చక్కెర శోషణని సమర్థవంతంగా తగ్గిస్తుంది. దీని వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా ఉంటాయి.

యాంటీ ఆక్సిడెంట్స్.. ఈ జామాకుల్లో యాంటీ ఆక్సిడెంట్స్ ప్యాంక్రియాటిక్ కణాలను ఆక్సీకరణ ఒత్తిడి ననుండి రక్షించడంలో సాయపడతాయి. ప్యాంక్రియాస్ ఇన్సులిన్ ఉత్పత్తిలో కీ రోల్ పోషిస్తుంది. ప్యాంక్రియాస్ కణాలను రక్షించడం వల్ల కూడా రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గేందుకు హెల్ప్ అవుతాయి.

**గమనిక:** నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

# చికెన్ కీమా సాండ్‌విచ్

తయారీ విధానం కావలసిన పదార్థాలు



**చికెన్ కీమా:** ఒక కప్పు, బ్రెడ్ ముక్కలు: ఆరు, నూనె: ఒక టేబుల్ స్పూన్, ధనియాల పొడి: ఒక టీస్పూన్, కారం: ఒక టీస్పూన్, ఉప్పు: తగినంత, గరం మసాలా: ఒక టీస్పూన్, ఉల్లిగడ్డ తరుగు: ఒక కప్పు, చీజ్ ట్యాస్లెస్‌లు: మూడు, చిల్లీ సాస్: ఒక టీస్పూన్.

కెన్ కీమా సాండ్‌విచ్ తయారీ విధానం

ముందుగా ఒక గిన్నెలో నూనె వేడి చేయాలి. అందులో ఉల్లిగడ్డ తరుగు వేయించాక, చికెన్ కీమా వేసి ఐదు నిమిషాలు మగ్గనివ్వాలి. తర్వాత కారం, ధనియాల పొడి, గరం మసాలా, ఉప్పు కలపాలి. రెండు నిమిషాల తర్వాత చిల్లీ సాస్‌తోపాటు కొన్ని నీళ్లు పోసి మంట ఎక్కువ చేయాలి. మిశ్రమంలో నీరంతా ఆవిరయ్యాక దింపేయాలి. ఆపైన టోస్ట్ చేసుకున్న బ్రెడ్ ముక్కపై చీజ్ ట్యాస్లెస్ పెట్టాలి, దానిపై చికెన్ కీమా వేయాలి. మరో బ్రెడ్ ముక్కను కప్పి పెట్టి సర్వ్ చేసుకోవాలి.

## కొబ్బరి బూరెలు

**కావలసిన పదార్థాలు...** బియ్యం: రెండు కప్పులు, పచ్చికొబ్బరి: అర కప్పు, బెల్లం: ఒకటిన్నర కప్పు, నువ్వులు: పావు కప్పు, వంటసోడా: అర టీస్పూన్, యాలకుల పొడి: ఒక టీస్పూన్,



నూనె: వేయించడానికి సరిపడా.

**తయారీ విధానం...** ముందుగా బియ్యాన్ని బాగా కడిగి రోజంతా నాన బెట్టాలి. నీళ్లు వంపిన బియ్యాన్ని ఆరబెట్టి పిండి పట్టుకుని జల్లించాలి. మందపాటి గిన్నెలో బెల్లం ముదురుపాకం పట్టుకోవాలి. తర్వాత ఆ గిన్నెను దింపి యాలకుల పొడి, వంటసోడా, నువ్వులు, పచ్చికొబ్బరి వేసి కొద్దికొద్దిగా పిండి వేస్తూ బాగా కలపాలి. పిండి ఆరిపోకుండా మూతపెట్టి కొంచెం కొంచెం తీసుకుంటూ బూరెలు ఒత్తుకోవాలి. వాటిని వేడివేడి నూనెలో కాల్చుకుంటే నోరూరించే కొబ్బరి బూరెలు సిద్ధం.

# అర్ధరాత్రి ఆకలి వేస్తుందా...?

అర్ధరాత్రి చాలామందికి ఆకలి వేస్తూ ఉంటుంది. మధ్యరాత్రి పూట ఆకలి తట్టుకోలేక.. జంక్ ఫుడ్, ఫ్రైడ్ ఫుడ్, చిప్స్, ఫ్రైడ్స్ తినేస్తూ ఉంటారు. బరువు తగ్గాలనుకునేవారి.. ఇది మరింత సవాలుగా మారుతుంది. అర్ధరాత్రి ఆకలి.. వారి వెయిట్ లాస్ టార్గెట్‌కు ఆటంకం కలిగిస్తుంది. అయితే, ఈ కోరికలను పరిష్కరించడానికి మీకు సరైన మార్గం తెలిస్తే, మీరు ట్రాక్‌లో ఉండవచ్చు. అర్ధరాత్రి తిండి కోరికలను కంట్రోల్‌లో ఉంచడానికి సహాయపడే హెల్తీ చిట్కాలను ప్రముఖ పోషకాహార నిపుణురాలు నమామి ఆగర్వాల్ తన ఇన్‌స్టాగ్రామ్ పేజ్‌లో షేర్ చేశారు. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.



**ప్రొటీన్ రిచ్ డిన్నర్ తీసుకోండి..**

అర్ధరాత్రి ఆకలి వేయకుండా ఉండటానికి.. డిన్నర్‌లో ప్రొటీన్ రిచ్ ఆహారం తీసుకోవాలని నమామి అగర్వాల్ అన్నారు. ప్రొటీన్ కడుపును ఎక్కువ సేపు నిండుగా ఉంచుతుంది, కడుపుకు సంపూర్ణత భావాన్ని ప్రోత్సహిస్తుంది. ప్రొటీన్ త్వరగా ఆకలి వేయకుండా నియంత్రిస్తుంది. ప్రొటీన్ శరీరానికి ఇంధనంలా పనిచేస్తుంది, అలాగే ఆకలి కోరికలను ప్రేరేపించే ఇన్సులిన్ క్రాష్‌లను నివారిస్తుంది. మీకు అర్ధరాత్రి ఆకలి వేయకుండా.. డిన్నర్‌లో ప్రొటీన్ రిచ్ ఫుడ్స్ తీసుకోండి.

**పోర్షన్ కంట్రోల్...** అర్ధరాత్రి ఆకలిగా ఉన్నప్పుడు చాలామంది చిరుతిండ్లు తీసుకుంటూ ఉంటారు. అయితే, మీరు తెలివిగా అల్పాహారం తీసుకోవాలి. మీరు తీసుకునే పోర్షన్‌పై శ్రద్ధ వహించడం చాలా ముఖ్యం. మీ స్నాక్స్‌ను ప్లేట్‌లో వేసుకుని తినండి. ఇలా చేస్తే.. ఎంత తింటున్నారు అనే లెక్క ఉంటుంది. ఇది అతిగా తినడాన్ని నిరోధిస్తుంది. మీరు ప్యాకెట్‌లో స్నాక్స్ తింటుంటే.. ఎంత తింటున్నారో అర్థం కాదు.

**సంతృప్తికరమైన కొవ్వులు తీసుకోండి...** ఆకలి బాధలను తక్షణమే అధిగమించడానికి మీరు ఎప్పుడైనా, ఎక్కడైనా తినడానికి అనువుగా ఉండే నట్స్‌ను ఎంచుకోండి. బాదం, పిస్తా, గుమ్మడి గింజల్లో ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉంటాయి. ఇవి మిమ్మల్ని సంతృప్తికరంగా ఉంచుతాయి. మీకు **అర్ధరాత్రి తరచు ఆకలి వేస్తుంటే... నిద్రపోయే ముందు కొన్ని నట్స్ తినండి...**

గమనిక: ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

## మార్కెట్

# రెండు నెలల్లో సుంకాల సమస్యకు పరిష్కారం

– చీఫ్ ఎకనామిక్ అడ్వైజన్ నాగేశ్వరన్ ఆశాభావం..!

భారత్–అమెరికా మధ్య సుంకాల వివాదం రాబోయే రెండు నెలల్లో పరిష్కారమవుతుందని చీఫ్ ఎకనామిక్ అడ్వైజర్ వీ అనంత నాగేశ్వరన్ విశ్వాసం వ్యక్తం చేశారు. భారత్‌పై విధించిన సుంకాలను అమెరికా ఉపసంహరించుకునే అవకాశం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఎగుమతిదారులకు ఊరట కలిగించేలా పరస్పర సుంకాలను 25శాతం నుంచి దాదాపు 15శాతానికి తగ్గించేందుకు చర్చలు జరుగుతున్నాయని నాగేశ్వరన్ తెలిపారు. కోల్‌కతాలో మర్చంట్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ నిర్వహించిన కార్యక్రమంలో సీఈఏ ఈ వ్యాఖ్యలు చేశారు. తనకు సమాచారం ఏదీ లేదని.. ఇది తన వ్యక్తిగత అభిప్రాయమన్నారు. రాబోయే రెండు నెలల్లో సుంకాలకు పరిష్కారం లభిస్తుందన్నారు. యూఎస్ విధించిన సుంకాలకు పరిష్కారం దొరికే అవకాశం ఉందని.. ఈ దిశగా రెండు ప్రభుత్వాల మధ్య చర్చలు జరుగుతున్నాయన్నారు. సుంకాలు 10శాతం, 15శాతానికి పరిమితమయ్యే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం భారత్ ఎగుమతుల విలువ 850 బిలియన్ డాలర్లు ఉండగా.. రాబోయే రోజుల్లో ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుందని.. జీడీపీల్లో ఎగుమతుల వాటా 25శాతంగా ఉందన్నారు. ఇది ఆరోగ్యకరమైన ఆర్థిక వ్యవస్థను సూచిస్తోందని నాగేశ్వరన్ తెలిపారు. అయితే, ఇటీవల అమెరికా భారత్ ఎగుమతులపై 50శాతం సుంకాలు విధించిన విషయం తెలిసిందే. రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు చేస్తున్నందుకు సుంకాలు విధించినట్లుగా ట్రంప్ చెబుతున్నప్పటికీ.. అమెరికా ఉత్పత్తులకు భారత్ మార్కెట్‌లో తలుపు తెరవకపోవడమే ప్రధాన కారణమని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. అమెరికా ఒత్తిడితో భారత ప్రభుత్వం పత్తిపై కొంత వరకు సడలింపు ఇచ్చింది. విదేశీ పత్తి దిగుమతులపై 11శాతం సుంకాన్ని తొలగించింది. అమెరికా సుంకాలపై ఇప్పటికే ప్రధాని మోదీ వైఖరి స్పష్టం చేశారు. దేశ రైతుల ప్రయోజనాల విషయంలో రాజీపడేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ అంశంలో ఒత్తిడి పెరిగినా భరిస్తామని చెప్పారు. ఇదిలా ఉండగా.. యూఎస్–భాత్ మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై గత మంగళవారం చర్చలు మొదలయ్యాయి. వాణిజ్య ఒప్పందం తొలి దశను ఈ ఏడాది అక్టోబర్–నవంబర్ వరకు పూర్తి చేయాలని భావిస్తున్నారు.



# క్రెడిట్ కార్డు యూజర్లకు షాక్

## ఆ యాప్స్‌లో ఇక రెంట్ పేమెంట్స్ బంద్..!




క్రెడిట్ కార్డు యూజర్లకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ భారీ షాక్ తగిలింది. భారత్‌లోని ప్రముఖ ఫిన్‌టెక్ కంపెనీలైన ఫోన్‌పే, పేటీఎం, క్రెడ్ సహా పలు యాప్‌లలో క్రెడిట్ కార్డు రెంట్ పేమెంట్స్ సర్వీస్‌ను నిలిపివేశాయి. ఆర్‌బీఐ ఆదేశాల నేపథ్యంలో సర్వీసులను నిలిపివేశాయి. సెప్టెంబర్ 15న ఆర్‌బీఐ జారీ చేసిన పేమెంట్ అగ్రిగేటర్ , పేమెంట్ గేట్‌వే మార్గదర్శకాల మేరకు ఆయా కంపెనీలు ఈ నిర్ణయం తీసుకున్నది. ఆయా నిబంధనలు ఆర్‌బీఐ కఠినతరం చేసింది. ఆయా సంస్థలతో నేరుగా సంబంధం లేని సంస్థలకు చెల్లింపులను సులభతరం చేయకూడదంటూ మార్గదర్శకాల్లో ఆర్‌బీఐ ఆదేశాలు జారీ చేసింది. కేవైసీ వెరిఫికేషన్ పూర్తయిన మర్చంట్స్‌కు మాత్రమే చెల్లింపుల ప్రాసెస్ చేయాలని మార్గదర్శకాల్లో పేర్కొంది. రెంట్ పేమెంట్స్ విషయంలో ఎవరూ రిజిస్టర్డ్ వ్యాపారులు కాకపోవడంతో ఆయా కంపెనీలు రెంట పేమెంట్స్‌ను నిలిపివేయాల్సిన పరిస్థితి ఎదురైంది. వాస్తవానికి చాలామంది క్రెడిట్ కార్డు యూజర్లు రెంట్ ఆప్షన్‌తో డబ్బులను ఖాతాలకు మళ్లించి వాడుకునే విషయం తెలిసిందే. దాంతో వారందరికీ ఈ నిర్ణయంతో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. వాస్తవానికి ఫిట్‌టెక్ కంపెనీలు అందిస్తున్న రెంట్ సేవలను ఉపయోగించుకొని చాలామంది డబ్బులను బ్యాంకులకు మళ్లిస్తున్నట్లుగా ఇప్పటికే చాలా బ్యాంకులు గుర్తించాయి. ఈ క్రమంలోనే హెచ్‌డీఎఫ్‌సీ జూన్ 26న క్రెడిట్ కార్డ్ కస్టమర్లకు పంపిన ఈ మెయిల్‌లో ఫిన్‌టెక్ యాప్‌ల ద్వారా క్రెడిట్ కార్డులను ఉపయోగించి చేసే అద్దె చెల్లింపులపై ప్రతి లావాదేవీకి రూ.3వేల నుంచి ఒకశాతం వరకు రుసుమును విధించనున్నట్లు తెలిపింది. అంతకుముందు ఐసీఐసీఐ బ్యాంక్, ఎస్‌బీఐ రెంట్ పేమెంట్స్‌పై రివార్డ్ పాయింట్లను నిలిపివేశాయి. మార్చి 2024 నుంచి ఫోన్‌పే, పేటీఎం, మొబిక్విక్, ఫ్రీచార్జ్, అమెజాన్ పే వంటి ఫిన్‌టెక్ కంపెనీలు క్రెడిట్‌కార్డుల ద్వారా అద్దె చెల్లింపుల స్వీకరణను నిలిపివేశాయి. అయితే, కొన్ని వినియోగదారులకు మరిన్ని కేవైసీని చేయడంతో తిరిగి రెంట్ పేమెంట్ చేసే అవకాశం కల్పించాయి. క్రెడిట్ కార్డులను ఉపయోగించి భారీగా అద్దె చెల్లింపులు చేస్తుండడంతో ఆర్‌బీఐ ఈ ఆదేశాలు జారీ చేసింది. ఆర్‌బీఐ ఆదేశాలతో ఇకపై ఆయా యాప్‌లను ఉపయోగించి రెంట్ పేమెంట్స్ అవకాశం ఉండదు. ఈ క్రమంలో క్రెడిట్ కార్డు వినియోగదారులు తీవ్ర ఇబ్బందులుపడే అవకాశం ఉంది. ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాల్సిన పరిస్థితి ఎదురైంది.



# బాలీవుడ్ ఈవెంట్‌లో స్పెషల్ అట్రాక్షన్‌గా నీతా అంబానీ

రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేశ్ అంబానీ.. ఆసియాలోనే అత్యంత ధనవంతుడు. ఆ సంపన్నుడి సతీమణి నీతా అంబానీ ఆ రేంజ్‌కు తగ్గట్లే ఉంటుంది. ఎక్కడా ఆమె వైభవం తగ్గదు. రిచ్‌నెస్‌కు కేరాఫ్ అడ్రెస్ ఆమె. ఈవెంట్లకు తగ్గట్టు కట్టూబొట్టుతో ఆకట్టుకుంటుంటారు. పూజా, వివాహాది కార్యక్రమాలకు సంప్రదాయ చీరకట్టులో దర్శనమిచ్చే నీతా.. బిజినెస్ ఈవెంట్లలో అందుకు తగ్గట్టు దుస్తులను ధరిస్తుంటారు. బాలీవుడ్ సినీ సెలబ్రిటీలకు తీసిపోని రీతిలో ఫ్యాషన్‌ను ప్రదర్శిస్తుంటారు. తాజాగా మరోసారి ఆమె తన ఫ్యాషన్ సెన్స్‌ను ప్రదర్శించారు. బాలీవుడ్ బాద్ షా షారుఖ్ ఖాన్ తనయుడు ఆర్యన్ ఖాన్ దర్శకుడిగా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఆర్యన్ దర్శకత్వంలో రాబోతున్న తాజా వెబ్ సిరీస్ 'బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్'. ఈ సిరీస్ సెప్టెంబర్ 18 నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ కానుంది. ఈ సందర్భంగా బుధవారం ముంబైలో ప్రీమియర్‌ను ప్రదర్శించారు మేకర్స్. దీనికి బాలీవుడ్ సెలబ్రిటీలతోపాటూ అపర కుబేరుడు ముకేశ్ దంపతులు, తదితర రాజకీయ ప్రముఖులు హాజరై సందడి చేశారు. ఇక ఈ కార్యక్రమంలో నీతా అంబానీ తన స్టైలిష్ లుక్‌తో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. గ్రీన్ శారీలో అందరినీ ఆకట్టుకున్నారు. ఆమె ధరించిన నెక్లెస్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈవెంట్‌లో భర్త ముకేశ్ అంబానీతో కలిసి నీతా ఫొటోలకు ఫోజులిచ్చారు. ముకేశ్–నీతా దంపతులతోపాటూ వారి పిల్లలు, కోడళ్లు కూడా ఈ స్పెషల్ ఈవెంట్‌కు హాజరయ్యారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి.

# దిగివస్తున్న పసిడి ధరలు

## కొనుగోలుదారులకు బిగ్ రిలీఫ్..!

బంగారం ధరలు కొనుగోలుదారులకు భారీ ఊరటనిస్తున్నాయి. వరుసగా రెండో రోజు ధరలు గణనీయంగా తగ్గాయి. ఇటీవల పసిడి గతంలో ఎన్నడూ లేనివిధంగా పెరుగుతూ సరికొత్త గరిష్టానికి చేరిన విషయం తెలిసింది. తాజాగా బంగారం ధరలు తగ్గుముఖం పడుతుండడంతో అందరూ ఊపిరిపీల్చుకుం టున్నారు. దేశ రాజధాని ఢిల్లీ నగరంలో 24 క్యారెట్ల బంగారంపై రూ.600 తగ్గడంతో తులం ధర రూ.1,13,200కి తగ్గిందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ వెల్లడించింది. అదే సమయంలో 22 క్యారెట్ల పసిడి రూ.500 తగ్గి తులం రూ.1,12,800కి తగ్గింది. అయితే, అమెరికా ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గించిన నేపథ్యంలో అంతరా తీయ మార్కెట్‌లో బంగారం ధరలు పతనమయ్యాయి. బుధవారం రాత్రి ఫెడ్ రిజర్వ్ 25 బేసిస్ పాయింట్లు వడ్డీ రేట్లను తగ్గించిన విషయం తెలిసిందే. దాదాపు తొమ్మిది నెలల తర్వాత వడ్డీ రేట్లను తగ్గించడం విశేషం. ఈ క్రమంలో మార్కెట్‌లో బంగారానికి డిమాండ్ తగ్గిందని వ్యాపారులు పేర్కొంటున్నారు. మరోవైపు ఈ ఏడాది చివరి నాటికి మరో రెండుసార్లు వడ్డీ రేట్లను అవకాశం ఉందని అంచనా. ఇదే జరిగితే ధరలు మరింత తగ్గే అవకాశం ఉన్నది. విదేశీ మార్కెట్లో, స్పాట్ గోల్డ్ ఔన్సుకు 0.23 శాతం పెరిగి 3,668.33 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.



స్పాట్ వెండి ఔన్సుకు 0.55 శాతం పెరిగి 41.90కి చేరింది. ఇదిలా ఉండగా.. హైదరాబాద్ మార్కెట్‌లో బంగారం ధరల విషయానికి వస్తే.. 24 క్యారెట్ల బంగారం రూ.1,11,170 ఉండగా.. 22 క్యారెట్ల పసిడి రూ.1,01,900 పలుకుతున్నది. ఇక వెండి కిలోకు రూ.1.41లక్షల వద్ద ట్రేడవుతున్నది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..!

## 320 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్..!

దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం లాభాల్లో ముగిశాయి. సెప్టెంబర్ 18న నిఫ్టీ 25,400 పైన భారత ఈక్విటీ సూచీలు లాభపడ్డాయి. ఫెడ్ రిజర్వ్ వడ్డీ కోత మార్కెట్లకు కలిసి వచ్చింది. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 83,108.92 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 82,704.92 పాయింట్ల కనిష్టాన్ని తాకిన సెన్సెక్స్.. 83,141.21 పాయింట్ల గరిష్టాన్ని తాకింది. చివరకు 320.25 పాయింట్ల లాభంతో 83,013.96 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 93.35 పాయింట్లు పెరిగి 25,423.60 వద్ద స్థిరపడింది. 0.3 శాతం, ప్రైవేట్ బ్యాంక్ ఇండెక్స్ 0.4 శాతం పెరిగాయి, ఆయిల్, మీడియా, క్యాపిటల్ గూడ్స్ సూచీలు ఒక్కొక్కటి 0.3 శాతం వరకు పతనమయ్యాయి.

# అసెంబ్లీకి రానినేతలు అవసరమా ?

తెలుగు రాష్ట్రాల్లో చాలా విచిత్రమైన పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా అధికారం కోల్పోవడంతో విమర్శలే లక్ష్యంగా విపక్షంలో ఉన్న పార్టీలు వ్యవహరిస్తున్నాయి. ప్రతిపక్షహోదా ఇస్తే తప్ప అసెంబ్లీకి రానని ఎపిలో విపక్ష వైకాపా అధినేత జగన్ మొండిపట్టుతో ఉన్నారు. విపక్ష హోదా ఇవ్వండి అసెంబ్లీకి వస్తానని అంటున్నారు. ఇక తెలంగాణలో విపక్ష హోదా ఉన్నా కెసిఆర్ అసెంబ్లీకి రావడం లేదు. అధికారం ఉంటే తప్ప అసెంబ్లీలో అడుగు పెట్టేది లేదన్న ధోరణిలో ఉన్నారు. ప్రజలు ఎమ్మెల్యేగా ఎన్నుకున్న తరవాత అసెంబ్లీకి రావాల్సిందే. సమస్యలపై చర్చించాల్సిందే. అలా కాకండా జీతభత్యాలు మాత్రం ఠంచనుగా ఎత్తుకుంటున్నారు. ప్రజల సొమ్ము తింటున్న ఈ ఇద్దరు నేతలు ఇంత బాధ్యతారహితంగా ఉంటున్నారు. ఇలాంటి సమయాల్లో చట్టప్రకారం ఏం చేయాలన్నది ఆలోచన చేయాలి. ఇలాంటి వారిపై కొరడా ఝలిపిం చాలి. వారిని ఎమ్మెల్యేలుగా అనర్హులను చేయాలి. మళ్లీ ఎన్నుకోకుండా చూడాలి. ఇకపోతే అధికారంలో ఉండగా అప్పులు చేసి, విభజిత ఆంధ్రప్రదేశ్‌ను ఈ ఇద్దరూ కలిసి అప్పుల ఊబిలోకి నెట్టారు. ఇప్పుడేమో ఉన్న ప్రభుత్వాలు అప్పులు చేస్తున్నాయని గగ్గోలు పెడుతున్నారు. నిజానికి వీరు ఎందుకు అప్పులు చేశారు.. ఎందుకు దివాళా తీయించారన్న దానికి సమాధానం లేదు. దేశంలో బహుశా ఇంతగా అప్పుల బారినపడ్డ రాష్ట్రాలు లేవేమో. అధికారంలో ఉన్న ప్రాంతీయ పార్టీలు ఆర్థిక క్రమశిక్షణను పాటించలేదు. దీంతో ఇబ్బడి ముబ్బడిగా అప్పులు చేస్తూ అనుత్పాదక రంగాలకు విపరీతంగా దుబారా చేసారు. వీటినే అభివృద్ధి, సంక్షేమం అంటూ ఓటు బ్యాంకును పటిష్టం చేసుకునే పనిలో ఉన్నాయి. ఆర్థిక క్రమశిక్షణతో పాటు, రాజకీయ క్రమశిక్షణ కూడా పాటించకుంటే మట్టి కరచిపోతాయని గతంలో అనేక సందర్భాల్లో చూశాం. ప్రధానంగా అభివృద్ధి పేరుతో చేస్తున్న డబ్బు పందేరాలు రాష్ట్రాలను అప్పుల ఊబిలోకి నెడుతున్నాయి. ఈ అప్పుల నుంచి బయటపడే మార్గాలు కూడా కనిపించడం లేదు. అలాగే అభవృద్ధి పూర్తిగా కుంటుపడిరది. ఇరు తెలుగు రాష్ట్రాల్లో విపక్షాలను దెబ్బతీయడం, విమర్శలను సహించక పోవడం వంటి చర్యలతో ఇద్దరు సిఎంలు నిరంకుశంగా పనిచేయడం ద్వారా తెలుగు రాష్ట్రాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. అలాంటి రాష్ట్రాలను గాడిలో పెట్టాల్సిన ప్రస్తుత సిఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు మరిన్ని అప్పులు చేస్తున్నారే తప్ప ఆలోచన చేయడం లేదు. ఎపిలో జగన్ ప్రభుత్వం విపక్షాలను అణచివేయడం, కేసులు పెట్టడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో ప్రజల్లో పలచన అయి, అధికారం కోల్పోయి, అసెంబ్లీకి రానని మంకు పట్టుతో ఉన్నారు. పార్టీలను అణగదొక్కడంలో కెసిఆర్ చేసిన కృషి ఇప్పుడు ఆయనకే ఎదురు తిరిగింది. కాంగ్రెస్‌ను నామరూపాలు లేకుండా చేయాలన్న కుట్రతో చేసిన ప్రయత్నాలు బెడిసి, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేలా చేశారు. దీంతో ఆయనా అసెంబ్లీకి రాకుండా ముఖం చాటేశారు. కాంగ్రెస్, బిజెపిలు తెలంగాణలో ఉనికి లేకుండా పోవాలని కెసిఆర్ వేసిన ఎత్తుగడలు ఫలించలేదు. వారి దెబ్బకు బిఆర్ఎస్ ఉనికిలేకుండా పోయింది. ఇలాంటి రాజకీయ నేతలు అవసరమా అన్నది ప్రజలు ఆలోచనచేయాలి. నిజాయితీ లేని రాజకీయ నేతలను పక్కన పెట్టడం నేర్చుకోవాలి. అసెంబ్లీకి రాని నేతలు ప్రజలకు ఏం సేవ చేస్తారో చూస్తున్నాం. అధికారంలో ఉన్నా మేలు చేయలేదు. విపక్షంలో ఉన్నా మేలు లేదని కెసిఆర్, జగన్‌లు నిరూపించారు. బెంగాల్లో కమ్యూనిస్టులు ఇదే ధోరణిలో 30 ఏళ్లపాటు రాజ్యమేలారు. తమకు తిరుగు లేదన్న ధోరణిలో వారు ప్రజల ఆశలను,ఆకాంక్షలను పట్టించుకోలేదు. తమ నిరంకుశ పాలనకు ప్రజాస్వామ్యం, అభివృద్ధి ముసుగేసారు. కానీ అక్కడా మమతా బెనర్జీ లాంటి వారు పుట్టుకుని వచ్చారు. కమ్యూనిస్టులను కూకటి వేళ్లతో పెకిలించారు. అయితే ఆమె కూడా ఇప్పుడు అదే ధోరణిలో నిరంకుశ పాలన సాగించడంతో ఇప్పుడు మమతా బెనర్జీ పునాదులు కూడా కదులుతున్నాయి. బిజెపి అక్కడ చేస్తున్న పోరాటానికి ప్రజలు మద్దతు పలుకుతున్నారు. నిరాశా నిస్పృహలతో ఉన్న మమతా బెనర్జీ బిజెపి నేతలపై దాడులకు దిగుతోంది. ప్రజాస్వామ్యంలో నిరంకుశ విధానాలను ఎవరు అవలంబించినా పతనం తప్పదు. అది గుర్తించకపోతే మనుగడ సాగించడం కూడా అంతే కష్టం. ప్రజల మనసెరిగి ముందుకు సాగితే ఎంతకాలమైనా ప్రజలు ఆదరిస్తారు. తెలంగాణల కూడా తొలుత తెలుగుదేశం పార్టీని, ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీని కోలుకోకుండా దెబ్బతీసిన కేసీఆర్, ఇప్పుడు ప్రతిపక్ష పాత్రకే పరిమితం అయ్యారు. ఇలాంటి దుస్తితి ఎదుర్కోవాల్సి వస్తుందిన ఊహించి ఉండక పోవచ్చు. పశ్చిమబెంగాల్‌లో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఏ తప్పు చేశారో తెలంగాణలో కూడా కేసీఆర్ అదే తప్పు చేసారు. పశ్చిమ బెంగాల్‌లో బలంగా ఉన్న వామపక్షాలను మమతా బెనర్జీ బలహీనపరిచారు. ఎపిలో కూడా జగన్ టిడిపిని తిట్టడం,కేసులు పెట్టడం, లేపేయడం వంటి చర్యలకు ప్రోత్సాహం ఇవ్వండం తో ప్రజలు తిరిగి టిడిపిని ఎన్నుకున్నారు. ప్రజలు మెచ్చేలా పాలన అందించినంతవరకు పాలక పార్టీకి దిగులు లేదు. అయితే ఇది విస్మరించి వ్యహరించడంవల్ల ఉభయ తెలుగు రాష్ట్రాల్లో జగన్, కెసిఆర్‌లు గడ్డు పరిస్థితులను ఎదుర్కొం టున్నారు. వారు అసెంబ్లీకి వచ్చి తమ హయాంలో మంచిచేస్తే మంచిని చెప్పాలి. విపక్షంగా ప్రజల పక్షాన పోరాడాలి. సమస్యలపై నిలదీయాలి. కానీ అధికార పక్షం ఎదురుదాడిని తట్టుకోలేక భయంతో అసెంబ్లీకి ముఖం చటేస్తున్నారు. ఇప్పుడు భారతీయ జనతాపార్టీ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతోంది. బీజేపీ ఇంతలా బలం పుంజుకోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. ప్రజల్లో నిరసనలు నివురుగప్పితే నాయకుడు ఏ పార్టీలో అయినా పుట్టుకుని వస్తారని గమనించడంలేదు. బిఆర్ఎస్ పార్టీలో ప్రజాస్వా మ్యాన్ని మచ్చుకు కూడా కనిపించకుండా అంతా తామే అన్నట్టుగా కెసిఆర్, కెటిఆర్ వ్యవహారాలు నడిపారు. క్షేత్రస్థాయిలో ప్రజల మనోభావాలను తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. అసెంబ్లీకి వెళ్లకుంటే నష్టపోయేది జగన్, కెసిఆర్‌లు మాత్రమేనని గుర్తించాలి.

సంపాదకీయం

# కాకులకే ఎందుకు పిండం పెట్టాలి ?

మహాలయంలో అంటే పితృపక్షాల సమయంలో మనం కాకులకు ఆహారం ఎందుకు పెడతాము?

మన పూర్వీకులు కాకులుగా మారారా? అయితే ఇంతటి అల్ప పక్షిగా ఎందుకు మారారు? ఏదైనా పెద్ద స్థాయిలో ఉన్న పక్షిగా ఎందుకు మారలేదు?'అని భక్తుడొకరు పరమాచార్య స్వామివారిని అడిగాడు. స్వామివారు ఒకసారి చిరునవ్వి, 'తమిళంలో మనం కాకిని 'కాకా' అని పిలుస్తాము. ఇక ఏదైనా ప్రాణిని మనం అవి చేసే శబ్దాలతో పిలుస్తామా? పిల్లిని 'మ్యావ్' అని, చిలుకలు కికి అంటాయి కాబట్టి వాటిని 'కికి' అని పిలుస్తామా? లేదు! కాకిని దాని అరుపుతో పిలుస్తాము. అదే దాని ప్రత్యేకత. క అంటే కాపాత్తు (కాపాడు), రక్షించు అని అర్థం. కనుక నువ్వు కాకికి ఆహారం పెట్టి 'కా కా' అని పిలిస్తే, కాపాడు అని పితృదేవతలని అడిగినట్టు!విరివిగా ఉంటాయి, ఏది పడితే అది తింటాయి కాబట్టి కాకిని నువ్వు అల్పపక్షి అంటున్నావు. కాకి ఎంత గొప్పదో ఇప్పుడు చెబుతాను విను. అది బ్రహ్మముహూర్తంలో లేస్తుంది. కా కా అని అరచి నిన్ను నిద్రలేపుతుంది. ఒక్కోసారి కోళ్ళు సరిగ్గా సమయానికి లేవవు. కాని కాకి సరైన సమయానికి లేస్తుంది. అది కాకా అని అరుస్తూ నీ జపానికి సరైన సమయమైన బ్రహ్మముహూర్తంలో నిన్ను నిద్రలేపుతుంది.అది పూజకు సరైన నిర్దేశం. అంతేకాక, దానికి ఆహారం దొరికితే ఇతర కాకులను పిలుస్తుంది. ఆహారాన్ని పంచుకుని తినండి అని మనకు తెలిపే వేరే ప్రాణుల్లో కనపడని ఒక ప్రత్యేకక లక్షణం కలిగినది. మరలా సాయంత్రం నిద్రకు ఉపక్రమించే ముందు, మరలా కాకా అని అంటుంది. ఆ రోజు జరిగిన అన్ని విషయాలకు భగవంతునికి కృతజ్ఞతగా. అలాగే, కాకులు సూర్యాస్తమయం తరువాత ఏమీ తినవు. ఇది శాస్త్రములు చెప్పిన ఉత్తమమైన విషయం కూడా. ఇది ఎంతమంది పాటిస్తున్నారు?కనుక నాకు తెలిసి కాకి అల్ప ప్రాణి కాదు. అది మనకు ఎంతో నేర్పుతుంది. అందుకే పితృ దేవతలు కాకి రూపంలో వస్తారు. మరొక్క విషయం.. కేవలం మహాలయం లోనే కాదు, ప్రతిరోజూ కాకికి ఆహారం పెట్టు. కాకి మనకు అద్వైతాన్ని కూడా నేర్పుతుంది.నువ్వు పెట్టిన ఆహారాన్ని చూడగానే కాకి ఎంతో సంతోషపడి ఆ ఆహారాన్ని స్వీకరిస్తుంది. అది తినడం చూడడం వల్ల నువ్వు కూడా ఆనందాన్ని పొందుతావు. కనుక ఇరువురు ఆనందంగా ఉంటారు. ఇద్దరూ భగవత్ స్వరూపులే! అని తెలిపారు.

(ఆధ్యాత్మిక చింతన )



# హరిత భారతం - మనందరి ఉమ్మడి బాధ్యత

**2070 నాటికి మనదేశం నికర శూన్య ఉద్గారాల లక్ష్యాన్ని(Net Zero_ సాధించడం అనేది ఒక పెద్ద సవాలుతో కూడుకున్నది. ఈ లక్ష్యం కేవలం భారీ సౌర విద్యుత్ ప్రాజెక్టులనో, కర్మాగారాల నియమాలనో మార్చడం ద్వారా మాత్రమే నెరవేరదు. దీని మూలాలు మన దైనందిన జీవితంలోని చిన్న చిన్న నిర్ణయాలపై ఆధారపడతాయి అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఉదాహరణకు ఒక సామాన్యుడు కొనే సబ్బు నుండి ప్రభుత్వం నిర్మించే బ్రహ్మాండమైన ప్రాజెక్టుల వరకు, ప్రతి కొనుగోలు మన పర్యావరణ భవిష్యత్తును ప్రభావితం చేస్తుంది. ఈ కొనుగోళ్ల శక్తిని, దాని ప్రభావాన్ని, మనందరి పాత్రను లోతుగా విశ్లేషించడం అవసరం. మన దేశ ఆర్థిక, పర్యావరణ వ్యవస్థలు సామాన్య పౌరులు, ప్రైవేటు సంస్థలు, ప్రభుత్వం అనే మూడు ప్రధాన వర్గాల కొనుగోళ్లపై ఆధారపడి ఉన్నాయి.**




ఒక వ్యక్తిగా మన ప్రభావం చాలా చిన్నదని అనిపించవచ్చు. కానీ 140 కోట్ల మంది ప్రజల అలవాట్లు కలిస్తే అది ఒక మహాశక్తిగా మారుతుంది. మనం వాడే ఎలక్ట్రానిక్ వస్తువుల నుంచి వచ్చే ఎలక్ట్రానిక్ వ్యర్థాలు, ఫాస్ట్ ఫ్యాషన్ పరిశ్రమ వల్ల కలిగే నీటి కాలుష్యం వరకు మన ఎంపికలు పరోక్షంగా పర్యావరణంపై భారం మోపుతాయి. మనదేశ మొత్తం శక్తి వినియోగంలో గృహాల వాటానే దాదాపు 25% నుండి 30% వరకు ఉంటుంది. మనం కొనే ఆహారం కూడా ముఖ్యమే. కొన్ని పంటలకు అధిక నీరు అవసరం, మరికొన్ని ఆహార పదార్థాలు వేల కిలోమీటర్ల దూరం నుండి రవాణా చేయబడతాయి. ఈ ప్రక్రియలన్నీ కర్బన ఉద్గారాలకు కారణమవుతాయి. అదే విధంగా దేశ పారిశ్రామిక, వాణిజ్య రంగాల ఉద్గారాల వాటా దాదాపు 40% పైనే ఉన్నాయి. ఒక కార్ల తయారీ కంపెనీ తీసుకునే నిర్ణయం స్టీల్, ప్లాస్టిక్, గాజు, రబ్బరు, ఎలక్ట్రానిక్స్ వంటి ఎన్నో రంగాలను ప్రభావితం చేస్తుంది. కంపెనీలు తమ కార్యాలయాల కోసం కొనే ఫర్నిచర్, కంప్యూటర్ల నుండి ఫ్యాక్టరీల కోసం కొనే ముడి సరుకుల వరకు, ప్రతి కొనుగోలు ఒక పెద్ద సరఫరా గొలుసును నడిపిస్తుంది. ఆ గొలుసు 'హరితంగా' ఉంటే, దాని సానుకూల ప్రభావం వేలాది చిన్న, మధ్య తరహా పరిశ్రమలపై పడుతుంది. ఈ మూడింటిలో అత్యంత శక్తివంతమైన, అతిపెద్ద కొనుగోలుదారు ప్రభుత్వమే. రోడ్లు, రైల్వేలు, ఓడరేవులు, విమానాశ్రయాలు వంటి మౌలిక సదుపాయాల నుండి రక్షణ పరికరాలు, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం కోసం ధాన్యం సేకరణ వరకు ప్రభుత్వం ఏటా చేసే ఖర్చు మన జీడీపీలో 22%, అంటే సుమారు ₹72 లక్షల కోట్లు. ఈ కొనుగోళ్ల కారణంగా ఏటా దాదాపు 59 కోట్ల టన్నుల కార్బన్ డయాక్సైడ్‌కు సమానమైన ఉద్గారాలు వెలువడుతున్నాయని అంచనా. ప్రభుత్వం తన కొనుగోలు విధానంలో 'హరిత ప్రమాణాలను' చేరిస్తే, అది మొత్తం మార్కెట్‌కే ఒక బలమైన సందేశం పంపుతుంది.

సుస్థిరత దిశగా ప్రస్తుత అడుగులు: ప్రస్తుతం ప్రజలలో అవగాహన పెరుగుతోంది. సేంద్రీయ ఉత్పత్తులు, రైతుల బజార్లు, పాత వస్తువులను అమ్మే పొదుపు దుకాణాలు, ఎలక్ట్రిక్ వాహనాల వాడకం వంటివి నెమ్మదిగా ప్రాచుర్యం పొందుతున్నాయి. ప్రైవేట్ సంస్థల విషయానికొస్తే, టాటా, ఇన్ఫోసిస్, విప్రో వంటి అనేక భారతీయ కంపెనీలు పర్యావరణ, సామాజిక, పాలనా ప్రమాణాలను పాటిస్తూ, కార్బన్ తటస్థ లక్ష్యాలను నిర్దేశించుకుంటున్నాయి. తమ కార్యాలయాలను హరిత భవనాలుగా మారుస్తున్నాయి. ఇక ప్రభుత్వం కూడా సాధారణ ఆర్థిక నిబంధనలు 2017లో కొన్ని పర్యావరణ నిబంధనలను చేర్చింది. ఇటీవల విడుదల చేసిన వస్తువులు, సేవల సేకరణ మాన్యువల్ 2024లో సుస్థిరతకు ప్రాధాన్యతనిచ్చింది. అయితే ఇవి ఇంకా పూర్తిస్థాయిలో, దేశవ్యాప్తంగా అమలు కావడం లేదు.

యువత భూమిక : ఈ మొత్తం మార్పు ప్రక్రియలో అత్యంత కీలకమైన పాత్ర యువతదే. వారు ఈ హరిత విప్లవానికి చోదక శక్తిగా వ్యవహరిస్తారు. కాబట్టి యువత తాము వాడే బ్రాండ్ల పట్ల చాలా స్పృహతో ఉండాలి. పర్యావరణానికి హాని కలిగించే కంపెనీలను తిరస్కరించి, సుస్థిరమైన ఉత్పత్తులను అందించే వాటిని యువత ఆదరించాలి. పర్యావరణ సమస్యలకు సాంకేతిక పరిష్కారాలు కనుగొనడానికి హరిత హ్యాకథాన్‌లు నిర్వహించడం, వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్ ప్రత్యామ్నాయాలు వంటి రంగాలలో కొత్త స్టార్టప్‌లు ప్రారంభించడం ద్వారా యువత ఉద్యోగ కల్పన చేయడమే కాక, పర్యావరణానికి మేలు చేయగలరు.

కలిసికట్టుగా చేయాల్సిన మార్పులు: దేశవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ శాఖలు పాటించేలా ఒక బలమైన, స్పష్టమైన 'హరిత కొనుగోలు' చట్టం తీసుకురావడం ప్రభుత్వ తక్షణ కర్తవ్యం. అలాగే ప్రభుత్వం కొనుగోలు అధికారులకు పర్యావరణ ప్రమాణాలపై శిక్షణ ఇవ్వాలి. ఒక ఉత్పత్తి జీవితకాల వ్యయాన్ని ఎలా అంచనా వేయాలి, పోటీకి ఆటంకం కలగకుండా 'హరిత టెండర్లను' ఎలా రూపొందించాలో నేర్పించాలి. దీనికి 'మిషన్ కర్మయోగి' వంటి వేదికలను వాడుకోవాలి. ఏది 'హరిత' ఉత్పత్తి, ఏది కాదు అని స్పష్టంగా నిర్వచించే ఒక జాతీయ ప్రమాణాల వ్యవస్థను ఏర్పాటు చేయాలి. ఇది గందరగోళాన్ని నివారిస్తుంది. హరిత ఉత్పత్తులను తయారుచేసే చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఆర్థికంగా అండగా నిలవడం, ఉత్పత్తి అనుసంధాన ప్రోత్సాహకాల వంటి పథకాలలో వారికి ప్రాధాన్యత ఇవ్వడం కూడా అవసరం. ఇక ప్రైవేట్ సంస్థలు సుస్థిరతను కేవలం ఒక వార్షిక నివేదిక అంశంగా కాకుండా, కంపెనీ ప్రధాన వ్యాపార వ్యూహంలో భాగం చేయాలి. తమ ఉత్పత్తుల పర్యావరణ ప్రభావం గురించి వినియోగదారులకు పారదర్శకంగా తెలియజేయాలి. తమ సరఫరా గొలుసు మొత్తాన్ని హరిత ధృవీకరణ చేయించాలి. సామాన్యులు కూడా జీవనశైలిలో మార్పులు చేసుకోవాలి. అవసరం లేని వస్తువులను కొనకపోవడం, విద్యుత్‌ను పొదుపు చేయడం, నీటిని వృథా చేయకపోవడం వంటివి అలవాటు చేసుకోవాలి. మన వార్డులో, గ్రామంలో చెత్త నిర్వహణ, ప్రజా రవాణా, పచ్చదనం వంటి అంశాలపై స్థానిక ప్రభుత్వాలను నిలదీసి లక్ష్య చేరువలో భాగస్వాములు కావాలి.

అందరి సహకారం అవసరం: భారతదేశ 'నికర శూన్య ఉద్గారాల' లక్ష్యం అనేది ఎక్కడినుంచో ఏవరో వచ్చి చేసేది కాదు. అది మన వంటగదిలో మొదలై, మన కార్యాలయం గుండా ప్రయాణించి, ప్రభుత్వ విధానాలలో ప్రతిఫలించాలి. ఈ మహా యజ్ఞంలో ప్రభుత్వం తన కొనుగోలు శక్తితో మార్గాన్ని నిర్దేశిస్తే, ప్రైవేట్ రంగం తన ఆవిష్కరణలతో వేగాన్ని అందించాలి. వీటన్నింటికీ అసలైన చోదక శక్తిగా, మనస్సాక్షిగా నిలవాల్సింది యువతరమే. ప్రతి కొనుగోలు ఒక బాధ్యతగా భావించినప్పుడే మనమందరం కలిసి ఆ హరిత భవిష్యత్తును నిర్మించగలం.

ధర్మాన రవితేజ,
EPTRI - Youth Ambassador &
Climate Activist
ఫోన్: 7093705620



# నిర్మల్ విద్యా ఆశయంపై రాజకీయ నీడ!

నిర్మల్ జిల్లా కేంద్రంలో శ్రీ జ్ఞాన సరస్వతి యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ వాట్సాప్ , మీడియాలో,సోషల్ మీడియాలో ప్రచారం ఉవ్వెత్తున లేచాయి. ఊహల కందని ఉవ్వెత్తున సాగిన ఈ ఉద్యమం, ఇప్పుడు నిశ్శబ్దంగా మారడం వెనుక అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి హయాంలో నిర్మల్‌కు మంజూరైన మినీ యూనివర్సిటీ, ఆయన మరణం తర్వాత మరుగున పడింది. తెలంగాణ రాష్ట్రం వచ్చాక, ఈ యూనివర్సిటీని ఆదిలాబాద్‌కు తరలించే ప్రయత్నం జోగు రామన్న చేశాడని, దానిని అడ్డుకునేందుకు నిర్మల్ మేధావులు, యువకులు, రాజకీయ నాయకులు కలిసి ఒక ఉద్యమాన్ని ప్రారంభించారు.




కమిటీ ఏర్పడి 45 రోజులు అవుతున్నా, ఇంతవరకు ఉద్యమం మళ్లీ మొదలుకాకపోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీని వెనుక ఏదైనా రాజకీయ శక్తి అడ్డుపడుతుందా అనే ప్రశ్న ఇప్పుడు ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. యూనివర్సిటీ కోసం పదేపదే వ్యాసాలు రాసి, యువతను మేల్కొలిపినప్పటికీ, కమిటీలోని మేధావులు, యువకులు, విద్యావంతులు కూడా ఇప్పుడు నిశ్శబ్దంగా ఉండటం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. స్థానిక కన్వీనర్‌తో పాటు కో-కన్వీనర్లు కూడా మౌనం వహించడం వెనుక ఉన్న కారణం ఏమిటని అందరూ ప్రశ్నిస్తున్నారు.

★భూముల కబ్జా ఆరోపణలు★

సరస్వతి యూనివర్సిటీ, పీజీ కళాశాలకు కేటాయించిన భూములను కొందరు కబ్జా చేసి ఇళ్ల నిర్మాణం చేపట్టారనేది నిజం. యూనివర్సిటీ ఉద్యమం మళ్లీ మొదలైతే, కబ్జా చేసిన భూములకు ఎసరు వస్తుందనే భయం నాయకుల్లో పుట్టిందని ప్రజలు అనుకుంటున్నారు. ఈ అక్రమించిన భూములను కాపాడుకోవడానికే ఉద్యమ నాయకత్వాన్ని బ్లాక్‌మెయిల్ చేశారా, లేక కావాలనే యూనివర్సిటీని అడ్డుకున్నారా అనేదే ఇప్పుడు ప్రధాన చర్చ.

★నాయకుల మౌనం వెనుక మర్మమెంటి ఏంటి?★

యూనివర్సిటీ సాధన కోసమే పనిచేస్తున్నట్టు ప్రకటించుకున్న కొంతమంది విద్యావంతులు ఇప్పుడు నోరు విప్పకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వారికి ఏదైనా రాజకీయ పార్టీ నుంచి బెదిరింపులు వచ్చాయా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొని ఉద్యమ నాయకుడిగా పేరుపొందిన టీఎన్‌జీవో మాజీ ప్రెసిడెంట్ ఎం.సి. లింగన్నకు యూనివర్సిటీ ఉద్యమ కమిటీ కన్వీనర్‌గా ఎన్నిక కావడం, ఆ తర్వాత ఆయన కూడా ఈ విషయంపై ఎలాంటి ప్రకటనలు చేయకపోవడం పలు విమర్శలకు దారితీస్తోంది. కమిటీని సమావేశ పరచకపోవడం, కలెక్టర్‌కు, మంత్రులకు వినతిపత్రం అందజేయకపోవడం చూస్తుంటే, ఉద్యమ కమిటీ నిద్రపోతుందా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.

★అభివృద్ధిపై పెరుగుతున్న ఆందోళనలు★

ఈ మౌనం కేవలం యూనివర్సిటీ ఏర్పాటుకే కాకుండా, జిల్లా విద్యా రంగ అభివృద్ధిపై తీవ్ర ప్రభావం చూపుతుందని విద్యావేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చదువుల తల్లి సరస్వతి కొలువున్న నిర్మల్ జిల్లా, ఉన్నత విద్యలో వెనుకబడిపోవడం దారుణమని, ఇది స్థానిక యువత భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని వారు అంటున్నారు. గతంలో ఈ జిల్లా అభివృద్ధికి కృషి చేసిన రాజకీయ నాయకుల స్ఫూర్తిని ఇప్పుడున్న నాయకులు మరిచిపోయారని, స్వార్థ ప్రయోజనాల కోసమే ప్రజల ఆకాంక్షలను పక్కన పెట్టారని ఆరోపిస్తున్నారు. యూనివర్సిటీ వస్తే ఉద్యోగ అవకాశాలు, ఆర్థిక అభివృద్ధి, పరిశోధనలకు కొత్త మార్గాలు తెరుచుకుంటాయని యువత భావించింది, కానీ ఈ నిశ్శబ్దం వారి ఆశలపై నీళ్లు చల్లింది.

నిర్మల్ జిల్లాలో యూనివర్సిటీ సాధన కోసం రాజకీయాలకు అతీతంగా పోరాడాలని మేధావులు పిలుపునిచ్చినప్పటికీ, ఆ మాటలు కేవలం నీటి మూటలయ్యాయా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కొంతమంది రాజకీయ నాయకులకు నిజంగా యూనివర్సిటీ కావాలని ఉందా, లేదా వారే అడ్డుకుంటున్నారా అనే ప్రశ్న ఇప్పుడు ప్రధానంగా మిగిలింది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆదివాసీలు, గిరిజనులు, బహుజనులు ఉన్నత చదువులకు దూరం అవుతున్నారని గుర్తించి, యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ వచ్చింది. అయితే, ఈ వర్గాల వారు ఉన్నత చదువులు చదివి, ఆర్థికంగా, రాజకీయంగా ఎక్కడ ఎదుగుతారో అనే భయం కొంతమంది నాయకులకు పట్టుకుందని, అందుకే వారు యూనివర్సిటీ ఏర్పాటును అడ్డుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇది కేవలం భూముల కబ్జా వ్యవహారానికే పరిమితం కాకుండా, సమాజంలోని కొన్ని వర్గాలను విద్యకు దూరం చేసి, వారి అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నమని విద్యావంతులు అభిప్రాయపడుతున్నారు.

★భవిష్యత్తు అగమ్యగోచరం★

ఈ ఉద్యమం ఇలాగే మౌనంగా ఉంటే, యూనివర్సిటీ కోసం పోరాడి కనీసం పీజీ కళాశాలనైనా సాధించుకోవాలని ఆశపడిన యువతకు నిరాశ తప్పదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 'అడ్డుకుంటుంది ఎవరు?' అనే ప్రశ్నకు సమాధానం దొరకనంతవరకు ఈ నిశ్శబ్దం కొనసాగుతూనే ఉంటుంది. ఎం.సి. లింగన్న మౌనం వెనుక మర్మమెంటో ? యూనివర్సిటీ సాధన నాయకుడు శ్రీనివాస్ ఎటుపోయాడు? ప్రచారంలో ఉన్న వ్యక్తులే మౌనం పాటించడం వెనుక మర్మం ఏమిటి? ఆయన కృషికి గుర్తింపు రాలేదని మౌనమా ? ఈ ప్రశ్నలకు సమాధానం దొరికేంతవరకు నిర్మల్‌లో ఈ చర్చ కొనసాగుతూనే ఉంటుంది. ఇప్పటికైనా మౌనం వీడి యూనివర్సిటీ కోసం మళ్లీ ఉద్యమాన్ని ప్రారంభించాలని పలువురు కోరుతున్నారు

వెంక గారి భూమయ్య
సీనియర్ జర్నలిస్ట్
9848559863



## నేపాల్ శాంతిస్థాపనకు మద్దతు

నేపాల్ ప్రధాని సుశీలా కార్కీకు మోడీ ఫోన్

**న్యూఢిల్లీ :** నేపాల్‌లో శాంతి స్థాపనకు తమ సంపూర్ణమద్దతు ఉంటుందని ప్రధాని మోడీ ప్రకటించారు. ఈ మేరకు ప్రధాని సుశీల కార్కీకు మోడీ సందేశం పంపారు. సోషల్ మీడియాపై నిషేధం, అవినీతి వ్యతిరేక నిరసనలతో కొన్ని రోజుల క్రితం అట్టు-డికిన నేపాల్ లో పరిస్థితులు కుదుటపడ్డాయి. ఈ క్రమంలో ఆ దేశంలో శాంతి స్థాపనకు భారత్ అండగా ఉంటుందని ప్రధాని మోడీ హామీ ఇచ్చారు.తాత్కాలిక ప్రభుత్వ ప్రధానిగా ఇటీవల బాధ్యతలు తీసుకున్న మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుశీలా కార్కీ తో ఆయన ఫోన్‌లో మాట్లాడారు. ఈ సంభాషణకు సంబంధించిన విషయాలను మోడీ ఎక్స్‌లో పంచుకున్నారు. సుశీలా కార్కీతో అద్భుతమైన సంభాషణ జరిగిందని పేర్కొన్నారు. నిరసనల్లో ప్రాణాలు కోల్పోయినవారికి సంతాపం వ్యక్తం చేసినట్లు తెలిపారు. శాంతి, స్థిరత్వం పునరుద్ధరణకు ఆమె చేసే ప్రయత్నాలకు భారత మద్దతును పునరుద్ఘాటించినట్లు- మోడీ వెల్లడిరచారు. గత శుక్రవారం ఆమె ప్రధానిగా ప్రమాణస్వీకారం చేశారు. కార్కీ సిఫార్సు మేరకు దేశ అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్ పార్లమెంటు-ను రద్దు చేశారు. 2026 మార్చి 5న ఎన్నికలు నిర్వహించనున్నట్లు- ఆయన ప్రకటించారు.

## కొడుకు పెళ్లి రిసిప్షన్ రద్దు చేసుకున్న ఎమ్మెల్యే

రైతుల సంక్షేమంకోసం 2కోట్లు ఇవ్వాలని నిర్ణయం

సిఎం రేవంత్‌ను కలిసి చెక్ అందచేసిన బత్తుల లక్ష్మారెడ్డి

**హైదరాబాద్ :** మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఉదారత చాటుకున్నారు. రైతుల సంక్షేమం కోసం రెండుకోట్లు విరాళంగా ఇచ్చారు. దీనిని చెక్కు రూపంలో సిఎం రేవంత్ రెడ్డికి అందించారు. తన నియోజకవర్గంలోని రైతుల కోసం ఖర్చు చేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వానికి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి , ఆయన కుటుంబసభ్యులు విరాళం అందించారు. ఈ మేరకు సీఎం రేవంత్‌ను లక్ష్మారెడ్డి కలిసి రూ.2కోట్ల చెక్ అందజేశారు. లక్ష మంది రైతులకు ఒక్కో యూరియా బస్తా ఉచితంగా అందించాలని సీఎంను ఆయన కోరారు. ఇటీవల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కుమారుడు సాయి ప్రసన్న వివాహం జరిగింది. మిర్యాలగూడలో భారీ ఎత్తున రిసెప్షన్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే భావించారు. కానీ రిసెప్షన్‌ను రద్దు చేసుకుని ఆ డబ్బును రైతుల కోసం ఖర్చు చేసేందుకు ఆయన ముందుకు వచ్చారు. దీంతో వెంటనే సిఎంకు చెక్కును అందించారు. లక్ష్మారెడ్డి, ఆయన కుటుంబ సభ్యులను సీఎం అభినందించారు.

## వైకాపా హయాంలో
# భారీ లిక్కర్ స్కామ్

**సిట్ విచారణ జరుగుతోంది**

**త్వరలోనే వాస్తవాలు ప్రజల ముందుకు**

**పారదర్శకంగా లిక్కర్ పాలసీ అమలు**

**మండలిలో మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడి**

**అమరావతి,సెప్టెంబర్18(నినాదం):** వైకాపా ప్రభుత్వంలో భారీ మద్యం కుంభకోణం జరిగిందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. నాసిరకం మద్యం సరఫరా చేసి ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీశారన్నారు. ఇందులో వందలకోట్లు దుర్వినియోగం జరిగిందని అన్నారు. బెల్టుషాపులు, నకిలీ మద్యం అమ్మకాలపై శాసన మండలిలో చర్చ సందర్భంగా వైకాపా ఎమ్మెల్సీలు తోట త్రిమూర్తులు, శివరామిరెడ్డి అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. మద్యం విషయంలో అంతా మంచి జరిగిందని వైకాపా చెప్పడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. మద్యం కుంభకోణంపై సిట్ విచారణ జరుగుతోంది.. త్వరలో వాస్తవాలు బయటకు వస్తాయని మంత్రి అన్నారు. మద్యం దుకాణదారులు తప్పు చేస్తే జరిమానా, రెండోసారి తప్పు చేస్తే లైసెన్స్ సస్పెండ్ చేస్తున్నాం. సరఫరా పర్యవేక్షణకు పటిష్ఠ వ్యవస్థను ఏర్పాటు- చేసి అమలు చేస్తున్నాం. రాష్ట్రంలో లిక్కర్ పాలసీని చాలా పారదర్శకంగా అమలు చేస్తున్నాం. మనం అమలు చేసే పాలసీని పక్క రాష్ట్రాలు కూడా అధ్యయనం చేస్తున్నాయి. మద్యాన్ని ఆదాయ వనరుగా ప్రభుత్వం ఎప్పుడూ చూడలేదు. నాసిరకం మద్యం అమ్మినవారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటున్నాం. రాష్ట్రంలో లిక్కర్ వల్ల చనిపోయినట్లుగా ఎక్కడా కేసు నమోదు కాలేదని కొల్లు రవీంద్ర తెలిపారు.

## యూరియా కొరతపై వైసిపి వాయిదా తీర్మానం

**మండలిలో చర్చకు పట్టుబట్టిన వైకాపా సభ్యులు**

**గందరగోళం మధ్య పది నిముషాలు వాయిదా**

**అమరావతి,సెప్టెంబర్18(నినాదం):** ఏపీ శాసనమండలి సమావేశాలు ప్రారంభమైన కొద్ది సేపటికే వైసీపీ సభ్యుల ఆందోళనతో వాయిదా పడింది. సభ మొదలవగానే యూరియా కొరత, గిట్టుబాటు- ధరలపై వైసీపీ వాయిదా తీర్మానం ఇచ్చింది. అయితే వైసీపీ వాయిదా తీర్మానాన్ని చైర్మన్ తిరస్కరించారు. దీంతో వైసీపీ సభ్యులు సభలో నినాదాలు చేశారు. అయితే యూరియా, గిట్టు-బాటు- ధరలపై సమయం కేటాయించాలని మంత్రి అచ్చెన్నాయుడు కోరారు. చర్చకు తము రెడీ అంటూ సమాధానం ఇచ్చారు. ఎవరి ప్రభుత్వంలో ఏం చేశారు అనేది చర్చలో తేలుద్దామంటూ మంత్రి సవాల్ విసిరారు. యూరియా, పంటలకు గిట్టు-బాటు- ధరలపై బీఏసీ సమావేశంలో సమయం కేటాయిస్తే ఎన్ని గంటలు అయినా చర్చ చేయడానికి ప్రభుత్వం సిద్ధం అని అచ్చెన్న స్పష్టం చేశారు. అయితే మంత్రి సమాధానం చెప్పినప్పటికీ వైసీపీ ఎమ్మెల్సీలు నినాదాలు చేస్తూ చైర్మన్ పోడియం వద్ద ఆందోళనకు దిగారు. యూరియా కొరత సిగ్గు సిగ్గు అంటూ నినాదాలు చేశారు. పంటలకు గిట్టు-బాటు- ధరలు లేవంటూ సిగ్గు సిగ్గు చైర్మన్ పోడియం దగ్గర నినాదాలు చేస్తూ ఆందోళనకు దిగారు వైసీపీ సభ్యులు. అయితే వైసీపీ ఎమ్మెల్సీలకు టీ-డీపీ ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ స్ట్రాం÷-రగ్ కౌంటర్ ఇచ్చారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వసతులు కల్పించక పోవడం సిగ్గు సిగ్గు అంటూ ప్రశ్న అడుగుతూ వ్యాఖ్యానించారు ఎమ్మెల్యే. కాగా.. బీఏసీ సమావేశంలో సమయం కేటాయిస్తే చర్చించేందుకు తాము సిద్ధం అని మంత్రి చెబుతున్నారని వైసీపీ ఎమ్మెల్సీలకు నచ్చచెప్పేందుకు చైర్మన్ ప్రయత్నించారు. అయినా వైసీపీ సభ్యులు నినాదాలు ఆపని పరిస్థితి. మరోవైపు సభలో వైసీపీ సభ్యుల నినాదాలకు పోటీగా టీడీపీ సభ్యులు కూడా నినాదాలు చేశారు. రైతు ద్రోహి జగన్ అంటూ కావలి గ్రీష్మ నినాదాలు చేశారు. ఈ క్రమంలో సభలో పరిస్థితి గందరగోళంగా మారడంతో మండలి చైర్మన్ సభను పది నిమిషాల పాటు వాయిదా వేశారు.

## ప్రతిపక్షహోదా కాదు..సభకు వచ్చి మాట్లాడు

**సభకు రాకుండా హోదా కావానడం సిగ్గుచేటు**

**ఇలాంటి వారి గూబ పగులగొట్టాలన్న అచ్చన్న**

**అమరావతి,సెప్టెంబర్18(నినాదం):** మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి అచ్చెన్నాయుడు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. జగన్ ప్రతిపక్ష హోదా అడగడం పట్ల మండిపడ్డారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ... ప్రతిపక్ష హోదా అడుగుతున్న జగన్ చెంప పగలగొట్టాలంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. 11 సీట్లు- వచ్చిన పార్టీ నేతలు ప్రతిపక్ష హోదా అడుగుతుంటే గూబ పగలగొట్టాలి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓడిపోయిన నాయకుడు అసెంబ్లీలోకి వచ్చి కూర్చుంటే ఎంత తప్పో ... జగన్ ప్రతిపక్ష హోదా అడగటం కూడా అంతే తప్పు అని అన్నారు. వైసీపీ ఎమ్మెల్యేల అనర్హత వేటుపై అసెంబ్లీలో చర్చించి స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని.. అది స్పీకర్ పరిధిలోని అంశమని వెల్లడించారు. జగన్ ప్రతిపక్ష హోదా అడగటం మానేసి అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై చర్చించాలి అంటూ అచ్చెన్నాయుడు హితవుపలికారు. వైసీపీ నేతలపై శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన జగన్, వైసీపీ నేతలు బావిలో దూకాలంటూ మండిపడ్డారు. పోలవరం కట్టనందుకు జగన్ బావిలో దూకాలన్నారు. శాసనమండలిలో వైసీపీ ఎమ్మెల్సీలు పిచ్చి పిచ్చి ప్రశ్నలు అడిగి సమాధానం వినకుండా సభ నుంచి పారిపోతున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. వార్డు మెంబర్గా కూడా గెలవని సజ్జల కూటమిపై విమర్శలు చేస్తున్నారన్నారు. వైసీపీ నేతలు బయట ఉండి పిచ్చిపిచ్చి విమర్శలు చేస్తే సహించమని.. సభకు వచ్చి మాట్లాడాలని అనూరాధ హితవు పలికారు.

## ప్రతిపక్ష హోదా కోసం పట్టుబట్టమేంటి

**ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక అసెంబ్లీకి రావాల్సిందే**

**గెజగన్, కెసిఆర్ల తీరుపై మండిపడ్డ నారాయణ**

**విజయవాడ,సెప్టెంబర్18(నినాదం):** తెలుగు రాష్ట్రాల్లో మాజీ ముఖ్యమంత్రులు అసెంబ్లీకి రాకపోవడంతో సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయినప్పటి నుంచి ఇరు రాష్ట్రాల మాజీ సీఎంలు అసెంబ్లీకి ముఖం చూపించిన దాఖలాలే లేవని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎమ్మెల్యేలుగా గెలిచిన.. ప్రజా సమస్యల తరఫున వారు మాట్లాడక పోవడంతో.. నియోజకవర్గ ప్రజల్లో నుంచి అసంతృప్తి వ్యక్తం అవుతుంది. అయితే.. ఏపీలో మాజీ సీఎం జగన్ తనకు ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీలో అడుగు పెడతానంటూ.. భీష్మించుకుని కూర్చున్న సంగతి తెలిసిందే. రాజ్యాంగంలో ప్రతిపక్ష హోదాకు ఉన్న నియమ నిబంధనల ప్రకారం జగన్కు ప్రతిపక్ష హోదా ఇచ్చేది లేదని కూటమి ప్రభుత్వం ఇప్పటికే పలుమార్లు స్పష్టం చేసింది. మరోవైపు తెలంగాణలో మాజీ సీఎం కేసీఆర్ తన అనారోగ్య సమస్యల వల్ల అసెంబ్లీ సమావేశాలకు రాలేకపోతున్నానని.. కాలం గడుపుతున్నారు. ఈ నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల మాజీ సీఎంలపై సీపీఐ నేత నారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో పోటీ- చేసి ఎమ్మెల్యేలుగా గెలిచిన మాజీ సీఎం జగన్ రెడ్డి, తెలంగాణ మాజీ సీఎం చంద్రశేఖర్ రావులు అసెంబ్లీకి రావాలని ఆయన డిమాండ్ చేశారు. అసెంబ్లీకి రాకపోవడం అంటే.. మీకు ఓటు- వేసిన ప్రజానీకాన్ని మోసం చేయటడమే అని మండిపడ్డారు. ప్రతిపక్ష హోదా ఇవ్వలంటే కొన్ని లెక్కలు వుంటాయని.. అవేవి తెలియకుండా జగన్ మాట్లాడుతున్నారని విమర్శించారు. ఎన్నికల్లో గెలిచి అధికారం వస్తే అసెంబ్లీకి వస్తారు.. లేకపోతే ముఖం చాటేస్తారా అని నిలదీశారు. అధికారం ఉన్నా లేకపోయినా అసెంబ్లీకి రావాలని ఆయన డిమాండ్ చేశారు.

**BEFORE SRI. D.CHIRANJEEVI BABU Dist.Judge (Retd) THE ARBITRATOR CONSTITUTED BY DHARAYATHI ARBITRATION, MEDIATION & CONCILIATION CENTRE(DAMC) AT: HYDERABAD**
**ARBITRATION CASE No. 9338 / 2025**
**Between:**
**M/s.Shriram Finance Ltd., Bhongir Rep.by its Branch Manager cum Authorized Signatory** ... Claimant
**Rajesh Kumar Bandanadam** H.No: 8-64.Narsaigudem, Arrur, Arroor, Nalgonda
**Ajay Kumar Kata** H.No: 7-38.Narsaigudem, Arror, Arroor, Nalgonda ... Respondents

**NOTICE**

Take notice that the Claimant M/s.Shriram Finance Ltd., **Bhongir** Rep.by its Branch Manager cum Authorized Signatory filed Arbitration Case No. **9338 / 2025** against you. And the Learned Arbitrator is pleased to issue the notice and post the above said Arbitration Case on **09.10.2025** for your appearance before the Arbitration Tribunal at **DHARAYATHI AM & C CENTER (DAMC) Flat No. 23, 2nd floor, Rahul Towers, Adjacent Narayanaguda Metro Station, Narayanaguda, Hyderabad - 500 029** in person or by a counsel at **11:00 Am to 02:00 Pm**., failing which the said Arbitration Case will be heard and determined in your absence.

**(By Order of the Arbitration Tribunal) M/s. DHARAYATHI AM&C CENTER(DAMC)**

**BEFORE SRI. D.CHIRANJEEVI BABU Dist.Judge (Retd) THE ARBITRATOR CONSTITUTED BY DHARAYATHI ARBITRATION, MEDIATION & CONCILIATION CENTRE(DAMC) AT: HYDERABAD**
**ARBITRATION CASE No. 9339 / 2025**
**Between:**
**M/s.Shriram Finance Ltd., Bhongir Rep.by its Branch Manager cum Authorized Signatory** ... Claimant
**Venkatesham Shamala H.No: 2-71, Sc Colony Pahilwanpur, Valigonda, Nalgonda**
**Suresh Syamala H.No: .6-62/1 Sirivenikunta, Sirivenikunta Bollepalle, Bhongir, Nalgonda** ... Respondents

**NOTICE**

Take notice that the Claimant M/s.Shriram Finance Ltd., **Bhongir** Rep.by its Branch Manager cum Authorized Signatory filed Arbitration Case No. **9339 / 2025** against you. And the Learned Arbitrator is pleased to issue the notice and post the above said Arbitration Case on **09.10.2025** for your appearance before the Arbitration Tribunal at **DHARAYATHI AM & C CENTER (DAMC) Flat No. 23, 2nd floor, Rahul Towers, Adjacent Narayanaguda Metro Station, Narayanaguda, Hyderabad - 500 029** in person or by a counsel at **11:00 Am to 02:00 Pm**., failing which the said Arbitration Case will be heard and determined in your absence.

**(By Order of the Arbitration Tribunal) M/s. DHARAYATHI AM&C CENTER(DAMC)**

**BEFORE SRI. D.CHIRANJEEVI BABU Dist.Judge (Retd) THE ARBITRATOR CONSTITUTED BY DHARAYATHI ARBITRATION, MEDIATION & CONCILIATION CENTRE(DAMC) AT: HYDERABAD**
**ARBITRATION CASE No. 9319 / 2025**
**Between:**
**M/s.Shriram Finance Ltd., Bhongir Rep.by its Branch Manager cum Authorized Signatory** ... Claimant
**Sridevi B H.No: 16-11-20/4/1042, Saleem Nagar, Malakpet Colony, Hyderabad**
**Shivanath Jangam H.No: 2-3-150, , Shanti Nagar Uppal, Boduppal, Hyderabad** ... Respondents

**NOTICE**

Take notice that the Claimant M/s.Shriram Finance Ltd., **Bhongir** Rep.by its Branch Manager cum Authorized Signatory filed Arbitration Case No. **9319 / 2025** against you. And the Learned Arbitrator is pleased to issue the notice and post the above said Arbitration Case on **09.10.2025** for your appearance before the Arbitration Tribunal at **DHARAYATHI AM & C CENTER (DAMC) Flat No. 23, 2nd floor, Rahul Towers, Adjacent Narayanaguda Metro Station, Narayanaguda, Hyderabad - 500 029** in person or by a counsel at **11:00 Am to 02:00 Pm**., failing which the said Arbitration Case will be heard and determined in your absence.

**(By Order of the Arbitration Tribunal) M/s. DHARAYATHI AM&C CENTER(DAMC)**

**BEFORE SRI. D.CHIRANJEEVI BABU Dist.Judge (Retd) THE ARBITRATOR CONSTITUTED BY DHARAYATHI ARBITRATION, MEDIATION & CONCILIATION CENTRE(DAMC) AT: HYDERABAD**
**ARBITRATION CASE No. 9324 / 2025**
**Between:**
**M/s.Shriram Finance Ltd., Bhongir Rep.by its Branch Manager cum Authorized Signatory** ... Claimant
**Sachin Biradar H.No: .3-16-105/17, Venkatareddy Nagar Ramanthapur, Amberpet, Hyderabad**
**Shivaji Biradar H.No: .16-108/4/128, Kamakshipuram Ramanthapur, Amberpet, Hyderabad** ... Respondents

**NOTICE**

Take notice that the Claimant M/s.Shriram Finance Ltd., **Bhongir** Rep.by its Branch Manager cum Authorized Signatory filed Arbitration Case No. **9324 / 2025** against you. And the Learned Arbitrator is pleased to issue the notice and post the above said Arbitration Case on **09.10.2025** for your appearance before the Arbitration Tribunal at **DHARAYATHI AM & C CENTER (DAMC) Flat No. 23, 2nd floor, Rahul Towers, Adjacent Narayanaguda Metro Station, Narayanaguda, Hyderabad - 500 029** in person or by a counsel at **11:00 Am to 02:00 Pm**., failing which the said Arbitration Case will be heard and determined in your absence.

**(By Order of the Arbitration Tribunal) M/s. DHARAYATHI AM&C CENTER(DAMC)**

**BEFORE SRI. D.CHIRANJEEVI BABU Dist.Judge (Retd) THE ARBITRATOR CONSTITUTED BY DHARAYATHI ARBITRATION, MEDIATION & CONCILIATION CENTRE(DAMC) AT: HYDERABAD**
**ARBITRATION CASE No. 9326 / 2025**
**Between:**
**M/s.Shriram Finance Ltd., Bhongir Rep.by its Branch Manager cum Authorized Signatory** ... Claimant
**Naresh Borra H.No: 1-1-16/640, Urban Colony, Bhongir, Nalgonda**
**Anitha B H.No: .1-1-16/640, Urban Colony, Bhongir, Nalgonda** ... Respondents

**NOTICE**

Take notice that the Claimant M/s.Shriram Finance Ltd., **Bhongir** Rep.by its Branch Manager cum Authorized Signatory filed Arbitration Case No. **9326 / 2025** against you. And the Learned Arbitrator is pleased to issue the notice and post the above said Arbitration Case on **09.10.2025** for your appearance before the Arbitration Tribunal at **DHARAYATHI AM & C CENTER (DAMC) Flat No. 23, 2nd floor, Rahul Towers, Adjacent Narayanaguda Metro Station, Narayanaguda, Hyderabad - 500 029** in person or by a counsel at **11:00 Am to 02:00 Pm**., failing which the said Arbitration Case will be heard and determined in your absence.

**(By Order of the Arbitration Tribunal) M/s. DHARAYATHI AM&C CENTER(DAMC)**

**BEFORE SRI. D.CHIRANJEEVI BABU Dist.Judge (Retd) THE ARBITRATOR CONSTITUTED BY DHARAYATHI ARBITRATION, MEDIATION & CONCILIATION CENTRE(DAMC) AT: HYDERABAD**
**ARBITRATION CASE No. 9327 / 2025**
**Between:**
**M/s.Shriram Finance Ltd., Bhongir Rep.by its Branch Manager cum Authorized Signatory** ... Claimant
**Bhanu Prakash Chikka H.No: 1-1-66/246, Urban Colony, Bhongir, Nalgonda**
**Anil Kumar Chikka H.No: 1-1-66/246, Urban Colony, Bhongir, Nalgonda** ... Respondents

**NOTICE**

Take notice that the Claimant M/s.Shriram Finance Ltd., **Bhongir** Rep.by its Branch Manager cum Authorized Signatory filed Arbitration Case No. **9327 / 2025** against you. And the Learned Arbitrator is pleased to issue the notice and post the above said Arbitration Case on **09.10.2025** for your appearance before the Arbitration Tribunal at **DHARAYATHI AM & C CENTER (DAMC) Flat No. 23, 2nd floor, Rahul Towers, Adjacent Narayanaguda Metro Station, Narayanaguda, Hyderabad - 500 029** in person or by a counsel at **11:00 Am to 02:00 Pm**., failing which the said Arbitration Case will be heard and determined in your absence.

**(By Order of the Arbitration Tribunal) M/s. DHARAYATHI AM&C CENTER(DAMC)**

**BEFORE SRI. D.CHIRANJEEVI BABU Dist.Judge (Retd) THE ARBITRATOR CONSTITUTED BY DHARAYATHI ARBITRATION, MEDIATION & CONCILIATION CENTRE(DAMC) AT: HYDERABAD**
**ARBITRATION CASE No. 9321 / 2025**
**Between:**
**M/s.Shriram Finance Ltd., Bhongir Rep.by its Branch Manager cum Authorized Signatory** ... Claimant
**Janaiah Chinta H.No: .1-60, Bheemavaram Kethepalli, Bheemavaram, Nalgonda**
**Nagaraju Dorepalli H.No: .70-70/1, Sc Colony Koppolu, Koppole, Nalgonda** ... Respondents

**NOTICE**

Take notice that the Claimant M/s.Shriram Finance Ltd., **Bhongir** Rep.by its Branch Manager cum Authorized Signatory filed Arbitration Case No. **9321 / 2025** against you. And the Learned Arbitrator is pleased to issue the notice and post the above said Arbitration Case on **09.10.2025** for your appearance before the Arbitration Tribunal at **DHARAYATHI AM & C CENTER (DAMC) Flat No. 23, 2nd floor, Rahul Towers, Adjacent Narayanaguda Metro Station, Narayanaguda, Hyderabad - 500 029** in person or by a counsel at **11:00 Am to 02:00 Pm**., failing which the said Arbitration Case will be heard and determined in your absence.

**(By Order of the Arbitration Tribunal) M/s. DHARAYATHI AM&C CENTER(DAMC)**

**BEFORE SRI. D.CHIRANJEEVI BABU Dist.Judge (Retd) THE ARBITRATOR CONSTITUTED BY DHARAYATHI ARBITRATION, MEDIATION & CONCILIATION CENTRE(DAMC) AT: HYDERABAD**
**ARBITRATION CASE No. 9330 / 2025**
**Between:**
**M/s.Shriram Finance Ltd., Bhongir Rep.by its Branch Manager cum Authorized Signatory** ... Claimant
**Bixapathi Nalla H.No: 7-62, Arroor, Valigonda**
**Srikanth Amuri H.No: 7-19/2-1, Sivaji Road, Yadagirigutta, Nalgonda** ... Respondents

**NOTICE**

Take notice that the Claimant M/s.Shriram Finance Ltd., **Bhongir** Rep.by its Branch Manager cum Authorized Signatory filed Arbitration Case No. **9330 / 2025** against you. And the Learned Arbitrator is pleased to issue the notice and post the above said Arbitration Case on **09.10.2025** for your appearance before the Arbitration Tribunal at **DHARAYATHI AM & C CENTER (DAMC) Flat No. 23, 2nd floor, Rahul Towers, Adjacent Narayanaguda Metro Station, Narayanaguda, Hyderabad - 500 029** in person or by a counsel at **11:00 Am to 02:00 Pm**., failing which the said Arbitration Case will be heard and determined in your absence.

**(By Order of the Arbitration Tribunal) M/s. DHARAYATHI AM&C CENTER(DAMC)**

**BEFORE SRI. D.CHIRANJEEVI BABU Dist.Judge (Retd) THE ARBITRATOR CONSTITUTED BY DHARAYATHI ARBITRATION, MEDIATION & CONCILIATION CENTRE(DAMC) AT: HYDERABAD**
**ARBITRATION CASE No. 9331 / 2025**
**Between:**
**M/s.Shriram Finance Ltd., Bhongir Rep.by its Branch Manager cum Authorized Signatory** ... Claimant
**Irfan Qureshi Mohammd** H.No: .1-57, Vasalamarry, Turkapalli, Nalgonda
**Prakash Palugula** H.No: .1-47, Vasalamarri, Turkapalli, Nalgonda ... Respondents

**NOTICE**

Take notice that the Claimant M/s.Shriram Finance Ltd., **Bhongir** Rep.by its Branch Manager cum Authorized Signatory filed Arbitration Case No. **9331 / 2025** against you. And the Learned Arbitrator is pleased to issue the notice and post the above said Arbitration Case on **09.10.2025** for your appearance before the Arbitration Tribunal at **DHARAYATHI AM & C CENTER (DAMC) Flat No. 23, 2nd floor, Rahul Towers, Adjacent Narayanaguda Metro Station, Narayanaguda, Hyderabad - 500 029** in person or by a counsel at **11:00 Am to 02:00 Pm**., failing which the said Arbitration Case will be heard and determined in your absence.

**(By Order of the Arbitration Tribunal) M/s. DHARAYATHI AM&C CENTER(DAMC)**

**BEFORE SRI. D.CHIRANJEEVI BABU Dist.Judge (Retd) THE ARBITRATOR CONSTITUTED BY DHARAYATHI ARBITRATION, MEDIATION & CONCILIATION CENTRE(DAMC) AT: HYDERABAD**
**ARBITRATION CASE No. 9337 / 2025**
**Between:**
**M/s.Shriram Finance Ltd., Bhongir Rep.by its Branch Manager cum Authorized Signatory** ... Claimant
**Sreenivas Nagapuri** H.No: 1-4, Hanmapuram, Bhongir, Nalgonda
**Kondal Jinna** H.No: 1-56, Rustapur, , Nalgonda ... Respondents

**NOTICE**

Take notice that the Claimant M/s.Shriram Finance Ltd., **Bhongir** Rep.by its Branch Manager cum Authorized Signatory filed Arbitration Case No. **9337 / 2025** against you. And the Learned Arbitrator is pleased to issue the notice and post the above said Arbitration Case on **09.10.2025** for your appearance before the Arbitration Tribunal at **DHARAYATHI AM & C CENTER (DAMC) Flat No. 23, 2nd floor, Rahul Towers, Adjacent Narayanaguda Metro Station, Narayanaguda, Hyderabad - 500 029** in person or by a counsel at **11:00 Am to 02:00 Pm**., failing which the said Arbitration Case will be heard and determined in your absence.

**(By Order of the Arbitration Tribunal) M/s. DHARAYATHI AM&C CENTER(DAMC)**

## ప్రతిపక్ష హోదా కోసం
# పట్టుబట్టడమేంటి

**ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక అసెంబ్లీకి రావాల్సిందే**

**జగన్, కెసిఆర్ల తీరుపై మండిపడ్డ నారాయణ**

**విజయవాడ,సెప్టెంబర్18(నినాదం):** తెలుగు రాష్ట్రాల్లో మాజీ ముఖ్యమంత్రులు అసెంబ్లీకి రాకపోవడంతో సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నా యి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయినప్పటి నుంచి ఇరు రాష్ట్రాల మాజీ సీఎంలు అసెంబ్లీకి ముఖం చూపించిన దాఖలాలే లేవని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎమ్మెల్యేలు గా గెలిచిన.. ప్రజా సమస్యల తరఫున వారు మాట్లాడక పోవడంతో.. నియోజకవర్గ ప్రజల్లో నుంచి అసంతృప్తి వ్యక్తం అవుతుంది. అయితే.. ఏపీలో మాజీ సీఎం జగన్ తనకు ప్రతిపక్ష హెూదా ఇస్తేనే అసెంబ్లీలో అడుగు పెడతానంటూ.. భీష్మించుకుని కూర్చున్న సంగతి తెలిసిందే. రాజ్యాంగంలో ప్రతిపక్ష హెూదాకు ఉన్న నియమ నిబంధనల ప్రకారం జగన్కు ప్రతిపక్ష హెూదా ఇచ్చేది లేదని కూటమి ప్రభుత్వం ఇప్పటికే పలుమార్లు స్పష్టం చేసింది. మరోపైపు తెలంగాణలో మాజీ సీఎం కేసీఆర్ తన అనారోగ్య సమస్యల వల్ల అసెంబ్లీ సమావేశాలకు రాలేకపోతున్నానని.. కాలం గడుపుతున్నారు. ఈ నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల మాజీ సీఎంలపై సీపీఐ నేత నారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో పోటీ- చేసి ఎమ్మెల్యేలుగా గెలిచిన మాజీ సీఎం జగన్ రెడ్డి, తెలంగాణ మాజీ సీఎం చంద్రశేఖర్ రావులు అసెంబ్లీకి రావాలని ఆయన డిమాండ్ చేశారు. అసెంబ్లీకి రాకపోవడం అంటే.. వీరికు ఓటు- వేసిన ప్రజానీకాన్ని మోసం చేయటడమే అని మండిపడ్డారు. ప్రతిపక్ష హెూదా ఇవ్వలంటే కొన్ని లెక్కలు వుంటాయని.. అవేవి తెలియకుండా జగన్ మాట్లాడుతున్నారని విమర్శించారు. ఎన్నికల్లో గెలిచి అధికారం వస్తే అసెంబ్లీకి వస్తారు.. లేకపోతే ముఖం చాటేస్తారా అని నిలదీశారు. అధికారం ఉన్నా లేకపోయినా అసెంబ్లీకి రావాలని ఆయన డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేలుగా గెలిచి అసెంబ్లీకి రాకపోవటం అంటే.. పెళ్లి చేసుకుని కాపురానికి రాకపోవటమే అని నారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు.

# అర్హులందరికీ పెన్షన్ ఇస్తున్నాం

**11,98,501 మంది పింఛన్ సౌకర్యం**

**ఎవ్వరినీ కూడా జాబితా నుంచి తొలగించలేదు**

**మండలిలో సభ్యుల ప్రశ్నలకు**

**మంత్రి శ్రీనివాస్ సమాధానం**



**అమరావతి,సెప్టెంబర్18(నినాదం):** అర్హులయిన వారికి పింఛన్లు ఎక్కడా తొలగించలేదని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు. లబ్దిదారులు ఎవరైనా చనిపోతే వెంటనే ఆ కుటుంబంలో మరొకరికి ఇస్తున్నామని చెప్పారు. అనర్హులకు మాత్రమే నోటీసులు ఇస్తున్నామని చెప్పారు. పింఛను పథకంపై శాసన మండలిలో ప్రశ్నోత్తరాల సమయంలోపలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. రాష్ట్రంలో 50-59 ఏళ్ల మధ్య ఉన్న 11,98,501 మంది పింఛను పొందుతున్నారని చెప్పారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పేదలకు ఇచ్చే పింఛన్లను రూ.3వేల నుంచి రూ.4వేలకు ఒకేసారి పెంచామన్నారు. అనర్హులకు నోటీసులు ఇచ్చి 2 నెలల్లో రీ వెరిఫికేషన్ చేయాలని వైద్యశాఖకు సూచించామని తెలిపారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వం పింఛన్లు ఇస్తోందన్నారు. శాసనమండలి సమావేశాల్లో ప్రశ్నోత్తరాల్లో 50 ఏళ్లకు పింఛన్ పథకంపై చర్చ జరిగింది. సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమాధానం ఇచ్చారు. 50-59 వయసు మధ్య ఉన్నవారు 11,98,501 మంది పింఛన్ పొందుతున్నారని.. ప్రతి నెలా ఒకటో తేదీన పేదలకు పింఛన్లు ఇస్తున్నామని వెల్లడించారు. వృద్ధులకు ఇచ్చే పింఛన్లను 3 వేల నుంచి 4 వేలకు ఒకేసారి పెంచామని... అర్హులకు ఎక్కడా పింఛన్లు తొలగించలేదని స్పష్టం చేశారు. పెన్షన్ తీసుకునే భర్త చనిపోతే భార్యకు స్పౌజ్ పెన్షన్ అందిస్తున్నామన్నారు. పెన్షన్లను 200 నుంచి వెయ్యి రూపాయలు చేసినా, ఆ తర్వాత నాలుగు వేలు చేసినా, 15 వేల వరకు పెన్షన్ అందిస్తోన్న ఘనత ఎన్డీయే ప్రభుత్వానిదే అని మంత్రి చెప్పుకొచ్చారు. పెన్షన్లు పెంచుకుంటూ పోతామని మాయ మాటలు చెప్పలేదన్నారు. అత్యవసర పరిస్థితిలో ఊరు దాటి వెళ్ళిన వాళ్లకు మూడు నెలలు సమయం ఇచ్చామని.. తెలిపారు. అర్హులకు ఎక్కడా పెన్షన్లను తొలగించలేదని, ప్రతీ అర్హుడికి ఈ ప్రభుత్వంలో పెన్షన్ అందుతుందని స్పష్టం చేశారు. చేనేత కార్మికులకు 50 సంవత్సరాల వయస్సు వారికి ఫించన్ మంజూరు చేశామన్నారు. ఆదివాసి గిరిజనులకు, కల్లు గీత కార్మికులకు పెన్షన్లను మంజూరు చేస్తున్నామని మంత్రి కొండపల్లి చెప్పారు. పెన్షన్ల పంపిణీపై వైసీపీ తప్పుడు ప్రచారాలు మానుకోవాలని హితవుపలికారు. మూడు వేల పెన్షన్ను 5 వేలు పెంచారని, ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే మూడు నెలల పెంచిన పెన్షన్ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులలో డయాలసిస్ చేయించు కుంటున్న వారికి వయస్సుతో సంబంధం లేకుండా పెన్షన్ ఇచ్చిన ఘనత ఈ ప్రభుత్వానిదే అని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమాధానం ఇచ్చారు.

## లిక్కర్ స్కామ్ కేసులో సిట్ కస్టడీకి మిథున్ రెడ్డి

**విజయవాడ,సెప్టెంబర్18 (నినాదం):** ఆంధ్రప్రదేశ్లో సంచలనం సృష్టిస్తోన్న ఏపీ లిక్కర్ స్కాం కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది.. ఈ కేసులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎంపీ మిథున్ రెడ్డిని పోలీస్ కస్టడీకి ఇస్తూ విజయవాడలోని ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది.. లిక్కర్ కేసులో ఎంపీ పెద్దిరెడ్డి మిథున్రెడ్డిని 5 రోజులు కస్టడీకి ఇవ్వాలని కోరుతూ ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది సిట్.. అయితే, సిట్ పిటిషన్పై విచారణ చేపట్టిన ఏసీబీ కోర్టు..రెండు రోజుల పాటు- కస్టడీకి ఇస్తూ ఆదేశాలు జారీ చేసింది..

# ఎపి లిక్కర్ స్కామ్ కేసులో ఇడి దాడులు

**ఏకకాలంలో 20 చోట్ల**


**పెద్ద ఎత్తున తనిఖీలు**

**సిట్నివేదిక ఆధారంగా రంగంలోకి దగిన ఇడి**




**అమరావతి,సెప్టెంబర్18(నినాదం):**రూ.3,500 కోట్ల విలువైన ఏపీ లిక్కర్ స్కామ్ అంశంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. తెలంగాణ, ఏపీ, తమిళనాడు, కర్ణాటక, ఢిల్లీలో ఈడీ తనిఖీలు చేపట్టింది. మద్యం కుంభకోణం కేసులో నిందితుల సంస్థలు, కార్యాలయాల్లో అధికారులు సోదాలు చేశారు. 5 రాష్ట్రాల్లోని 20 ప్రాంతాల్లో ఈ సోదాలు జరిగాయి. మరోవైపు ఏపీ మద్యం కుంభకోణం కేసులో సిట్ ఇప్పటివరకూ 29 మంది వ్యక్తులు, 19 సంస్థలను నిందితులుగా చేర్చింది. 12 మందిని అరెస్టు చేసింది. ధనుంజయరెడ్డి (ఏ-31), కృష్ణమోహన్రెడ్డి (ఏ-32), బాలాజీ గోవిందప్ప (ఏ-33), పైలా దిలీప్ (ఏ-30)లు బెయిల్పై బయటకు రాగా.. చెవిరెడ్డి భాస్కరరెడ్డి, వెంకటేశ్నాయుడు సహా మొత్తం 8 మంది ఇంకా జైల్లోనే ఉన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఏకకాలంలో తెలంగాణ, ఏపీ, తమిళనాడు, కర్ణాటక, ఢిల్లీలలోని 20 ప్రాంతాల్లో దాడులు జరిగాయి. మద్యం కుంభకోణం నిందితుల సంస్థలు, కార్యాలయాల్లో అధికారులు సోదాలు చేశారు. లిక్కర్ స్కాంలో ఉన్న నిందితుల ఇళ్లలోనూ ఈడీ సోదాలు జరిగాయి. నకిలీ ఇన్వాయిస్లు, పెంచిన మద్యం ధరల వెనుక భారీ స్కాం జరిగినట్లు ఈడీ గుర్తించింది. ఈ కేసులో సిట్ ఇప్పటివరకూ 29 మంది వ్యక్తులు, 19 సంస్థలను నిందితులుగా చేర్చి.. 12 మందిని అరెస్టు చేసింది.ఏపీ మద్యం కుంభకోణం మొత్తం విలువ రూ. 3,500 కోట్లుగా ఈడీ అంచనా వేసింది. నకిలీ ఇన్వాయిస్లు, పెంచిన బిల్లుల ఆధారంగా కిక్ బ్యాక్లు చెల్లింపులు జరిగాయని దర్యాప్తులో బయటపడిరది. పలు కంపెనీలు, మద్య వ్యాపారాలకు సంబంధించిన కీలక వ్యక్తులు ఈ స్కాంలో ప్రమేయం ఉన్నట్లు- అనుమానం వ్యక్తం చేస్తోంది. ఫ్రంట్ కంపెనీలు ద్వారా డబ్బు లావాదేవీలు జరిగాయని ఈడీకి ఆధారాలు లభించాయి. కిక్ బ్యాక్ల కోసం తప్పుడు ఖర్చుల చూపులు, మేనిప్యులేటెడ్ బిల్లులు వాడారని ఆరోపణలు ఉన్నాయి. నిందితుల ఇళ్లు, ఆఫీసులు, గోదాములు, సంబంధిత అకౌంటింగ్ సంస్థల ప్రాంగణాల్లో శోధనలు జరుగుతున్నాయి.ఏపీ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ రిపోర్టులు, ఐటీ- శాఖ సమాచారం ఆధారంగా ఈడీ కేసు నమోదు చేసింది. కుంభకోణంలో రాజకీయ సంబంధాల కోణాన్ని కూడా పరిశీలిస్తోంది. ఈడీ దాడుల్లో పెద్ద మొత్తంలో డాక్యుమెంట్లు-, డిజిటల్ డేటా, లావాదేవీల రికార్డులు స్వాధీనం చేసుకునే అవకాశం ఉంది. హవాలా మార్గంలో సుమారు వందల కోట్ల సొమ్ము తరలింపులు జరిగాయని అనుమానం వ్యక్తం చేస్తోంది. ఈ దాడులు మరికొన్ని రోజులు కొనసాగే అవకాశం ఉన్నట్లు- సమాచారం. ఈ కేసుకు సంబంధించిన ఇప్పటికే పలువురు నిందితులు.. ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్పలు అరెస్ట్ అయి.. బెయిల్పై జైలు నుంచి విడుదలయ్యారు. ఇక ఇదే కేసులో అరెస్ట్ అయి.. రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి సైతం బెయిల్ కోసం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అలాంటి వేళ.. ఈ మద్యం కుంభకోణంలో దర్యాప్తు చేసేందుకు ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ రంగంలోకి దిగింది. ఆ క్రమంలో చెన్నై, హైదరాబాద్, న్యూఢల్లీలోని పలు ప్రాంతాల్లో ఈడీ అధికారులు గురువారం ముమ్మర దాడులు నిర్వహించారు. దాదాపు 10 బృందాలు ఈ దాడుల్లో పాల్గొన్నట్లు- తెలుస్తోంది.ముఖ్యంగా ఈ కేసులో ప్రధాన నిందితుడు రాజ్ కసిరెడ్డి ఆస్తులపై ఈడీ దృష్టి సారించినట్లు- సమాచారం. మద్యం వ్యవహారంలో పొందిన ముడుపులను షెల్ కంపెనీలకు పంపిన తద్వారా నల్ల ధనాన్ని వైట్గా మార్చారంటూ ఇప్పటికే రాజ్ కసిరెడ్డిపై సిట్ నిగ్గు తేల్చింది. ఈ వ్యవహారానికి సంబంధించి.. సిట్ నుంచి ఈడీ సీనియర్ అధికారులు అందుకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని మూడు రోజుల క్రితమే తీసుకున్నట్లు- తెలుస్తోంది. మొత్తం 23 సూట్ కేసు కంపెనీలలో జరిగిన లావాదేవీలపై ఈడీ ఈ సందర్భంగా దృష్టి సారించినట్లు- తెలుస్తోంది. అలాగే ఇప్పటి వరకు సిట్ దాఖలు చేసిన చార్జిషీట్లోని నిందితుల ఆస్తులు, కంపెనీలపై సైతం ఈడీ దృష్టి సారించింది. అదే విధంగా హైదరాబాద్లో సిట్ స్వాధీనం చేసుకున్న రూ. 11 కోట్ల నగదు వివరాలను సైతం ఈడీ అధికారులు అడిగి తెలుసుకున్నట్లు- తెలుస్తోంది. ఈ దాడులు సమయంలో ఎప్పటికప్పుడు సిట్ అధికారులతో సంప్రదిస్తూ.. తమకున్న సందేహాలను ఈడీ అధికారులు నివృత్తి చేసుకుంటున్నారని సమాచారం. తిరుపతి, హైద్రాబాద్లోని మరి కొన్ని కంపెనీలపై కూడా ఈ దాడులు చేసేందుకు మరిన్ని బృందాలు ఇప్పటికే ఢల్లీ నుంచి బయలు దేరినట్లు- తెలుస్తుంది. అందుకోసం ఉన్నతాధికారులు ఆదేశాలు మేరకు తిరుపతిలో పలు బృందాలు ఎదురు చూస్తున్నాయి

## పదిరోజుల పాటు
# అసెంబ్లీ సమావేశాలు



**బిఎసి సమావేశంలో నిర్ణయం**

**అమరావతి,సెప్టెంబర్18(నినాదం):** ఏపీ అసెంబ్లీ సమావేశాలు 10 రోజుల పాటు- నిర్వహించాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడి అధ్యక్ష తన జరిగిన బీఏసీ సమావేశంలో నిర్ణయించారు. . సభలో చర్చించేందుకు 18 అంశాలను తెదేపా ప్రతిపాదించింది. గురువారం ఏపీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో అసెంబ్లీ సమావేశాలు ఈనెల 30వ తేదీ వరకు జరగనున్నాయి. 10 రోజుల పాటు- అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని బీఏసీ సమా వేశంలో నిర్ణయించారు. శాసన సభ స్పీకర్ అయ్యన్న పాత్రుడి అధ్యక్షతన జరిగిన శాసనసభ వ్యవహారాల సలహా కమిటీ- భేటీలో ముఖ్య మంత్రి చంద్రబాబుతో పాటు- మంత్రులు నాదెం డ్ల మనోహర్, పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యేలు జీవీ ఆంజనేయులు, విష్ణుకుమార్ రాజు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అసెంబ్లీ సమావే శాల నిర్వహణపై తుది నిర్ణయం తీసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ స్లాబ్ లు తగ్గించడంతో ధరలు తగ్గడం, ప్రజలకు కలిగిన లాభంపై ఇవాళ్టి సభలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రకటన చేయనున్నారు. ఈ ప్రకటనపై పలు వురు ఎమ్మెల్యేలు మాట్లాడనున్నారు. కేంద్రాన్ని అభినందిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు సమాధానం ఇవ్వనున్నారు. అలాగే, జలవనరుల శాఖపై నేడు చర్చ జరపనున్నారు. ఈ నెల 22న శాంతి భద్రతలు, 23న వైద్యారోగ్యం, 24న పరిశ్రమలు, 25న సూపర్ సిక్స్ పథకాలు, 26న క్వాంటం, 27న లాజిస్టిక్స్, 29న స్వర్ణాంధ్ర దిశగా ఏపీ, 30వ తేదీన రాయలసీమ- కోస్తా- ఉత్తరాంధ్ర అభివృద్ధిపై ప్రధానంగా చర్చించనున్నారు. ఈ నెల 20, 21, 28 తేదీల్లో అసెంబ్లీకి సెలవులు ఇచ్చారు. ప్రతీ రోజు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ అసెంబ్లీ సమావేశాలు జరపాలని బీఏసీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ప్రశ్నోత్తరాలతో పాటు జీరో అవర్ లోనూ సభలో మంత్రులు ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు. అసెంబ్లీలో చర్చించేందుకు 9 అంశాలను బీజేపీ ప్రతిపాదించింది.

## విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే : ఎమ్మెల్యే యాదయ్య



**చేవెళ్ళ సెప్టెంబర్ 18 (నినాదం):** విద్యార్థుల జీవితాల్లో వెలుగు వెలుగులు నింపడంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని శాసనసభ్యులు కాలె యాదయ్య అన్నారు. గురువారం చేవెళ్ల నియోజకవర్గం నవాబ్ పేట్ మండల కేంద్రంలోని లింగంపల్లి లక్ష్మారెడ్డి గార్డెన్స్ లో నవాబ్ పేట్ మండలానికి సంభందించిన ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు కాలె యాదయ్య పాల్గొన్నారు. అనంతరం సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి ఉపాధ్యాయులు, నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించి, జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత గురువులందరిదన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులను విద్యా, నైతిక విలువలు చెప్పి మంచి పౌరులుగా తీర్చిదిద్దుతున్నారన్నారు. ప్రతి గురువు బాధ్యతతో పని చేయాలని సూచించారు."అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం చేసి, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లను నాణ్యత ప్రమాణాలతో సకాలంలో పూర్తి చేయాలి

### సీసీ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో కొలను హనుమంత రెడ్డి



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 18 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ సింహపురి కాలనీలో సీసీ రోడ్డు పూర్తిగా పాడువటంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. కాలనీ వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని కలిసి సంప్రదించగా వారి సమ్యసపై కొలను హనుమంత రెడ్డి స్పందించి కార్పొరేషన్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి నిధులను మంజూరు చేయించారు. గురువారం మంజూరు చేయించిన సిసి రోడ్ల పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పనులు ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం మంజూరు చేస్తు న్న సిసి రోడ్లను నణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటు లోకి తీసుకురావాలని గుత్తె దారుకు, అధికారులకు సూచించారు. అనంతరం కాలనీ వాసులు కొలను హనుమంత రెడ్డిని శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో 2వ డివిజన్ కార్పొరేటర్ చిట్ల దివాకర్, ఎన్. ఎమ్, సి జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, వీరబాబు, ఆది రెడ్డి, నారాయణరెడ్డి, వాసు, ఆంజనేయ వర్మ, శ్రీనివాస్, రఫాత్, ప్రశాంత్ రెడ్డి, సందీప్, మహేష్, కాలనీ అధ్యక్షులు నర్సింహా రెడ్డి, బాల్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస రావు, రామ్‌కుమార్, సత్యనారాయణ రావు, శ్రీనివాస్, అఖిల్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## తెలంగాణ జాగృతిలో చేరిన గండికోట కుమార్



### కండువ కప్పి ఆహ్వానించిన కవిత

**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, సెప్టెంబర్18(నినాదం):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నాయకులు గండి కోట కుమార్ తన అనుచరులతో కలిసి తెలంగాణ జాగృతిలో చేరారు. కల్వకుంట్ల కవిత సమక్షంలో గురు వారం కండువా కప్పుకున్నారు. ఆమె నాయకత్వం మీద నమ్మకం ఉందని బీసీ వర్గాలకు కవితతోనే న్యాయం జరుగుతుందని ఎంతవరకైనా కవితక్కతో కలిసి నడుస్తామని గండికోట కుమారు ప్రకటించారు. ఇప్పుడు యువకుల అవసరం ఎంతైనా ఉందన్న కవిత ఈ సందర్భంగా పేర్కొన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో సరికొత్త సంచలనానికి నాంది పడిందని వెల్లడించారు. తెలంగాణ బతుకమ్మ సంబరాలు జరుగబోతున్న శుభతరుణంలో ఒక శుభపరిణామం చోటుచేసుకుందన్నారు.

## చిమ్ముల గోవర్ధన్ రెడ్డి చేతుల మీదుగా ఫొటో.. వీడియో గ్రాఫర్ల పోస్టర్ ఆవిష్కరణ



**జిన్నారం, సెప్టెంబర్ 18 (నినాదం) :** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ సిజిఆర్ కార్యాలయంలో ఫోటోగ్రాఫర్ ఎగ్జిబిషన్ పోస్టర్‌ను సిజిఆర్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ నెల 19, 20, 21 తేదీలలో హైదరాబాద్‌లో జరగనున్న ఎగ్జిబిషన్‌కు సంబంధించి పోస్టర్ విడుదలైంది. ఈ సందర్భంగా చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్లు సమిష్టిగా ఉండాలని, తాను ఎల్లప్పుడూ వారి పక్షాన మద్దతుగా నిలుస్తానని తెలిపారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గుర్రం ప్రభాకర్, సంఘం అధ్యక్షులు వినోద్, ఉపాధ్యక్షులు ముత్తు, కోశాధికారి నవీన్, సభ్యులు విజయ్ భాస్కర్, ప్రవీణ్, బాలా గౌడ్, సంపత్, గుర్రం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యేలు



**చేవెళ్ళ సెప్టెంబర్ 18(నినాదం):** చేవెళ్ల మాజీ పార్లమెంట్ సభ్యులు గడ్డం రంజిత్ రెడ్డి జన్మదినం సందర్భంగా హైదరాబాద్ జూబ్లిహిల్స్ లోని వారి నివాసంలో చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య తాండూరు శాసనసభ్యులు బొయ్యని మనోహర్ రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారికి పూల బొకే అందజేసి శాలువతో సత్కరించారు. ఈ నేపథ్యంలో రంజిత్ రెడ్డి ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు ఆ దేవుడు మరింత శక్తిని చేకూర్చాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## బీజేపీ అధ్యక్షుడు రామచంద్ర రావును మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ చైర్మన్



**కీసర, సెప్టెంబర్ 18, (నినాదం) :** తెలంగాణ బిజెపి అధ్య క్షుడు రామచంద్ర రావుని మర్యాదపూర్వ కంగా కలిసిన నాగా రం మాజీ చైర్మన్ చంద్రా రెడ్డి, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, నక్క కిషోర్ గౌడ్, అక్కల సురేష్ కుమార్ కలవడం జరిగింది.

## మున్సిపల్ సిబ్బంది ఆరోగ్య పరిరక్షణ, అంగన్వాడి పిల్లల ఆరోగ్య భద్రతే ముఖ్యం

### జేఎంసీ కమిషనర్ ఎన్.వసంత



**జవహర్ నగర్ సెప్టెంబర్ 18 (నినాదం):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్నటువంటి మున్సిపల్ శానిటేషన్ సిబ్బంది ఆరోగ్య రక్షణ, కార్పొరేషన్ పరిధిలోని అంగన్వాడి కేంద్రాల లోని పిల్లల ఆరోగ్య భద్రతే ముఖ్యమని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎన్. వసంత పేర్కొన్నారు. కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో గురువారం మున్సిపల్ సానిటేషన్ సిబ్బందికి హెల్త్ క్యాంపులో భాగంగా ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ వసంత మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలో ప్రజలకు సేవ చేస్తున్న శానిటేషన్ సిబ్బంది ఆరోగ్య రక్షణకు తొలి ప్రాధాన్యత ఇస్తున్నామని శానిటేషన్ సిబ్బంది సేవలు వెల కట్టలేమన్నారు. ఉద్యోగ నిర్వహణలో భాగంగా వారు ప్రజల కొరకు నిరంతరం శ్రమిస్తున్నారని వారికి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా హెల్త్ క్యాంపు ల ద్వారా నిరంతరం వారి ఆరోగ్య రక్షణకు పాటుపడుతున్నామని తెలిపారు. అలాగే కార్పొరేషన్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల పిల్లల ఆరోగ్య రక్షణ దృష్ట్యా ఈ వర్షాకాలం పిల్లలకు వర్షాకాల వ్యాధులు రాకుండా పిల్లలు తాగడానికి స్వచ్ఛమైన మంచినీరు కోసం వాటర్ ఫిల్టర్ లను మంజూరు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ మాధవాచారి, అంగన్వాడి సూపర్వైజర్ ధనలక్ష్మి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి శంకుస్థాపన



**నాచారం, సెప్టెంబర్ 18 ( నినాదం ) :** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఎస్సీ బస్తి, ఓల్డ్ మల్లాపూర్, ఎస్వీ నగర్ కాలనీల్లో 70 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి లు . ఈ కార్యక్రమంలో డిఈ రూప, ఏఈ శ్రవంతి, వర్క్ ఇన్స్పెక్టర్ భిక్షపతి, స్థానిక నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ విద్య విధానానికికై ఉద్యమిద్దాం



**అల్వాల్, సెప్టెంబర్ 18 (నినాదం) :** భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ మేడ్చల్ మల్కాగి జిల్లా ప్రథమ మహాసభల సందర్భంగా అల్వాల్ కేంద్రంలో 400 మంది విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించి బహిరంగ సభను నిర్వహించారు.. ఈ బహిరంగ సభకు యుఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చంద్రకాంత్ అధ్యక్షత వహించారు. సభకు ముఖ్య అతిథులుగా యూఎస్ఎఫ్ఐ జాతీయ సలహాదారులు మాడిశెట్టి అరుణ్ కుమార్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ దేశంలో అంబానీ ఆదానీలకు అడవుల్లో ఉన్నటువంటి సంపదను దోచిపెట్టడానికి అడవుల్లో నివసిస్తున్న గిరిజనులను మావోయిస్టుల పేరుమీద దారుణ హింసకాండ చేస్తూ మోడీ ప్రభుత్వం రాక్షస ఆనందాన్ని పొందుతుంది మరోవైపు పాకిస్తాన్ వారు మనదేశంలోకి చొరబడి మన దేశ ఆర్మీ ని చంపుతుంటే, మోడీ పాకిస్తాన్ వారిపై తిరిగి దండయాత్ర చేయలేక అమెరికావాళ్ళ కాళ్ళకి తలొగ్గి గొప్పలు చెప్పుకుంటున్నారు. బిజెపి పార్టీ గుర్తించకపోయినా, దేశ ప్రజలు గుర్తించినటువంటి విషయం ఏమిటంటే కేంద్ర పాలనకు సిగ్గుచేటు అని. అతిథులుగా హాజరైన తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి నర్రా చంద్రశేఖర్ మాట్లాడుతూ పేదవారు విద్యకు దూరం కావడానికి, పేద తల్లిదండ్రులు తమ విద్యార్థులను చదివించే పరిస్థితి లేకుండా ఈ రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ రియంబర్స్మెంట్స్ విడుదల చేయకుండా ఈ సంవత్సరం నుండి నేరుగా విద్యార్థుల అకౌంట్లోనే రియంబర్స్, స్కాలర్షిప్ విడుదల చేస్తామనడంతో యాజమాన్యాలు నేరుగా విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేసుకునే దుస్థితి ఏర్పడుతుందన్నారు. ఈ తరుణంలో జేబులో డబ్బులు ఉంటేనే చదువు లేదంటే కూలి పనులు చేసుకోవాల్సింది అన్నట్టు రాష్ట్ర ప్రభుత్వ వైఖరి కనిపిస్తుంది అని అన్నారు. లిఅతిథులుగా పాల్గొన్నలి యూఎస్ఎఫ్ఐ తెలంగాణ లిరాష్ట్ర అధ్యక్షులు తాటికొండ రవిలి మాట్లాడుతూ ప్రొద్దున అంతా తరగతి, రాత్రిపూట పడుకునే గది లాగా గడుపుతూ నేడు వేలాది గురుకుల విద్యార్థులు అవస్థలు పడుతున్నారు, వీటి మీద రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి చిత్తశుద్ధి లేదు. కానీ నూతన పాఠశాలలను నిర్మిస్తాము అని చెప్తుంటే శిలాఫలకాల కోసం ప్రాకులాడే పాలకులు అనే విధంగా కనిపిస్తుందన్నారు. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్స్ విడుదల చేయకుండా తెలంగాణ మంత్రులంతా విదేశాల పర్యటనలు, ఢిల్లీ పర్యటనలు చేస్తుంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. 8156 కోట్ల రూపాయిలు పెండింగ్లో ఉన్నవి. కానీ 600 కోట్లు మాత్రమే విడుదల చేస్తానని చెప్పడం సిగ్గుచెట్టున్నారు. విద్యారంగాన్ని సమూల మార్పులు చేయాలని ఆలోచన శాస్త్రీయ పద్ధతులో లేకపోతే చేయకపోతే ప్రభుత్వాలని తరిమి కొడతామని హెచ్చరించారు. ప్రజల కోసమా లేక విహారాల కోసమా అన్నట్టు ప్రజలంతా ఆలోచిస్తున్నారు అని అన్నారు. నేడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కూడా ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే పరిస్థితి కనపడట్లేదు. గతంలో మాదిరిగా సాధారణ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ గా నడిపిస్తే అందులో చదువుతున్న విద్యార్థులకు ఫీజులు కట్టే భారం తగ్గుతుంది. ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చంద్రకాంత్, జిల్లా కార్యదర్శి బ్యాగారి వెంకటేష్, నాయకులు ఖుషి, నవదీప్, భాను. ధర్మ భాయ్, ఇతర నాయకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## వర్షాల ముంపు ప్రాంతాలను సందర్శన



**అల్వాల్, సెప్టెంబర్ 18( నినాదం) :** భారీ వర్షానికి ముంపునకు గురి అయిన కాలనీలను సందర్శించిన కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి, శ్రీ సాయి నగర్. లక్ష్మీ నగర్ కాలనీలలో అధికారులతో కలిసి పర్యటించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణం చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో డి ఈ ప్రశాంతి, ఏ.ఈ అరుణ్, హైడ్రా టీం అధికారులు యాదగిరి, నాయకులు సాత్విక్, అరుణ్, పాల్గొన్నారు

## ముంపునకు గురైన కంటోన్మెంట్

### కాలనీలు బస్తీల్లో పునరుద్ధరణ చర్యలు నష్టపోయిన కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటాం : ఎమ్మెల్యే శ్రీగణేష్

**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, సెప్టెంబర్18,(నినాదం) :** రాత్రి కురిసిన భారీ వర్షానికి నియోజకవర్గంలో దెబ్బతిన్న కాలనీలు బస్తీల్లో ఎమ్మెల్యే శ్రీగణేష్ పర్యటించారు. వర్షానికి దెబ్బతిన్న పరిస్థితులను పరిశీలించారు. బాధితులను ఆదుకుంటామని భరోసా కల్పించారు. ముఖ్యంగా నియోజకవర్గంలోని 150 డివిజన్ అంబేద్కర్ నగర్, ఏఓసి అపార్ట్మెంట్ రెసిడెన్స్, వాసవి కాలనీ, గృహలక్ష్మి కాలనీ, లక్ష్మీ నగర్, పికెట్ సుబ్బారావు కాలనీలు వర్షానికి బాగా దెబ్బతిన్నాయి. పలు నాలాలు పొంగి కాలనీలలోని ఇండ్లలోకి, అపార్టు మెంట్ సెల్లార్ లలోకి నీరు చేరింది. రోడ్లు కూడా బాగా దెబ్బతిన్నాయి. ఇసుక మట్టి రోడ్ల మీద చేరిన పరిస్థితులను ఆయన అధికారులు స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ప్రజలతో మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. పరిస్థితిని సమీక్షించి అధికారులతో మాట్లాడారు. త్వరలోనే పరిస్థితిని బాగు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు ఆయా కాలనీలకు సంబంధించిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నాగారం మున్సిపల్ పరిధిలో ప్రపంచ వెదురు దినోత్సవం వేడుకలు




**కీసర, సెప్టెంబర్ 18, (నినాదం) :** కీసర మండలం, నాగారం మున్సిపాలిటీ పరిధిలోని గోకుల్ కృష్ణ కాలనీలో ప్రపంచ వెదురు దినోత్సవం జరుపుకోవడం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మేదరి మహేంద్ర సంగం సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, నాగారం మాజీ చైర్మన్ చంద్రారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, కౌన్సిలర్స్, శ్రీనివాస్ గౌడ్, అనంతరెడ్డి, అన్నం రాజు సురేష్, మాజీ వార్డు సాయినాథ్ గౌడ్, నిమ్మ ల శీను, తెల్ల శ్రీధర్, రవీందర్ రెడ్డి, నిదర సంఘం జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శిలో పాల్గొనడం జరిగింది.

## సామాజిక సేవలో సత్యసాయి సేవాసమితి

### బాలయ్య నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాల చిన్నారులకు బ్యాగులు పంపిణీ





**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 18 (నినాదం) :** పుట్టపర్తి శ్రీ సత్య సాయి సేవ సమితి సామాజిక సేవలో దూసుకెళ్తున్నారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ బాలయ్య నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో, అంగన్వాడి కేంద్రాలకు వచ్చే చిన్నారులు 100 మందికి సత్యసాయి సేవా సమితి సభ్యులు స్కూల్ బ్యాగులను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి సేవాసమితి బాధ్యులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను బేసిస్తున్న విద్యార్థులకు అండగా ఉండి చేయితర అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి సభ్యులు జీడిమెట్ల కన్వీనర్ జయప్రకాష్, గాజులరామారం కన్వీనర్ నాగేశ్వరరావు, రాములు, బాలయ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఈ నాగేష్, ఈ పార్వతి, పాఠశాల ఉపాధ్యాయులు హరిత రెడ్డి, జయలక్ష్మి, సునీల్ కుమార్ వర్మ, చిన్న గంగయ్య, బస్తివాసులు పాల్గొన్నారు.

## పెద్ద కోడూరులో ముగిసిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం



**సిద్దిపేట(చిన్నకోడూరు) నినాదం:** సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్ )ఎన్ఎస్ఎస్ యూనిట్ 5, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఏ మహేష్ కుమార్ ప్రిన్సిపల్ డాక్టర్ జి సునీత ఆధ్వర్యంలో పెద్దకోడూరు గ్రామంలో ఏర్పాటు చేసిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఏడు రోజుల క్యాంపులో భాగంగా వారి అనుభవాలను, గ్రామ ప్రజలను ప్లాస్టిక్ వాడకంపై చైతన్యపరిచిన విధానాన్ని తెలియజేశారు. గ్రామస్తులు తమ గ్రామాభివృద్ధిలో పాలుపంచుకోవడంపై సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి యాదవ గౌడ్ వాలంటీర్లను ఉద్దేశించి, క్యాంపు లో నేర్చుకున్న అనుభవ పాఠాలు, జీవితాంతం ఆచరించాలని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణమాచారి ప్రాథమిక పాఠశాల ఇన్చార్జి భాస్కర్ మాట్లాడుతూ పాఠశాల రూపురేఖలు వారం రోజులలోనే మార్చినందుకు వాలంటీర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు మహేష్, గ్రామ పెద్దలు సుద్దాల పరుశురాములు గౌడ్, కళాశాల అధ్యాపకులు డాక్టర్ జి లీలావతి, డాక్టర్ జి శ్రీనివాసరెడ్డి, డాక్టర్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ ఎన్ బైరయ్య, డాక్టర్ వైకుంఠం, సత్యనారాయణ రెడ్డి, సౌమ్య, స్రవంతి తదితరులు పాల్గొన్నారు

## లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి : పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల పట్ల జిహెచ్ఎంసి అధికారులు, మాన్ సున్ ఎమర్జెన్సీ టీమ్స్, డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండలని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ సూచించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షం కారణంగా గురువారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని హుడా ట్రేడ్ సెంటర్, మసీదు బండ ప్రభు పాద లే ఔట్, సుదర్శన్ నగర్ కాలనీలలో ముంపు ప్రాంతలలో కలిగే సమస్యలను స్వయంగా తెలుసుకోవడానికి ముంపుకు గురయ్యే లోతట్టు ప్రాంతల్లో పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ సీనియర్ నాయకులు మారబోయిన రాజు యాదవ్, పలు శాఖల సంబంధిత అధికారులతో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు అందరు వర్షకాలాన్ని దృష్టిలో పెట్టుకొని అప్రమాత్రంగా ఉండలన్నారు. అత్యవసర పరిస్థితి తప్ప ఇంటి నుండి బయటకు రావొద్దన్నారు. ప్రజలు అభద్రతకు లోను కాకుండా ధైర్యంగా ఉండలని, వర్షాలు పడుతున్న సమయంలో ఇంటి నుండి బయటకి రాకుండా ఉండాలన్నారు. తడిసిన కరెంట్ స్థంబాలను ముట్టుకోరాదని, తడిసిన చేతులతో స్టార్టర్లు కానీ మోటార్లు కానీ ముట్టుకోవద్దన్నారు. విద్యుత్ స్తంభాలు ముట్టుకోరాదని, చిన్న పిల్లలను కరెంటు వస్తువుల వద్దకు రాకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు ఈఈ శిరీష్, డిఈ ఆనంద్, ఏఈ భాస్కర్, ఏఈ రషీద్, నాయకులు మారబోయిన రాజు యాదవ్, గణేష్ ముదిరాజు, మల్లేష్ యాదవ్, మల్లేష్ గౌడ్, కోడిచెర్ల రాములు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి : రఘునాథ్ రెడ్డి



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** భారీ వర్షాలు కురుస్తు న్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరం అయితే తప్ప బయటకు రావద్దని, పిల్లలు, యువకులు చెరువులు, కాలువల దగ్గరకు, కరెంటు స్తంభాల వద్దకు వెళ్లకుండా తల్లిదండ్రులు దృష్టి సారించాలని కాంగ్రెస్ నాయకులు రఘునాథ్ రెడ్డి సూచించారు. గురువారం చందానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించారు. స్థానికంగా నెలకొన్న పరిస్థితులను పరిశీలించిన అనంతరం, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పరిస్థితిని సమీక్షించారు. ఈ సంద ర్భంగా రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ గత రెండు రోజులుగా కురుసిన భారీ వర్షాల కారణంగా చందానగర్ డివిజన్ పరిధిలోని లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయన్నారు. దీప్తిశ్రీ నగర్, విశ్వేశ్వర కాలనీ, రెడ్డి కాలనీతో పాటు పలు కాలనీలు వరద నీటితో నిండిపోయాయని తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరద నివారణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సుచించారు. ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందించాలని కోరారు. ప్రజలు వర్షాలు కురిసే సమయంలో బయటకు రాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## తల్లి జ్ఞాపకార్థం.. తనయుడి ఔదార్యం



**వెల్గటూర్, సెప్టెంబర్18(నినాదం) :** మండలంలోని కుమ్మరిపల్లి ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ జక్కుల సుభాష్ యాదవ్ తన స్వగ్రామం పై మమకారంతో తన తల్లి జక్కుల మల్లవ్వ జ్ఞాపకం మధ్యాహ్న భోజనానికి ప్లేట్లు బ్యాగులు అందించి తన వితరణ చాటుకున్నారు. గత కొన్నేళ్ల క్రితం మూతపడిన కుమ్మరిపల్లి ప్రాథమిక పాఠశాల ఈ విద్యా సంవత్సరం పునః ప్రారంభమైంది. దీంతో పలువురు విద్యార్థులు స్థానికంగా విద్యాభ్యాసానికి అవకాశం లభించింది. ఈ విద్యార్థులకు తన వంతు చేయూతను అందించాలని స్వగ్రామంపై మమకారంతో సుభాష్ ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టి స్ఫూర్తి ప్రదాతగా నిలిచారు.పాఠశాలలో చదువుతున్న 15 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి ప్లేట్ల తో పాటు స్కూల్ బ్యాగులు, నోట్ బుక్కులు, పెన్నులు, పెన్సిల్లు, స్కేళ్ళు, రబ్బర్ చాక్ మార్ తదితర సామాగ్రిని అందించారు.దాతలు చేయూతనందిస్తే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మరింత మెరుగైన నాణ్యమైన విద్య లభిస్తుందని మండల విద్యాధికారి పేర్కొన్నారు.కార్యక్రమంలో పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు చిప్ప నందయ్య, సుభాష్ తండ్రి మల్లయ్య, మాజీ ఉపసర్పంచ్ ముచ్చర్ల తిరుపతి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ గంగ రాజవ్వ, ప్రధానోపాధ్యాయులు లచ్చయ్య, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ వైద్య వెంకటేష్, స్థానికులు జక్కుల అంజయ్య, అల్లె సుభాష్, జక్కుల రాజు, కొప్పుల వెంకటేష్, మంగ, తదితరులు పాల్గొన్నారు

## వెల్గటూర్‌లో నూతన హోటల్ ప్రారంభం



**వెల్గటూర్,సెప్టెంబర్17(నినాదం):** వెల్గటూర్ మండల కేంద్రంలో బోజన ప్రియుల సౌకర్యార్థం, అందరికీ అందు బాటులో బుధవారం ఉదయం అట్టహాసంగా పూజా కార్యక్రమాలతో నూతన హోటల్ ప్రారంభమైంది.మండల కేంద్రంలోని రాష్ట్ర రహదారి లో గల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్యాలయానికి ప్రక్కన ఆద్య ఉడిపి హోటల్ పేరుతో టీ,టిఫిన్,బోజన సౌకర్యాలను కస్టమర్లకు కల్పిస్తూ.. మునుపటి ఉడిపి హోటల్ స్థానంలో సరికొత్తగా ఇంటి రుచులతో నూతనంగా హోటల్ ప్రారంభం అయింది.శుచి,శుభ్రతతో కూడిన నాణ్యమైన టిఫిన్,భోజనాలను కస్టమర్లకు అందిస్తూ.. నిత్యం సేవలు అందిస్తామని హోటల్ ప్రతినిధులు కుశనపల్లి రాజేష్,ద్యావనపల్లి అశోక్ తెలిపారు.మండల కేంద్రంలో నాణ్యమైన టిఫిన్, భోజనాలను కస్టమర్లకు అందించడమే తమ లక్ష్యమని ఈ సందర్భంగా హోటల్ ప్రతినిధులు రాజేష్,అశోక్ పేర్కొన్నారు.మండల కేంద్రంలో నూతనంగా హోటల్ ప్రారంభం కావడంతో మండల కేంద్రానికి పలు పనులు,కార్యాలయాలకు వచ్చే ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.హోటల్ ప్రారంభోత్సవానికి ప్రజలు,నాయకులు,యువత అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## ఇల్లందకుంటలో బీజేపీ నేతల స్వచ్ఛభారత్

**పరిశుద్ధ భారత అవనిని నిర్మించడమే ప్రధాని లక్ష్యం**

**బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**



**జమ్మికుంట, సెప్టెంబర్ 18 (నినాదం) :** భారతీయ జనతా పార్టీ ఇల్లందకుంట మండల శాఖ అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో సేవా పక్షం అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున ఇల్లందకుంట తహసిల్దార్ కార్యాలయం, గరుడ చౌరస్తా ఆవరణంలో లో స్వచ్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరైన భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ 2014 అక్టోబర్ 2 న మహాత్మా గాంధీ కలలుగన్న పరిశుభ్ర భారతావనిని సాధించడమే లక్ష్యంగా దేశవ్యాప్తంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని గాంధీ జయంతి సందర్భంగా ప్రారంభించి,స్వచ్ఛ భారత్ అభియాన్ కార్యక్రమానికి పిలుపు నిచ్చారని తెలిపారు. పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండాలని సినీ ప్రముఖులు రాజకీయ నాయకులు ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలందరికీ భాగస్వాములను చేసి విస్తృత ప్రచారం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రధాని పిలుపుమేరకు ప్రతి ఒక్కరికి దానికి తగ్గట్టుగా ఆచరణ చేసి చూపించారని,చెత్త సేకరణ యంత్రాలన్నీ అందులో భాగమేనని కొనియాడారు. ప్రజలంతా పరిసర ప్రాంతాలన్నీ స్వచ్ఛత గా ఉంచాలని పిలుపునిచ్చారు. ప్రతి పల్లె లో స్వచ్ఛతకు మారుపేరుగా మరుగుదొడ్డి నిర్మాణం చేపట్టారు ప్రతి ఆడపడుచు గౌరవం పెంచే విధంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమం దేశంలో చేపట్టారు ప్రతి పల్లెలు అభివృద్ధి పథంలో దూసుకు పోవాలని కేంద్ర నిధులతో గ్రామాలలో అభివృద్ధి పనులను చేపట్టడం జరిగింది, కావున పల్లెలు బాగుండాలంటే స్థానిక సంస్థల్లో బీజేపీకే పట్టం కట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా ప్రధానకార్యదర్శి ఆకుల రాజేందర్, సేవా పక్షం కన్వీనర్ గుత్తికొండ రాంబాబు,కో కన్వీనర్లు తాళ్ల పాపిరెడ్డి, మట్ట పవన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్,రావుల విజయ్ బాబు,ఉప్పు దుర్గయ్య,ఇంగ్లే రమేష్,పలకల కిషన్ రెడ్డి, తిప్పరబోయిన సమ్మయ్య, జంగం సమ్మయ్య, గురుకుంట్ల సంజీవ్, జలపతి, శ్రీధర్,మేకల మురళి, కోడం భరత్ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్ నిర్లక్ష్యం.. రహదారిపై ప్రమాదాలు






**హుస్నాబాద్ సెప్టెంబర్ 18 నినాదం :** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పందిల్ల బ్రిడ్జి వద్ద జరుగుతున్న జాతీయ రహదారి పనుల్లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిసున్నాడు. బ్రిడ్జ్ కింద ఎత్తుగా మట్టి పోసినా రహదారిపై ఇరువైపులా రక్షణ వలయాలు ఏర్పాటు చేయకుండా కేవలం మట్టి ఎత్తుగా పోసి వదిలేశాడు. దీంతో రాత్రి వేళల్లో అటువైపుగా వెళ్తున్న వాహనాదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇటీవల రాత్రి వేళ గమనించక మట్టిలో కుంగి ఓ లారీ బోల్తా పడింది. అనంతరం ఒక కారు కూడా అదుపుతప్పి బోల్తా పడింది. తరచూ ప్రమాదాలు జరుగుతున్న కాంట్రాక్టర్ మాత్రం రక్షణ వలయాన్ని ఏర్పాటు చేయడం లేదు. బ్రిడ్జి వద్ద జాతీయ రహదారి పనులు నత్త నడకన నడుస్తుండడంతో వాహనాదారులు ఇబ్బందులు పడుతూ ప్రయాణిస్తున్నారు. ఇప్పటికైనా పనులను వేగవంతంగా పూర్తి చేసి బ్రిడ్జ్ చుట్టూ రక్షణ వలయాలను ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## నాణ్యమైన విత్తనం.. రైతన్నకు ఆపన్న హస్తం

**ఇల్లందకుంట ఏవో సూర్యనారాయణ**



**జమ్మికుంట, సెప్టెంబర్ 18 (నినాదం) :** ఇల్లందకుంట మండలం లోని సిరిసేడు, వంతడుపుల గ్రామాలలో నాణ్యమైన విత్తనము రైతన్నకు ఆపన్న హస్తము కార్యక్రమాన్ని గురువారం చేపట్టడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి ముప్పిడి సూర్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి రెవెన్యూ గ్రామంలో ముగ్గురు రైతులకు, పరిశోధనా కేంద్రాల్లో అభివృద్ధి చేసిన నాణ్యమైన విత్తనాన్ని సరఫరా చేసి, విత్తనోత్పత్తిని గ్రామంలోనే ప్రోత్సహించేందుకు గ్రామగ్రామాన నాణ్యమైన విత్తనం అనే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగానే సిరిసెడు, వనతడుపుల గ్రామాలలో వరి (జె జి ఎల్ 24 4 2 3 ) క్షేత్రాలను పరిశీలించి, బెరుకు లు తీసివేయాలి అని సూచించడం జరిగిందని తెలిపారు. పైరు లో కొద్దిగా ఆకుముడత ను గమనించడం జరిగిందని, ఆకుముడత నివారణ కొరకు కార్టాప్ హైడ్రో క్లోరైడ్ 2గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ పరిశోధన స్థానం కరీంనగర్ ప్రధాన శాస్త్రవేత్త డా.బి. రాంప్రసాద్, శాస్త్రవేత్తలు డా. జి. ఉషారాణి, ఇ. ఉమారాణి, గంగాడి కృష్ణా రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి మమత, రాకేష్, రైతులు బైరెడ్డి రమణ రెడ్డి, యాళ్ల తిరుపతి రెడ్డి, దేవేందర్ రెడ్డి, శివ, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## లైంగిక వేధింపుల నివారణ చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

**పని ప్రదేశాల్లో ఫిర్యాదుల కమిటీ తప్పనిసరి**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్, సెప్టెంబర్18 (నినాదం) :** ప్రభుత్వ, ప్రైవేటు, సంస్థలు కంపెనీలు, కార్యాలయాల్లో లైంగిక వేధింపుల నివారణకు అంతర్గత ఫిర్యాదుల కమిటీలు ఏర్పాటు చేయడం తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ చట్టంపై జెడ్పీ సమావేశ మందిరంలో అంతర్గత ఫిర్యాదుల కమిటీ సభ్యులకు వర్క్ షాప్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పది మంది కంటే ఎక్కువ కార్మికులు లేదా ఉద్యోగులు ఉన్న అన్ని సంస్థలు, కంపెనీలు కార్యాలయాల్లో అంతర్గత ఫిర్యాదుల కమిటీలు పూర్తి తప్పనిసరిగా తమ సంస్థ లేదా కార్యాలయంలోని ఐసీసీలో ఫిర్యాదు చేయాలన్నారు. కమిటీ సభ్యుల వివరాలు, ఫోన్ నెంబర్లు, లైంగిక వేధింపులపై ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్లు ప్రదర్శించాలని ఆదేశించారు. పది మంది కంటే తక్కువ కార్మికులు లేదా ఉద్యోగులు ఉంటే వారిని జిల్లా లేదా మండల నోడల్ యూనిట్లో చేర్చాలన్నారు. ప్రైవేట్ సెక్టార్లకు సంబంధించి సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు అంతర్గత ఫిర్యాదుల కమిటీలను పర్యవేక్షించాలని ఆదేశించారు. వీటి పర్యవేక్షణకు ప్రతి మండలానికి ఒక నోడల్ అధికారిని నియమించాలని అన్నారు. లైంగిక వేధింపులకు గురైన బాధితురాలు చేయాలని, వివరాలు గోప్యంగా ఉంటాయని అన్నారు. అదే తరుణంలో మహిళలకు మేలు చేసే ఈ చట్టాన్ని దుర్వినియోగం చేయరాదని సూచించారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ, అంతర్గత ఫిర్యాదుల కమిటీ జిల్లా స్థాయి కమిటీకి అనుబంధంగా ఉంటుందని తెలిపారు. ఐసీసీలో పరిష్కారం కాని సమస్యలను జిల్లా కమిటీకి తీసుకురావచ్చని సూచించారు. వేధింపులకు గురైన మహిళ 90 రోజుల్లోగా తన ఫిర్యాదును సమర్పించాలన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే వెంకటేష్ మాట్లాడుతూ, అంతర్గత ఫిర్యాదుల కమిటీ, జిల్లా స్థాయి ఫిర్యాదుల కమిటీ విధులు, బాధ్యతలను వివరించారు. మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టంలోని పూర్తి అంశాలపై కార్యక్రమానికి హాజరైన అంతర్గత ఫిర్యాదుల కమిటీ సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ స్వరూపారాణి, సిడిపిఓ సబిత, లీడ్ బ్యాంకు మేనేజర్ ఆంజనేయులు, అడిషనల్ డీఎంహెచ్వో సుధా, ట్రస్మా చైర్మన్ శేఖర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత హీ సేవ అందరి బాధ్యత

**పారిశుధ్య పనులలో**

**పాల్గొన్న మున్సిపల్ కమిషనర్**



**జమ్మికుంట, సెప్టెంబర్ 18 (నినాదం):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్వచ్ఛ ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా గురు వారం పారిశుధ్య పనులలో మున్సిపల్ కమిషనర్ మహ మ్మద్ అయాజ్ పాల్గొని శుభ్రపరిచారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నేను పరిసరాలను పరిశుభ్రం కానివను అనే దృఢ సంకల్పంతో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. నేను స్వచ్ఛత వైపు నేను చేసే ప్రతి అడుగు.. భారత దేశాన్ని స్వచ్ఛంగా ఉండడానికి ఉపయోగపడు తానని ప్రతిజ్ఞ చేయాలన్నారు. మున్సిపల్ ఆఫీస్ ప్రక్కన పార్కును గడ్డి ని తొలగించి, శుభ్రపరిచినారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈ వికాస్, శానిటరీ ఇన్ స్పెక్టర్ సదానందం, ఈఈ శ్రీకాంత్ లతో పాటు పారిశుధ్య కార్మికులు, పలువురు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆమడ దూరంలో 8వ వార్డు

**వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చేయండి**

**మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందించిన పిడుగు భాగ్యలక్ష్మి**



**జమ్మికుంట, సెప్టెంబర్ 18 (నినాదం) :** జమ్మి కుంట పట్టణంలోని ఎనిమిదో వార్డు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని కాలనీ ప్రజలు పలు సమస్యలతో బాధపడుతున్నారని వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరించాలని జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందించిన 8 వ వార్డు కాంగ్రెస్ మహిళా నేత పిడుగు భాగ్యలక్ష్మి. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ, వార్డులో రహదారి సక్రమంగా లేదని పిచ్చి మొక్కల తో పాటు రోడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ విషయంపై వెంటనే స్పందించి అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ ను కోరినట్లు ఆమె తెలిపారు. ఎనిమిదో వార్డులో గల మారుతి నగర్ లో సైడ్ డ్రైనేజీలతో పాటు రోడ్డు వ్యవస్థ సరిగా లేక ప్రజలు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారని, పిచ్చి మొక్కలు ఎక్కువగా పెరగడం వల్ల విషపురుగులతో భయాందోళన చెందుతున్నారని వెంటనే ఆ సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ వార్డు అధ్యక్షురాలిగా కమిషనర్ ను కోరడం జరిగిందని పిడుగు భాగ్య తెలిపారు. వర్షాకా లంలో వార్డు ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ముఖ్యంగా రోడ్లు సక్రమంగా లేకపోవడంతో బురదలో ప్రయా ణం చేయాల్సి వస్తుందని అంతేకా కుండా పిచ్చి మొక్కలతో ఉండటం వలన పాములు తిరుగుతున్నాయని స్ట్రీట్ లైట్లు సక్రమంగా లేవని వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ యూత్ నాయకులు సజ్జ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సుడా అభివృద్ధి పనులు కార్యకలాపాలపై సమీక్ష

**పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశం**

**నగరంలో మిగిలిపోయిన సుందరీకరణ పనులు చేపట్టాలని నిర్ణయం**

**సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ ప్రఫుల్ దేశాయ్**



**కరీంనగర్, సెప్టెంబర్ 18(నినాదం)** శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కార్యకలాపాలపై సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,సుడా వైస్ చైర్మన్,మున్సిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ సమీక్ష నిర్వహించారు.సుడా కార్యాలయంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు.ముఖ్యంగా కరీంనగర్ నియోజకవర్గంతో పాటు, చొప్పదండి,మానకొండూర్ నియోజకవర్గాలలో పలు అభివృద్ధి పనులకు నిధుల కేటాయింపు నగరంలో మిగిలిపోయిన పలు కూడళ్ల సుందరీకరణ సుడా పరిధిలో చేపట్టబోయే నూతన లేఅవుట్లు తదితర అంశాలపై చర్చించినట్లు నరేందర్ రెడ్డి తెలిపారు.సుడా కమర్షియల్ బిల్డింగ్ మరియు ఐడీఎస్ఎంటి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.సుడా పరిధిలో నూతన లేఅవుట్లు ఏర్పాటు చేయాలని అందుకు గతంలో గుర్తించిన ప్రాంతాలపై రెవెన్యూ, ల్యాండ్ సర్వే మరియు సంబంధిత అధికారులతో కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసి నివేదిక తయారు చేసి లేఅవుట్లు చేయాలని నిర్ణయించినట్లు నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.వన్ టౌన్ పోలీస్టేషన్ ఎదురుగా చొక్కారావు ఐల్యాండ్ పక్కన ఉన్న ఐల్యాండ్ సుందరీకరణ చేయాలని నగరలోని ప్రధాన రోడ్లలో గల నాలాల బ్రిడ్జిలపై ఇరువైపులా హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులో బ్రిడ్జి మాదిరిగా ప్లాంట్స్ తో సుందరీకరణ చేయాలని నిర్ణయించామని నరేందర్ రెడ్డి తెలిపారు.చొప్పదండి నియోజక వర్గంలోని కొక్కెరకుంట కోనాయపల్లి రోడ్డుకు నిధులు కేటాయించడం జరిగిందని ఇంకా పలు అభివృద్ధి పనులు మరియు సుడాకు అభివృద్ధి చార్జీలు కట్టని పెట్రోల్ బంకులకు నోటీసులివ్వాలని కమర్షియల్ గా నడుపుతూ సుడా అభివృద్ధి పన్నులు చెల్లించని ఫామ్ లకు కూడా నోటీసులివ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు నరేందర్ రెడ్డి తెలిపారు.ఈ సమావేశంలో సీపీవో ఆంజనేయులు,ఎస్ఈ రాజ్ కుమార్,ఈఈ రొడ్డ యాదగిరి,డిఈఈ రాజేంద్ర ప్రసాద్, టీపీవో శ్రీధర్ ప్రసాద్,టీపీఎస్ సంధ్య, అజ్మల్ తదితరులు పాల్గొన్నారు.

## విలాసాగర్‌లో పోలీసుల కార్డన్ సెర్చ్

**30 ట్రాక్టర్లను సీజ్ చేసిన పోలీసులు**

**అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు**

**హుజురాబాద్ ఏసీపీ వాసంశెట్టి మాధవి**





**జమ్మికుంట, సెప్టెంబర్ 18 (నినాదం) :** జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామంలో గురువారం ఉదయం సుమారు నాలుగు గంటల నుండి పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. కోడి కూయక ముందే పోలీసుల బూట్ల చప్పుడుతో గ్రామస్తులు నిద్రలేచారు. ఏం జరుగుతుందో ఏమైందో అని గ్రామస్తులు ఆందోళన చెందారు. సుమారు 50 మంది పోలీసులు పదిమంది అధికారులు గ్రామాన్ని పూర్తిగా జల్లెడ పట్టారు. గ్రామంలోని ప్రతి వీధిలో పోలీసు బలగాలు తిరుగుతూ గ్రామంలో ఉన్న ట్రాక్టర్ల యజమానులను పిలిపించి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న పదిహేను ట్రాక్టర్లతో పాటు సరైన ధ్రువపత్రాలు లేని మరొక 15 ట్రాక్టర్లను పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి మాట్లాడుతూ,కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు హుజురాబాద్ డివిజన్ పరిధిలోని విలాసాగర్ గ్రామంలో కార్డన్ సెర్చ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడుతూ, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని మైనర్లకు వాహనాలు ఇస్తే కేసులో నమోదు చేస్తామని హెచ్చరించారు. అధికారుల అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కేసులు నమోదు చేస్తామని ప్రతి ట్రాక్టర్కు కచ్చితంగా సరైన ధ్రువపత్రాలు ఉండాలని లేకపోతే సంబంధిత శాఖ అధికారులకు ట్రాక్టర్లు అప్పగించడం జరుగుతుందని తెలిపారు. అతిగా స్పీడుతో ట్రాక్టర్లను డ్రైవర్లు ఇష్టారాజ్యంగా నడుపుతున్నట్లు ఫిర్యాదులు అందాయని అధిక స్పీడ్ తో ప్రయాణం చేయడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని డ్రైవర్లు అప్రమత్తంగా వాహనాన్ని నడపాలని అప్పుడే ప్రమాదాలు జరగకుండా ఉంటాయని తెలిపారు. అనంతరం ట్రాక్టర్లను జమ్మికుంట పోలీస్ స్టేషన్ కు తరలించి కేసులు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ సిఐ ఎస్ రామకృష్ణ గౌడ్, రూరల్ సీఐ లక్ష్మీనారాయణ ఇల్లంతకుంట ఎస్సై రాజకుమార్ వీణవంక ఎస్ఐ తిరుపతి హుజురాబాద్ ఎస్సై రాధాకృష్ణ తోపాటు స్పెషల్ పార్టీ పోలీసులు స్థానిక పోలీసులు సుమారు 50 మంది పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు వెళ్లి.. అనంత లోకాలకు

**డీసీఎం వ్యాన్ ఢీకొని యువకుడు మృతి**

**కొండపాకలో అలుముకున్న విషాద ఛాయలు**



**జమ్మికుంట, సెప్టెంబర్ 18 (నినాదం) :** బంధువుల లో ఒకరు మృతి చెందగా వారి అంత్య క్రియలకు వెళ్లి తిరిగి వస్తుండగా డీసీఎం వ్యాన్ ఢీకొనడంతో యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం వీణవంక మండలంలోని కొండపాక గ్రామానికి చెందిన కొలుగూరి నవీన్(22) అనే యువకుడు జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో తమ కుటుంబ సభ్యులు మృతి చెందగా అంత్యక్రియలకు వెళ్లాడు. తిరిగి తన ద్విచక్ర వాహనంపై స్వగ్రామం కు వెళ్తుండగా శాంతినగర్ సమీపంలో డీసీఎం వ్యాన్ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి ఆరు నెలలకితమే కోరపల్లి గ్రామానికి చెందిన శ్వేతతో వివాహం జరిగింది. తాపీ మేస్త్రి గా పనిచేసే తన కొడుకు మృతి చెందడంతో తల్లిదండ్రులు బాలయ్య మధునమ్మ రోదనలు అందరినీ కలిసి వేసాయి. విషయం తెలుసుకున్న జమ్మికుంట సిఐ రామకృష్ణ గౌడ్ సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనతో వీణవంక మండలంలోని కొండపాక గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ఘనంగా ప్రభుత్వ విప్ జన్మదిన వేడుకలు



**వేములవాడ, సెప్టెంబర్ 18 (నినాదం) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ నియోజకవర్గ శాసన సభ్యుడు ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలను వేములవాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ శ్రేణులు గురువారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలో తెలంగాణ చౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో ప్రభుత్వ విప్ పాల్గొన్నారు. ఆది శ్రీనివాస్ 58వ జన్మదినం సందర్భంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 58 కిలోల భారీ కేక్ ను కట్ చేశారు. పలువురు నాయకులు భారీ గజమాలతో సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.

## రాజన్నను దర్శించుకున్న ప్రభుత్వ విప్



**వేములవాడ, సెప్టెంబర్ 18 (నినాదం):** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దర్శించుకున్నారు. గురువారం తన జన్మదినం సందర్భంగా ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ఆలయ ఈవో రమాదేవి, అధికారులు ఘన స్వాగతం పలికారు. స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అద్దాల మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం గావించగా, ఈవో రమాదేవి స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి, ప్రసాదం అందజేశారు.

**ఎమ్మెల్యేను సన్మానించిన ఆలయ ఉద్యోగులు..** వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆలయ ఉద్యోగుల యూనియన్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సత్కరించారు. రాజన్న దర్శనానికి వచ్చిన ఎమ్మెల్యేను దేవస్థానం చైర్మన్ గెస్ట్ హౌస్ లో కలిసిన ఉద్యోగుల సంఘం నాయకులు శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి ఆది శ్రీనివాస్ చేస్తున్న కృషి, అంకితభావం, సేవలను కొనియాడుతూ రాత పూర్వక మెమొంటో బహూకరించారు.

## జోష్ నింపిన అల్ఫోర్స్ బతుకమ్మ సంబురాలు



**కరీంనగర్, సెప్టెంబర్ 18(నినాదం) :** పండుగల ద్వారా సుఖ సంతోషాలతో పాటు అష్టైశ్వర్యాలు కలుగుతాయని పండుగ వాతావరణం సమాజంలో నూతన ఉత్సాహాన్ని నింపుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీ టాట్స్ ప్రాంగణంలో తెలంగాణ కళావైభవాన్ని చాటి చెప్పే విధంగా ఆకర్షణీయంగా ఏర్పాటు చేసినటువంటి బతుకమ్మ ఉత్సవ్ కు ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి దుర్గ మాత చిత్రపటానికి పూజా కార్యక్రమాన్ని నిర్వహించి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బతుకమ్మ ఉత్సవాలు తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని చాటి చెప్తుందని సమాజంలో ఆనంద ఉత్సవాలకు బీజం వేస్తుందని తెలిపారు. ఈ పండుగకు తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకత ఉన్నదని ఈ పండుగ దేశ విదేశాల్లో రెట్టింపు ఉత్సాహంతో నిర్వహించుకోవడం చాలా హర్షించదగ్గ విషయమని ఈ పండగ పల్లె వాతావరణం కళ్లకు కట్టే విధంగా కళకు నిదర్శనమని అభివర్ణించారు. బతుకమ్మ పండుగ అనగానే అందరికీ గుర్తుకొచ్చేది పల్లె పాటలు, కోలాటాలని తెలిపారు. నేటి కాలంలో సాంకేతిక పరిజ్ఞానం పెరిగినప్పటికీ బతుకమ్మ ఉత్సవాలు యొక్క వైభవం తరగకపోవడం పండుగ గొప్పతనమని అని చెప్పారు ఇంటి ఆడబిడ్డగా కొలిచే బతుకమ్మను వాడ వాడలా, పల్లెల్లో, పట్టణాల్లో, నగరాల్లో, మహానగరాల్లో మహిళల ందరూ చాలా చక్కగా సమూహంగా ఏర్పడి దేదీప్యమానంగా బతుకమ్మ దీవెనలు వెల్లివిరిసే విధంగా అమ్మవారి యొక్క ఆశీస్సులు పొందాలని ఆశయంతో బతుకమ్మ ఉత్సవాలను చాలా వైబోపేతంగా నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.వేడుకలలో భాగంగా చిన్నారులు ఆడిన బతుకమ్మ విధానం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ముఖ్యంగా వివిధ రూపాలలో బతుకమ్మలను తయారు చేసి ఆహుతులను ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలని వసతిగృహ వర్కర్ల సమ్మె

**సమస్యలు పరిష్కరించాలని వసతి గృహ వర్కర్ల సమ్మె**



**మహదేవపూర్ సెప్టెంబర్ 18, (నినాదం):** తమ సమస్యలు పరిష్కరించి కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు అందించాలని వసతి గృహ వర్కర్లు సమ్మె చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని గిరిజన బాలుర సంక్షేమ వసతి గృహం ముందు నిరవధిక చేపట్టారు. సమాన పనికి సమాన వేతనం అందించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. గత 30 సంవత్సరాలుగా చాలీచాలని జీతాలతో తాము కాలం వెళ్లదీస్తున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 64 జీవోను వెంటనే రద్దు చేయాలని ఆ జీవో వల్ల వివిధ కేటగిరీలో పనిచేస్తున్న వర్కర్లకు తీవ్రంగా నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. 212 జీవో సవరించి 2014 వరకు ఐదు సంవత్సరాల సర్వీసున్నవారు పర్మినెంట్ చేసి జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలని ఈ విషయంలో మంత్రి శ్రీధర్ బాబు కల్పించుకొని తమ సమస్యలను పరిష్కరించాలని వేడుకున్నారు. అనంతరం గ్రామంలో ర్యాలీ తీసి తహసీల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సమ్మెకు ఆదివాసి జేఏసీ జిల్లా అధ్యక్షుడు కుడుమేక సమ్మయ్య, సిఐటియు నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ వసతి గృహాల వర్కర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు తులసీరామ్, శ్రీనివాస్, కిషన్, జావిద్, ఖదీర్, వెంకటలక్ష్మి, శ్యామల, సత్తమ్మ, లక్ష్మి తో పాటు పలువురు వసతి గృహ వర్కర్లు పాల్గొన్నారు.

# చదువుతోనే అన్ని సాధ్యం

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్లగొండ ప్రతినిధి సెప్టెంబర్ 17 (నినాదం) :** చదువు ద్వారానే అన్ని సాధ్యమవుతాయని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం ఆమె నల్లగొండ జిల్లా, పెద్దవూర మండల కేంద్రంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల స్టోర్ రూమ్ ను వంటగదిని, పరిసరాలను పరిశీలించారు. అనంతరం భోజనం చేస్తున్న విద్యార్థులతో ఆమె ముఖా ముఖీ మాట్లాడారు. విద్యార్థినులు బాగా చదువు కోవాలని, తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలను చదివిస్తారని, తల్లిదండ్రుల కష్టానికి తగినట్లుగా విద్యార్థినిలు సైతం బాగా చదివితే భవిష్యత్తులో సమాజంలో మంచి స్థానంలో ఉంటారని, చదువుతోనే అన్ని సాధ్యమవుతాయని అన్నారు. ఇంగ్లీషు భాషపై పట్టు సాధించాలని, ఇంగ్లీషుపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ఇంగ్లీష్ వల్ల ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడికి వెళ్లినా రాణించవచ్చని అన్నారు. ఆరోగ్యానికి పౌష్టికాహారం తీసుకోవాలని, తప్పనిసరిగా గుడ్లు తినాలని అన్నారు. మినీ గురుకులానికి అప్రోచ్ రోడ్డు కావాలని కోరగా మంజూరు చేశారు. అంతేకాక విద్యార్థులకు ఆట వస్తువులను మంజూరు చేశారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ పెద్దవూర ఎంపీడీవో కార్యాలయంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద చేపట్టిన గృహ నిర్మాణం పై సమీక్ష నిర్వహించారు. శనివారం నాటికి పీ ఎం ఆవాస్ యోజన కింద 30% గ్రౌండింగ్ పూర్తిచేయాలని ఆదేశించారు. ఆ తర్వాత జిల్లా కలెక్టర్ చలకుర్తి జవహర్ నవోదయ విద్యాలయను తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడి విద్యార్థులకు అందిస్తున్న భోజనము, విద్య, తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. బాగా చదవడం ద్వారా ఇంటర్మీడియట్ తర్వాత నీట్ వంటి పోటీ పరీక్షలలో మంచి ర్యాంకులు సాధించవచ్చని, అలాగే స్పెషలైజేషన్ కోర్సులలో మంచి మార్కులు సాధిస్తే ఆ సబ్జెక్టులో సైతం బాగా రాణించవచ్చని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లైబ్రరీని పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వెంట గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, పెద్దవూర తహసిల్దార్ శాంతి లాల్, ఎంపీడీవో ఉమాదేవి, ఎంఈఓ రాము, ఆర్ ఐ శ్రీనివాస రెడ్డి, పాఠశాలల ప్రిన్సిపాల్స్, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు ఉన్నారు.

# ఆవుకు అరుదైన శస్త్ర చికిత్స

**ఆవు కడుపులో నిలిచిపోయిన**
**90 కిలోల ప్లాస్టిక్ తొలగింపు**
**చికిత్స అనంతరం ఆరోగ్యంతో తిరుగుతున్న ఆవు**



**కోదాడ, సెప్టెంబర్ 18(నినాదం):** కోదాడలో అరుదైన శస్త్ర చికిత్స జరిగింది. ఆవు కడుపులో 90 కేజీల ప్లాస్టిక్ పదార్థాలు ఉండడంతో ఆవు మేతమేయలేని స్థితిలో ఉంది. అది గమనించిన యజమాని కోదాడ పట్టణంలోని పశు వైద్యశాలకు తీసుకొచ్చారు. అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పెంటయ్య ఆవుని పరీక్షించి, కడుపులో భారీ మొత్తంలో ప్లాస్టిక్ కవర్లు ఉన్నాయని, ఆవు కూడా ఐదు మాసాల గర్భంతో ఉందని అత్యవసరంగా శాస్త్ర చికిత్స అవసరమని, లేని పక్షంలో ఆవు ప్రాణానికి ప్రమాదం అని డాక్టర్ చెప్పడంతో సుడి ఆవుకు ఆపరేషన్ చేశారు. అనంతరం కడుపులో 90 కేజీల ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలు ఉండడంతో వాటిని తొలగించడం జరిగిందని తెలిపారు. 90 కేజీల పైన పేరుకుపోయిన ప్లాస్టిక్ మొత్తం తొలగించడానికి నాలుగు గంటల సమయం పట్టిందని డాక్టర్ అన్నారు. శస్త్ర చికిత్స చేసిన పశు వైద్య డాక్టర్లను పట్టణవాసులు అభినందనలు తెలిపారు. శస్త్ర చికిత్సలో కార్యక్రమంలో పశు వైద్య డాక్టర్ సురేంద్ర, కట్ల కొమ్మురాజిం డాక్టర్, శ్రీనివాస్ సిబ్బంది చంద్రకళ, సాగర్, అనిల్, నజీర్ థియేటర్ పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై సర్కారు ద్వంద వైఖరి



**హైదరాబాద్ సెప్టెంబర్ 18 ( నినాదం న్యూస్ ) :** జర్నలిస్టుల సమస్యల పరిష్కారం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని, కమిటీలు, కొత్త పాలసీల పేరుతో ఊరిస్తూ కాలయాపన చేస్తుందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య విమర్శించారు. తమ ప్రభుత్వం జర్నలిస్టులకు అండగా ఉంటుందని పదే పదే చెప్పడమే తప్ప, అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరగా ఏం చేశారో, ఎక్కడ అండగా ఉన్నారో పాలకులు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. గురువారం ఎల్బీనగర్ లో ఇటీవల ఎన్నికైన పలువురు టీడబ్ల్యూజేఎఫ్ కమిటీ నాయకులు రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ను మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో ఆసుపత్రి పాలైన జర్నలిస్టులకు వైద్యం అందిస్తున్నారా? ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి జర్నలిస్టులకు సాయం అందుతుందా? జర్నలిస్టుల కుటుంబాలు రోడ్డున పడుతున్నా పట్టించుకుంటున్నారా? కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా... ఇంత వరకు కొత్త అక్రిడిటేషన్ కార్డులిచ్చారా? చిన్న, మధ్య తరహా పత్రికలకు ఎంప్యానెల్ చేశారా జర్నలిస్టులకు అవార్డులు కాదు కదా, కనీసం సమయానికి ఆర్థికంగా ఆదుకుంటున్నారా? అని ప్రశ్నించారు. జర్నలిస్టులపై దాడులు జరుగుతున్నా, అక్రమ కేసులు బనాయిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, జర్నలిస్టులపై దాడులు చేసిన ప్రజాప్రతినిధులను రక్షిస్తున్న పోలీసులు తిరిగి జర్నలిస్టులపైనే తప్పుడు కేసులు పెడుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. సమాచార శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాటలు హామీలకే పరిమితమయ్యాయని, దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్నా అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలన్న చిత్తశుద్ధి ప్రభుత్వానికి లేదని అన్నారు. చిన్న పత్రికలు ఎంప్యానెల్ మెంట్ కోసం కేసీఆర్ ప్రభుత్వం కాలం నుంచి వేచి చూస్తున్నారని, కనీసం ఈ ప్రభుత్వం అయినా ఎంప్యానెల్ చేయడంలేదని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా గత కేసీఆర్ ప్రభుత్వ పాలన విధానాన్నే అనుసరిస్తుందని, అందులో ఎలాంటి మార్పు లేదని విమర్శించారు. జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ఇటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అటు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పదేపదే అనడం తప్ప, చేసింది శూన్యమని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, అక్రిడిటేషన్ జారీకి ప్రభుత్వం కొత్త పాలసీతో జీవో తీసుకురాబోతుందని, కొత్త జీవో ద్వారా అక్రిడిటేషన్ కార్డులను భారీగా తగ్గించబోతున్నట్లు తెలుస్తుందని, అదే జరిగితే వెంటనే రాష్ట్రవ్యాప్త ఆందోళన తప్పదని మామిడి సోమయ్య హెచ్చరించారు. టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులి పలుపుల ఆనందం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పొట్లపల్లి అశోక్ కుమార్ గౌడ్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ మల్లేష్ , రంగారెడ్డి జిల్లా కమిటీ ప్రతిపాదిత సభ్యుడు సానెం శ్రీనివాస్ గౌడ్, ఎల్బీనగర్ నియోజకవర్గం ఉపాధ్యక్షుడు రషీద్, అడ్వైజర్ కిరణ్ తదితరులతో పాటు పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## ప్రారంభానికి నోచుకోని
# గోపాల మిత్ర భవనం

**- సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ**



**డోర్నకల్/మరిపెడ సెప్టెంబర్ 18(నినాదం న్యూస్):** నీలికుర్తి గోపాలమిత్ర భవనం పూర్తి అయి దశాబ్ద కాలమవుతున్న ప్రారంభానికి నోచుకోలేదు. గోపాల మిత్ర భవనాన్ని ప్రారంభించాలని జిల్లా పశు వైద్యాధికారి కిరణ్ కుమార్ కి పలు అంశాలతో కూడిన వినతిపత్రాన్ని మరిపెడ మండలంలోని నీలికుర్తి పరిధిలోని నీలికుర్తి, ఆనేపురం, బాహెూజీ గూడెం ఉమ్మడి గ్రామాల పరిధిలో గోపాల మిత్ర భవనం నీలికుర్తి గ్రామంలో దశాబ్ద కాలం క్రితం మంజూరై భవనం పూర్తయిన నేటి వరకు గోపాల మిత్ర భవనం ప్రారంభం కాకుండా శిథిల వ్యవస్థలోకి వెళ్ళింది. కాబట్టి ఈ పరిధిలో ఉన్న గ్రామాలను రైతాంగాన్ని పశు సంపదని దృష్టిలో పెట్టుకొని తక్షణమే పశువు సంపదని కాపాడాలని గోపాల మిత్ర భవనాన్ని ప్రారంభించాలని తమరి దృష్టి సాధించి సమస్యను పరిష్కరించాలని సిపిఐ మరిపెడ మండల సమితి తరపున తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు ఎండి అబ్దుల్ రషీద్, పట్టణ కార్యదర్శి మల్లెపాక యాకన్న, నాయకులు వీరేందర్ తదితరులు పాల్గొన్నారు..

## లయన్స్ క్లబ్ సేవలు
# సమాజంలో విస్తరించాలి



**చింతపల్లి, సెప్టెంబర్ 18(నినాదం)** సమాజంలో లయన్స్ క్లబ్ సేవలను గ్రామ గ్రామాల విస్తరించాలని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. పీఏ పల్లిలో నూతనంగా ఏర్పాటు చేయబడిన లయన్స్ క్లబ్ ఆవిర్భావ సభలో గురువారం ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. లయన్స్ క్లబ్ సేవలు సమాజంలో విశిష్టమైనవి అని గుర్తు చేశారు. గ్రామీణ స్థాయిలో పేద, బలహీన వర్గాల అభ్యున్నతికి లయన్స్ క్లబ్ మరింతగా సేవలు విస్తరించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సామాజిక సేవలో లయన్స్ క్లబ్ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని, విద్య, ఆరోగ్యం, శానిటేషన్, పేద ప్రజల అవసరాల తీర్చడంలో సంస్థ చేసే సేవలు ఎంతో గొప్పవని కీర్తించారు. పీఏ పల్లిలో లయన్స్ క్లబ్ ప్రారంభం కావడం అభినందనీయమైన విషయని. సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరికీ సహాయం అందేలా లయన్స్ క్లబ్ సేవలు కొనసాగాలనిఆయన సూచించారు. పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించి అభినందించారు. అదేవిధంగా ఉత్తమ ఉపాధ్యాయులు, ఉత్తమ రైతులు, ఉత్తమ పారిశుధ్య కార్మికులను శాలువాతో ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. కాంగ్రెస్ నాయకులు, లయన్స్ క్లబ్ సభ్యులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## వాల్ పోస్టర్లు అతికిస్తే
# జరిమానా తప్పదు



**కోదాడ, సెప్టెంబర్ 18(నినాదం):** గోడలపై, కరెంటు స్తంభాలపై, బహిరంగ ప్రదేశాలలో మున్సిపాలిటీ పర్మిషన్ లేకుండా వాల్ పోస్టర్లు అతికిస్తే జరిమానా తప్పదని మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ సురేష్ అన్నారు. కోదాడ పట్టణంలోని ఫ్లైఓవర్ పై పోస్టర్ లు అతికించిన రెండు షాపులకు రూ.1000 చొప్పున పెనాల్టీ విధించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ... ఎట్టి పరిస్థితుల్లోను బహిరంగ ప్రదేశాల్లో గాని, ప్రభుత్వ భవనాల పైన గాని, ఎక్కడ కూడా ఎలాంటి వాల్ పోస్టర్లు, కరపత్రాలు అంటించకూడదని తెలిపారు. అతిక్రమించి పోస్టర్లు అతికించిన యెడల షాప్ యజమానులపై మున్సిపాలిటీ రూల్స్ ప్రకారం జరిమానాలు విధిస్తామని తెలిపారు.

# ఎస్టియుటిఎస్ కార్యవర్గం ఎన్నిక





**మహాదేవపూర్ సెప్టెంబర్ 18, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల ఎస్ టి యు టి ఎస్ ఉపాధ్యాయ ఉద్యోగ మండల కమిటీని జిల్లా శాఖ అధ్యక్షుడు కుర్రి ప్రవీణ్ ఆధ్వర్యంలో గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా ప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా రఘునాయక్, జిల్లా కమిటీ సభ్యులుగా రంగారావు, నాగరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పిఆర్సిని వెంటనే అమలు చేసి బకాయిలను విడుదల చేసి ఉద్యోగులను ఆదుకోవాలని అన్నారు. మండలంలోని పలు పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేతలు బీజేపీలో చేరిక



**నల్లబెల్లి సెప్టెంబర్ 18 (నినాదం):** నర్సంపేట నియోజకవర్గం, చెన్నారావుపేట మండలం పాపయ్యపేట అమ్రు తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోత్ బాలాజీ, జర్పుల బాలు మండల ఉపాధ్యక్షులు కందాల చంద్రమౌళి ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు దామరప్పుల శేఖర్ అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధి బీజేపీ ద్వారానే సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కిసరి సాంబరాజు బిజెవైఎం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, మరాఠీ ఉప్పలయ్య, మెర్గు యాకయ్య, మేర్గు నవీన్, తోటగిరి నారాయణ, బానోత్ నరేష్, పడిదం హరికృష్ణ, లావుడ్యా సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంపై అవగాహన కల్పించండి

**-సిడిపిఓ రాధిక రెడ్డి**



**మహాదేవపూర్ సెప్టెంబర్ 18, (నినాదం):** గర్భిణీలు బాలింతలు కిశోర బాలికలకు పౌష్టికాహారం పై అవగాహన కల్పించాలని మహాదేవపూర్ సిడిపిఓ రాధిక రెడ్డి అన్నారు. గురువారం మహాదేవపూర్ మహా ముత్తారం మండలాలలోని అంగన్వాడి టీచర్లకు పోషణ పదావు ట్రైనింగ్ ముగింపు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషణ మాసం కార్యక్రమాలు గ్రామపంచాయతీ లెవల్లో నిర్వహించాలని, గర్భిణిలకు బాలింతలకు, కిశోర బాలికలకు పౌష్టికాహారం పై అవగాహన కల్పించాలని ఆమె తెలిపారు. పోషక లోపాల నివారణ, రక్తహీనత పై అవగాహన పెంచుతూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరు పాలుపంచుకోని పోషణ మాసాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్లు, టీచర్లు పాల్గొన్నారు.

## వ్యాయామ
# ఉపాధ్యాయుల అలసత్వం



**మహాదేవపూర్ సెప్టెంబర్ 18, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో ఎస్జీఎఫ్ నిర్వహి స్తున్న క్రీడా పోటీలలో ప్రతిబా వంతులైన క్రీడాకారులను గుర్తించడంలో వ్యాయామ ఉపాధ్యాయులు అలసత్వం వహిస్తున్నారని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ ఆరోపించారు. మండల స్థాయి క్రీడలను ఎస్జీఎఫ్ గొప్పగా నిర్వహిస్తున్నప్పటికీ క్రీడా నైపుణ్యం కలిగిన విద్యార్థిని విద్యార్థులను ఆడించడంలోనూ మరియు క్రీడ నైపుణ్యాన్ని వెలికి తీయడంలోనూ వ్యాయామ ఉపాధ్యాయులు ఆసక్తి చూపడం లేదని, గతంలో పాఠశాలల్లో చదివిన యువకుల చేత క్రీడాఫోటోలు నిర్వహించడం మరియు పేరుకే క్రీడలు అనే విధంగా ఆడిస్తూ మండలంలో ఉన్న కొన్ని పాఠశాలలు గెలుపొందినట్లుగా పేర్లు రాసుకోవడం ప్రైవేట్ పాఠశాల నుండి చందాలు వసూలు చేసి వాళ్ళ మెప్పుకోసమే గెలుపులు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. రెండు రోజుల క్రీడా పోటీలను చూస్తే ఏమాత్రం వ్యాయామ ఉపాధ్యాయులు ఆడించకుండా కేవలం యువకుల చేత పాఠశాలల మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు.

# రైతాంగ యూరియా కోసం ఉదారత

**-మిర్యాలగూడ ఎమ్మెల్యే**
**సంచలన నిర్ణయం**



**నల్లగొండ ప్రతినిధి సెప్టెంబర్ 18 ( నినాదం) :** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. నియోజకవర్గంలోని రైతులకు ఉపయోగపడే కార్యక్రమం చేపట్టాలని భావించిన ఆయన తన కుమారుడి వివాహ రిసెప్షన్ కో సం ఖర్చుచేయాలనుకున్న రూ. 2 కోట్ల రూపాయల చెక్కును ముఖ్య మంత్రికి అందించారు. గురువారం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ నివాసం లో కలిసిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డితో పాటు కుటుంబ సభ్యులు, నల్గొండ లోక్‌సభ సభ్యులు కుందూరు రఘు వీర్ తో కలసివచ్చి ముఖ్యమంత్రిని కలిసి చెక్కును అందించారు. ఆ డబ్బును మిర్యాలగూడ నియోజక వర్గంలోని రైతుల కోసం ఖర్చు చేయాలని విజ్ఞప్తి చేశారు. నియోజక వర్గంలో దాదాపు లక్ష మంది రైతులకు ఒక్కొక్కరికి ఒక్కో యూరియా బస్తా ఉచితంగా అందజేయాలని కోరారు. లక్ష్మారెడ్డి తన కుమారుడు సాయి ప్రసన్న వివాహ రిసెప్షన్ మిర్యాలగూడలో నిర్వహించాలని భావించినప్పటికీ దాన్ని రద్దు చేసుకుని ఆ డబ్బును రైతుల కు ఉపయోగ పడే కార్యక్రమం చేయాలన్న నిర్ణయానికి వచ్చారు. రై తులకు ప్రయోజనం కలిగించే ఒక మంచి నిర్ణయం తీసుకున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని, వారి కుటుంబ సభ్యులను ముఖ్య మంత్రి అభినందించారు

# సదరం కేసులను వచ్చే నెలలోపు పరిష్కరించాలి

**-కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**మిర్యాలగూడ ప్రతినిధి సెప్టెంబర్ 18 ( నినాదం) :** పెండింగ్ లో ఉన్న సదరం కేసులను వచ్చే నెలలోపు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డిని ఆదేశించారు. గురువారం నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభు త్వ ప్రధాన ఆసుపత్రిలో నిర్వహించే సదరం శిబిరాన్ని సందర్శించారు. సదరం క్యాంపు లను ఆసుపత్రిలోని పాత భవ నంలో నిర్వహిస్తుండగా, నూతన భవనంలోకి మార్చాలని ఇదివరకే జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అయితే కొత్త భవనానికి సంబంధించిన పార్టీషన్ ,ఎలివేషన్ పనులవల్ల శిబిరం మార్పు సాధ్యమా కాలేదని డిఆర్డిఓ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. పాత భవనంలోని ఇబ్బంది లను దృష్టిలో ఉంచుకొని కొత్త భవనంలో సదరం క్యాంపుల నిర్వహణ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అంతేకాక పెండింగ్‌లో ఉన్న 2564 సదరం దరఖాస్తులను పరిశీలించి వచ్చే నెల నాటికి క్యాంపులనిర్వహణ, పరిష్కారం పూర్తిచేయాలన్నారు.

## నాటు సారా స్థావరలపై దాడులు
### ఆరుగురిపై కేసు



**నల్లబెల్లి సెప్టెంబర్ 18(నినాదం):** ఉమ్మడి వరంగల్ జిల్లా డిప్యూటీ కమిషనర్ అంజన్న రావు ఆదేశాల మేరకు, నాటు సారా నిర్మూలనకై చేపట్టిన ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా ఈ రోజు నల్లబెల్లి మండలం నందిగామ, రేలకుంట గ్రామాలలో నాటు సారా తయారీ స్థావరాలపై ఆకస్మిక దాడులు నిర్వహించబడ్డాయి. ఈ దాడులలో ఆరుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేసి, 45 లీటర్ల నాటు సారా స్వాధీనం, అలాగే 1,900 లీటర్ల చక్కెర పానకం ధ్వంసం చేయడం జరిగింది. ఈ ఆపరేషన్లో వరంగల్ రూరల్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ మురళీధర్, వరంగల్ జిల్లా ఎన్ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి, నర్సంపేట ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డి, వరంగల్ రూరల్ టాస్క్ ఫోర్స్ సీఐ రమేష్ చందర్, ఎన్ఫోర్స్‌మెంట్ సీఐ నాగయ్య, ఎస్సైలు రమ, శిరీష, స్థానిక పోలీస్ ఎస్ఐ గోవర్ధన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుంది

**కోదాడ, సెప్టెంబర్ 18(నినాదం):** బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. అనంతగిరి మండలం బొజ్జగూడెం తండా గ్రామానికి చెందిన భానోత్ కోటేశ్వరరావు సిపిఐ పార్టీ నుండి తిరిగి బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా కోదాడ పట్టణంలో మాజీ ఎమ్మెల్యే కోటేశ్వరరావుకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. మల్లయ్య యాదవ్ ఆదేశాల మేరకు గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ గెలుపు కోసం కష్టపడి పని చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నల్ల భూపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుగులోతు శ్రీనివాస్, మండల నాయకులు భూక్యా కోటేశ్వరరావు, బెల్లంకొండ ఏడుకొండలు పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో
## స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం




**నల్లబెల్లి సెప్టెంబర్ 18 (నినాదం):** భారత ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నర్సంపేట బ్రాంచ్ ఆధ్వర్యంలో ద్వారకపేట రోడ్డులో స్వచ్ఛతా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ హవేలీ రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలి. మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా సమాజం ఆరోగ్యవంతంగా మారుతుంది అని పేర్కొన్నారు. కార్యక్రమంలో వరంగల్ రీజనల్ ఆఫీస్ ఆర్.ఎ.బి.డి అధికారి జీవన్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నర్సంపేట బ్రాంచ్ మేనేజర్ బాలాజీ, వరంగల్ జిల్లా ఎల్.సి. కౌన్సిలర్ భాస్కర చారి, సి.ఎఫ్.ఎల్. కౌన్సిలర్ నరేష్ వెంకన్న, హారిక బ్యాంకు మిత్ర అడ్డగట్ల శంకర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సబ్‌స్టాఫ్ రమేష్తో పాటు బ్యాంక్ మిత్రులు, బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల ఖాళీలను వెంటనే భర్తీ చేయండి

**-అదనపు కలెక్టరుకు బీసీ పొలిటికల్ జెఎసి వినతి**



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 18 (నినాదం)** జిల్లాలో ఖాళీగా ఉన్న రేషన్ డీలర్ల భర్తీ కోసం వెంటనే నోటిఫికేషన్ ఇవ్వాలని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ కారణాలతో అనేక మంది రేషన్ డీలర్లు లేరని, మరి కొంత మంది 6 ఏ కేసులపై సస్పెన్షన్ లో ఉన్నా రన్నారు. రేషన్ షాపులు ఎవరి పేరుపై ఉంటున్నా యో వారే అందుబాటులో ఉంటూ ప్రజల కు నిత్యావసర సరుకులు అందించాలని, అలాకాకుండా లైసెన్స్ తమ పేరుపై పెట్టుకొని ఇతరులతో రేషన్ షాపులను కొనసాగిస్తున్నారని పేర్కొ న్నారు. ప్రభుత్వం ప్రజలకు పంపిణీ చేసు ్న సరుకులను అందించాల్సిన బాధ్యత లో ఉండాల్సిన వారు తప్పుడు మార్గంలో ఉంటున్నారని, అలాంటి వారిపై దృష్టి పెట్టి తగిన చర్యలు తీసుకోవాలని డిమాం డ్ చేశారు. అలాంటి వారి స్థానంలో కొత్త వారిని నియమించాలని ప్రజా పంపిణీ వ్యవస్థను సక్రమంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రేషన్ షాపుల ద్వారా ప్రజలకు అందాల్సిన సరు కుల విషయంలో ప్రజా పంపిణీ వ్యవస్థ సక్రమంగా జరగాలన్నది బీసీ పొలిటికల్ జేఏసీ ఉద్దేశమని, రేషన్ డీలర్లకు బీసీ పొలిటికల్ జేఏసీ వ్యతిరేకం కాదని, గతంలో రేషన్ డీలర్లకు వేతనాలు పెంచా లని బీసీ పొలిటికల్ జేఏసీ పోరాటం చేసిందని గుర్తు చేశారు. తక్షణమే రేషన్ డీలర్లలో ఉన్న అవకతవకలను సరిచేసి తప్పుడు మార్గంలో ఉన్న వారిపై చర్యలు తీసుకొని ప్రజా పంపిణీ వ్యవస్థలో ఖాళీగా ఉన్న రేషన్ డీలర్ల పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని బీసీ పొలిటికల్ జేఏసీ తరపున ఆయన అధికారులను కోరారు. అదనపు కలెక్టర్ ఈ విషయంపై సానుకూలంగా స్పందించారని రాచాల తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, కొత్తకోట మండల అధ్యక్షులు అంజన్న యాదవ్, మదనాపూర్ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు, నాగరాజు, యశ్వంత్, రాములు, రంగన్న, నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రేమికుల ఇల్లు ధ్వంసం



**ఎల్కతుర్తి, సెప్టెంబర్ 18(నినాదం న్యూస్):** అమ్మాయిని ప్రేమించి లేపుకుపోయాడని అబ్బాయి ఇంటికి వెళ్లి ఇల్లు ధ్వంసం చేసిన సంఘటన మండలంలోని సూరారం గ్రామంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్సై అక్కినేపల్లి ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల మేరకు, అదే గ్రామానికి చెందిన. అమ్మాయి సింగర్ వేణి రమ్య18 సంవత్సరాలు, అదే గ్రామానికి చెందిన అబ్బాయి, కోడె శ్రీశైలం ప్రేమ వివాహం చేసుకున్నాడు. అమ్మాయిని ప్రేమించి తీసుకుపోయాడని, ఆగ్రహం చెందిన అమ్మాయి తరపున బంధువులు సింగర వేణి రాజకుమార్, నితిన్, కోమల, కళ్యాణి, లచ్చులు, కుమార్, రాములు, కలిసి తాళం వేసిన ఇంటిని తలుపులు పగలగొట్టి ఇంటిలో ఉన్న ఎల్ఈడి టీవీ, కూలర్, గొడ్డలి గడ్డపారలతో ధ్వంసం చేసినారని, తమను కూడా చంపడానికి ప్రయత్నించారని, అబ్బాయి తల్లి కోడె రాధా ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## జర్నలిస్ట్ "సంతోష్ రాజ్" పుట్టినరోజున సమాజ కార్యం



గోదావరిఖని సెప్టెంబర్ 18(నినాదం) మీడియా ఫైర్ బ్రాండ్ "గద్దం" కలం సేవలు విశిష్టం అని డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (డీజేఎఫ్) జిల్లా జాయింట్ సెక్రెటరీ డాక్టర్ రవికుమార్ నాగండ్ల అన్నారు. ఈ మేరకు గురు వారం జర్నలిస్ట్ గద్దం సంతోష్ రాజ్ గౌడ్ జన్మదినం సందర్భంగా తన మిత్ర బృందం వివిధ సమాజ కార్యక్రమాలను చేపట్టారు. నిరుపేదలకు అన్న దానం చేశారు. కోదండ రామాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ భాగ్ ప్రదేశాలలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా పలువురు పాత్రికేయులు మాట్లాడుతూ..... సమాజంలో జరుగుతున్న మంచి చెడును ప్రజలకు తెలియజేస్తూ, ప్రజా సమస్యలను సంబంధిత అధికార యంత్రాంగానికి చేరవేస్తూ, మోసపూరిత అంశాలలో ప్రజలను చైతన్య పరుస్తూ తన దైన శైలిలో వార్తా కథనాలు అందిస్తున్న వార్తా దినపత్రిక పెద్దపల్లి జిల్లా స్టాఫర్ సంతోష్ రాజ్ కలం సేవలు అమోఘమని ప్రశంసించారు. ఈ వేడుకలలో పాత్రికేయులు పూసాల రవికుమార్, తడి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఊపిరి ఉన్నంతవరకు ప్రజాసేవే మా లక్ష్యం..



గోదావరిఖని సెప్టెంబర్ 18 (నినాదం): ఊపిరి ఉన్నంతవరకు ప్రజాసేవే పరమావధి అని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ మేరకు గురువారం నియోజకవర్గం పరిధిలోని బసంత్ నగర్ గ్రామంలో మక్కాన్ సింగ్ సేవా సమితి అధ్యక్షురాలు మనాలి ఠాకూర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా మెడికల్ క్యాంపు ప్రారంభ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై తన సహాసోదరి గ్రీన్ రిబ్బన్ కటింగ్ చేసి క్యాంప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ...... ప్రజల శ్రేయస్సుకే నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో, ప్రాంతాలలో ఉచితంగా మెడికల్ క్యాంపులు నిర్వహించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్నామని ఆనందం వ్యక్తం చేశారు. తనని నమ్మి ఓటు వేసి గెలిపించిన ప్రజల కోసం ప్రజల శ్రేయస్సు కోసం వారి నమ్మకం నిలబెట్టడం కోసం రామగుండం పునర్వైభవం తీసుకురావడానికి అహర్నిశలు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరి కళ్ళల్లో ఆనందం చూసే విధంగా ప్రజా పాలన సాగించడం తన బాధ్యత అని తెలిపారు.

## డీజేఎఫ్ జాయింట్ సెక్రెటరీగా నాగండ్ల..

### -డీజేఎఫ్ జాయింట్ సెక్రెటరీగా డాక్టర్ నాగండ్ల రవికుమార్



గోదావరిఖని సెప్టెంబర్ 18 (నినాదం): డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (డీజేఎఫ్) జాయింట్ సెక్రెటరీగా డాక్టర్ రవికుమార్ నాగండ్ల ఎన్నికైనందున పలువురు అభినందనలు వెల్లువ అవుతున్నాయి. ఈ మేరకు గురువారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఎన్నిక అనంతరం ఆ ఫెడరేషన్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి కార్యవర్గ సభ్యులు అందరూ కలిసి ఘనంగా సత్కరించారు. సత్కారం అందుకున్న రవికుమార్ మీడియాతో మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై ప్రజాక్షేత్రంలో పోరాటం చేస్తానని అన్నారు. ప్రభుత్వంతో సంప్రదింపులు చేస్తూ పరిష్కరింపచేస్తా అని తెలిపారు. ప్రతి జర్నలిస్టుకు ప్రభుత్వ పరిధిలో ఇన్సూరెన్స్(ప్రమాద బీమా) ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎలాంటి షరతులు లేకుండా ఉచిత బస్ పాస్, 75% రిఆఫరేషన్ తో దేశమంతా తిరిగే విధంగా ట్రైన్ పాస్ ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ప్రతి జర్నలిస్టుకు అవసరం మేర ఇంటి నిర్మాణం కొరకు 100% సబ్సిడీతో 5 లక్షల రుణాలు మంజూరు చేయాలని కోరారు. జర్నలిస్టులతో పాటు తన కుటుంబానికి సైతం కార్పొరేట్ ఆసుపత్రుల్లో సైతం ఉచితంగా వైద్యం అందించే హెల్త్ కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తర్వాతనే డీజేఎఫ్ డిమాండ్లన్నింటిని జిల్లా మంత్రులకు, ఎమ్మెల్యేలకు మెమోరాండం సమర్పిస్తామని అన్నారు.

## ఇన్స్పెక్టర్, ఆయా పోస్టులకు దరఖాస్తులు స్వీకరణ

సుల్తానాబాద్, సెప్టెంబర్ 18 (నినాదం): ఇన్స్పెక్టర్,ఆయా పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఓదెల కాంప్లెక్స్ హెచ్ఎం పద్మ అన్నారు. పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం కొలనూర్ ఆర్ఎంపి పివిస్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో 2025,26సంవత్సరం నుండి ప్రీ ప్రైమరీ విద్య ప్రారంభమవుతున్నందున ఇన్స్పెక్టర్, ఆయా పోస్టులు కొరకు అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఓదెల కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయురాలు వి.పద్మ కోరారు.

# సంక్షేమ పథకాల్లో మేదరి కులస్థులకు ప్రాధాన్యత ఇవ్వాలి

**ఎస్టీ జాబితాలో చేర్చాలి**

**సబ్సిడీపై వెదురు బొంగులను అందించాలి**

**మేదరి సంఘం జిల్లా అధ్యక్షులు గైని రమేష్**

**జిల్లా కేంద్రంలో ఘనంగా ప్రపంచ వెదురు దినోత్సవ వేడుకలు**




జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం): ప్రపంచ వెదురు దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మేదరి సంఘం జిల్లా, అనుబంధ కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేదరి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా ఇంచార్జ్ రేపాల నరసింహ రాములు హాజరయ్యారు. మహిళ సంఘం ఆధ్వ ర్యంలో ముందస్తు బతుకమ్మ సంబరాలు, సర్వసభ్య సమా వేశం తదితర పలు అంశాలపై తీర్మాణాలు చేశారు. భూపాలపల్లి, కాటారంలలో నూతనంగా వెదురు డిపోలను ఏర్పాటు అయ్యేలా కృషి చేయాలని అధికారులను వినతి పత్రం ద్వారా కోరారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు గైని రమేష్, ప్రధాన కార్యదర్శి పెద్ది పృథ్వీలు మాట్లాడుతూ.. ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలల్లో మేదరి కులస్థులకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. జిల్లాలో గూడు లేని నిరుపేదలను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా కృషి చేయాలన్నారు. బీసీ వేల్ఫేర్ నుండి సబ్సిడీ రుణాలు అందించాలని, జిల్లా కేంద్రంలో మేదరి కులస్థులకు స్థలాన్ని మంజూరు చేసి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలన్నారు. జిల్లాలోని అటవీ ప్రాంతాల్లో వెదురు మొక్కలను ఎక్కువగా పెంచి మేదరి కులస్థులకు సబ్సిడీపై అందించాలని అన్నారు. వెదురు సౌలభ్యం లేక మేదరి కులస్థులు వృత్తిని నమ్ముకొని ఉన్నవారు అధిక ధరలకు అస్సాం, ఒరిస్సా రాష్ట్రాల నుండి వెదురు బొంగులను రూ.150/- చొప్పున కొనుగోలు చేయడం జరుగుతుందని, దీంతో వెదురు సరఫరా చేస్తున్న వారికి బాగానే ఉన్న వృత్తిని నమ్ముకొని అధిక ధరలకు వెదురును కొనుగోలు చేయడం మూలంగా లాభం తక్కువ వస్తుందని అన్నారు. కావున ప్రభుత్వం మేదరి కులస్థులను గుర్తించి సబ్సిడీ ద్వారా వెదురు అందించేలా చర్యలు చేపట్టాలని కోరారు. ప్లాస్టిక్ వాడకం రోజురోజుకు పెరుగుతున్న సందర్భంగా వెదురు ఉత్పత్తులను కొనుగోలు చేసేలా ప్రభుత్వం ప్రోత్సహించాలని, అందుకుగాను వెదురు వస్తువుల తయారీకి గాను జిల్లా కేంద్రంలో శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేసి సహకరించాలని అన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో మేదరి కులస్థులకు ప్రాధాన్యత కల్పించాలని కోరారు. అటవీ జాతి గడ్డి మొక్క అయిన వెదురు బొంగులతో జీవనం సాగిస్తున్న మేదరి కులస్థులను ఎస్టీ జాబితాలో చేర్చేలా కృషి చేయాలన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో మేదరి కులస్థులు ఎస్టీ, ఎస్సీ జాబితాలో ఉన్నారని అన్నారు. కేవలం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో బీసీ-ఏ జాబితాలో కొనసాగుతున్నారని తెలిపారు. దీంతో అన్ని రంగాలలో చాలా ఇబ్బందులు ఎదురుకోంటున్నారని అన్నారు. కావున తెలంగాణకు సమీపంలో ఉన్న మహారాష్ట్ర, ఛత్తీస్ ఘఢ్లలో ఎస్సీ జాబితాలో మేదరి కులస్థులు కొనసాగుతున్నారని, అక్కడి వారితో తెలంగాణ ప్రాంతంలో ఉన్న వారికి రక్తసంబంధాలు ఉన్నాయని అన్నారు. కావున పక్క రాష్ట్రాలలో ఉన్న విధంగా బీసీ-ఏ నుండి మార్చి ఎస్సీ లేదా ఎస్టీ జాబితాలోకి మార్చాలని డిమాండ్ చేశారు. అనంతరం ఇటీవల అనుబంధ సంఘాలైన యువజన సంఘం రాష్ట్ర కోశాధికారిగా ఎన్నికైన చిలువేరు శ్రీధర్, మహిళా సంఘం రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శిగా ఎన్నికైన వలిపిరెడ్డి అరుణలను మేదరి సంఘం ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానింపజేశారు. వారితో పాటు మేదరి సంఘం జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ పిల్లి రాయలింగు, ప్రచార కార్యదర్శి రేపాల శంకర్, జిల్లా గౌర అధ్యక్షులు పాడి రాజయ్య, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు బూర పద్మ, ప్రధాన క్యాదర్శి రేపాల వెంకటమ్మ, ఉద్యోగ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చింత రాజు, భూపాలపల్లి, మల్హర్రావు(తాడిచర్ల) మండలాల అధ్యక్షులు గైని చంద్రశేఖర్, రేపాల రమేష్, భూపాలపల్లి, కాటారం, మల్హర్రావు, గణపురం మండలాల ప్రధాన కార్యదర్శులు మసున సంపత్, మధిర రమేష్, రేపాల రాజశేఖర్, కూచనపల్లి శ్రీధర్, కాటారం మండల కోశాధికారి రేపాల రాజేశ్వర్, రేపాల లస్మయ్య, మధిర వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక భావంతో విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం



పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 17(నినాదం): సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశంలో నిర్వహించిన యజ్ఞ మహోత్సవ్ విరాట్ విశ్వకర్మ ఉత్సవ వేడుకలో రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఓబేదుల్లా కొత్వాల్ సాహెబ్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,అదనపు కలెక్టర్ లు డి.వేణు, జె.అరుణశ్రీ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్,జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్ యజ్ఞ మహోత్సవ్ విరాట్ విశ్వకర్మ చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో అధికారికంగా విశ్వకర్మ ఉత్సవాల ను నిర్వహిస్తున్నామని, విరాట్ విశ్వకర్మ దైవ రూపంగా, ఆధ్యాత్మికతో,భక్తిశ్రద్ధలతో, అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ ఉత్సవాలను నిర్వహి స్తున్నామని తెలిపారు. పూర్వకా లంలో అద్భుతమైన నైపుణ్యంతో విరాట్ విశ్వకర్మ వంటి మహనీయులు దైవసమానులు ఉన్నారని మన భవిష్యత్తు తరాలు తెలుసుకోవాలని, అందుకు ఇలాంటి ఉత్సవాలు దోహద పడతాయని అన్నారు. విశ్వకర్మ సంఘ నేతలు మాట్లాడుతూ,అధికారికంగా విశ్వకర్మ ఉత్సవాలను నిర్వహిస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా అధికారిక సెలవు ప్రకటించాలని సంఘ నాయకులు ప్రభుత్వాన్ని కోరా రు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి రంగారెడ్డి,జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది,ప్రజాప్రతినిధులు, విశ్వకర్మ కుల సంఘ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## తాహసీల్దార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 18 (నినాదం)** ప్రభుత్వ ఉద్యోగుల్లో అవినీతి ఆగడాలు ఆపడానికి ఏసీబీ కఠిన చర్యలు కొనసాగిస్తోంది. ప్రతి రోజూ ఎక్కడో ఒకచోట లంచగొండి అధికారులు పట్టుబడుతున్నా అవినీతి ఆగకపోవడం విచార కరం. తాజాగా వనపర్తి జిల్లా కొత్తకోట మండలంలోని తాహసిల్దార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు నిర్వహించి రెవెన్యూ విభాగానికి చెందిన ఇద్దరు అధికారులను అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే మండల పరిధిలోని నిర్వేన్ గ్రామానికి చెందిన ఒక రైతు తన ఇనాం భూమిని ఓఆర్ (ఆబ్జెక్షన్ రిజిస్టర్) చేసుకోవడానికి దరఖాస్తు చేసుకున్నాడు. అయితే ఆ ప్రాసెస్లో భాగంగా సంబంధిత తాహసిల్దార్ కార్యాలయంలో ఉండే ఆర్ఐ వాసు, డిప్యూటీ సర్వేయర్ నవీన్ రెడ్డి భూమి సరిచూడటానికి రూ.40 వేల లంచం డిమాండ్ చేశారు. దీంతో బాధిత రైతు నేరుగా ఏసీబీని ఆశ్రయించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు గురువారం ఏసీబీ అధికారులు ఉచ్చు వేసి రెవెన్యూ అధికారులకు రూ.40 వేలు ఫోన్ పే ద్వారా వేయాలని సూచించారు. రైతు ఏసీబీ అధికారుల వ్యూహరచన మేరకు డబ్బులు ఫోన్ పే వేశారు. అనంతరం వారిని అదుపులోకి తీసుకుని కఠినంగా విచారించారు. ఈ కేసులో సేకరించిన ఆధారాలను బట్టి ఇద్దరు అధికారులపై లంచం నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసినట్లు ఏసీబీ డీఎస్పీ బాలకృష్ణ వెల్లడించారు. నిందితులను శుక్రవారం నాంపల్లి ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరచనున్నట్లు తెలిపారు. ఏసీబీ డీఎస్పీ బాలకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరైనా లంచం అడిగితే భయపడకుండా వెంటనే మాకు ఫిర్యాదు చేయాలని, టోల్ ఫ్రీ నెంబర్ 1064 లేదా వాట్సాప్ ద్వారా కూడా సమాచారమివ్వవచ్చని సూచించారు. ఫిర్యాదుదారుల వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని, అవినీతి నిర్మూలనలో ప్రతి పౌరుడూ ధైర్యంగా ముందుకు రావాలని కోరారు. ఈ దాడిలో ఏసీబీ సీఐలు లింగస్వామి, కిషన్ నాయక్, ఎస్.కె. జిలానీతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.


## యూరియా పంపిణీని పరిశీలించిన ఆర్డీవో శ్రీదేవి

**మునుగోడు సెప్టెంబర్ 18 (నినాదం)** యూరియా కొరత లేకుండా చూడాలని సరైన ఆధారాలు ఉన్న రైతులకు యూరియా సరఫరా చేయాలని చండూర్ ఆర్డీవో శ్రీదేవి అన్నారు. గురువారం మునుగోడు మండల కేంద్రంలోని, పిఎసిఎస్ కార్యాలయాన్ని తనిఖీ చేసి యూరియా నిల్వలను, వినియోగాన్ని, పరిశీలించారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అవసరం నుంచి యూరియా వాడకూడదని ఆమె తెలిపారు. వారితో పాటు మండల తహసిల్దార్ నేలపట్ల నరేష్, మండల వ్యవసాయ అధికారి ఎస్ పద్మజ తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత చేప పిల్లలను పంపిణి చేయాలని మంత్రి శ్రీధర్ బాబుకు వినతి

### మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ పోతరవేని క్రాంతి



**మంథని టౌన్ సెప్టెంబర్ 18 (నినాదం):** తెలంగాణ ప్రభుత్వం మత్స్య కారుల కోసం అందించే ఉచిత చేప పిల్లల పంపిణీ ఆలస్యం అవుతున్నందున మత్స్యకారులు ఆందోళన చెందు తున్నారని త్వరగా చేప పిల్లల పంపిణీ జరిగేలా చూడాలని మత్స్య శాఖ జిల్లా డైరెక్టర్ పోతర వేని క్రాంతి గురువారం ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఉచిత చేప పిల్లలు సకాలంలో అందక మత్స్యకారు లు ఆందోళన గురవుతున్నారని త్వరగా చేప పిల్లల పంపిణీ జరిగేలా చూడాలని లేనిపక్షంలో నగదు బదిలీ చేపించాలని అలాగే మత్స్యకారులకు నూతన పథకాలు పెట్టి ఆర్థికంగా ప్రోత్సహించాలని ఆయన మంత్రి శ్రీధర్ బాబును కోరినట్లు తెలిపారు.


# భావితరాలకు స్ఫూర్తినిచ్చేది ఉపాధ్యాయులే

**-మంథని సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**



**మంథని సెప్టెంబర్ 18( నినాదం):** తమ బోధనా, జ్ఞానం ద్వారా గణనీయమైన ప్రభావాన్ని చూపి భావి తరాలకు స్ఫూర్తినిచ్చేది ఉపాధ్యాయులేనని మంథని సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ వర్గాన్ని ప్రోత్సహిస్తూ తెలంగాణా ప్రజా ప్రభుత్వం ఆదేశాల మేరకు మంథని మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో మండల విద్యాధికారి దాసరి లక్ష్మి ఆధ్వర్యంలో రాష్ట్ర, మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు సాధించిన పలు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమానికి ఆయన తో పాటు ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న హాజరై ఉత్తమ ఉపాధ్యాయు లకు మేమంటో, జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందించి ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాలల్లో అధునాతన బోధనా పద్దతులు అవలంబించి ఉత్తమ ఉపద్యాయులుగా అవార్డు సాధించటం అభినందనీయమని అన్నారు. మండల విద్యాధికారి దాసరి లక్ష్మి మాట్లాడుతూ, ఉపాధ్యాయు లంతా పాఠశాల స్థాయిలో చేస్తున్న కృషి ఫలి తంగా జిల్లా విద్యారంగంలో మంథని మండలం ముందుకెళుతుందని వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న గీట్ల భరత్ రెడ్డితో పాటు ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు సాధించిన బహూత్ కిషోర్(పిఎస్ తెనుగుగూడెం), ఈర్ల రమేష్ (పిఎస్ అడవిసోమన్ పల్లి), మద్ది రాము(స్వర్ణ పల్లి), ధనశ్రీ (వెంకటాపూర్), నారమల్ల లక్ష్మన్(జెబిఎస్), బోగే చంద్రశేఖర్ (గుంజపడుగు),ఈ. సురేష్(మల్లేపల్లి), శిరీష (ఉప్పట్ల), పద్మ(కుచిరాజ్ పల్లి), మాతంగి శ్రీదేవి(జీహెచ్ సి మంథని), వామనమూర్తి (యుపిఎస్ చిల్లపల్లి), కిన్నెర శ్రీనివాస్ (జడ్పి హెచ్ఎస్ బాలుర), సిఆర్పి స్వప్నలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కుమారస్వామి,ఎంపిఓ అనిల్ రెడ్డి, టీజీఈఆర్సి సలహాదారు శశిభూషణ్ కాచే, ఆర్టిఐ మెంబర్ మంథని సురేష్, కాంప్లెక్స్ హెచ్ఎంలు ఈదులపల్లి నరసింహారావు, డాక్టర్ జె.సురేష్ కుమార్, మోసం శ్రీనివాస్, ఉపాధ్యాయులు బోనాల రవీందర్, సిఆర్పి మల్లన్న,ఎర్రం శ్రీనివాస్, ఉపాధ్యాయ సంఘం నాయకులు, పలు ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న హెచ్ఎంకు వీడ్కోలు



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 17(నినాదం):** బదిలీపై వెళ్తున్న ప్రధానోపాధ్యాయుడు రాజేశం కు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. గురు వారం సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని ఎం పీపీ ఎస్ శ్రీరాములపల్లి యందు రెండు సంవత్సరాలుగా విధులు నిర్వహించి ఇటీవలబదిలీ అ యిన దుంపేటి రాజేశం కి ఆత్మీయ వీడ్కోలు స మావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ము ఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి ఆరేప ల్లి రాజయ్య హాజరై మాట్లాడుతూ,రెండు సంవ త్సరాలుగా విధులు నిర్వహించి పాఠశాల అభి వృద్ధికి కృషి చేశారని అన్నారు. అనంతరం గర్ల్స్ హైస్కూల్ హెడ్మాస్టర్ తోట దివాకర్ మాట్లాడు తూ, మండల ఆర్పిగా ఎంతో సేవలు అందించా రని, ఉపాధ్యాయుల ప్రేమానురాగాలు పంచుకోవ డంలో ముందు వరుసలో ఉన్నారని కొనియాడా రు. ఈ కార్యక్రమంలో ఏ ఏ పీ సి చైర్ పర్సన్ చి ట్టవేణి రవళి సదయ్య మాట్లాడుతూ, హెచ్ఎం రాజేశం కలివిడిగా ఉండి పిల్లలు అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్ర మానికి పాఠశాల హెచ్ఎం రూప అధ్యక్షత వహిం చగా, టీచర్స్ పంతం లత, ముని కుమార్ ,జైపాల్ రెడ్డి, శ్రీనివాసరావు, కిషన్, రమేష్ యుపిఎస్ చిన్న కల్వల హెడ్మాస్టర్ ఎల్లయ్య, సీఆర్పీలు రామచం ద్రం, మంజుల, అంగన్వాడీ టీచర్ భూలక్ష్మి, త ల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సిర్పూర్ - కాగజ్ నగర్ రైల్వే స్టేషన్లో వందే భారత్ హాల్టింగ్



**కొమురం భీం ఆసిఫా బాద్ ప్రతినిధి, సెప్టెం బర్ 18(నినాదం):** ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణం లోని రైల్వే స్టేషన్ లో గురువారం సికింద్రా బాద్ - నాగపూర్ వందే భారత్ సెమీ హై స్పీడ్ రైలు హాల్టింగ్ కాగా ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వారం రోజుల్లో నాలుగు రైళ్లకు హాల్టింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. సిర్పూర్ కాగజ్నగర్ రైల్వే స్టేషన్లో 60 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. అలాగే సిర్పూర్ టౌన్ లో పలు రైళ్లకు హాల్టింగ్ కల్పిస్తామని ఎంపీ హామీ ఇచ్చారు. సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ సికింద్రాబాద్ - సిర్పూర్ కాగజ్నగర్ మధ్య మరో కొత్త రైలును ప్రవేశపెట్టాలని, చర్లపల్లి - హౌరా వయా సిర్పూర్ కాగజ్నగర్ కొత్త రైలు మంజూరు చేయాలని ఎంపీ మరియు రైల్వే అధికారులను ఆయన కోరారు. ఏడాదికాలంగా తాను, ఎంపీ ఎంతో వ్యయప్రయాసల కోర్చి ఈ హాల్టింగ్ సాధించామని పట్టణ మరియు పరిసర ప్రాంతాల ప్రజలు వందే భారత్ ఎక్స్ప్రెస్ను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సంజీవయ్య కాలనీ వద్ద అండర్ బ్రిడ్జి మరియు చింతగూడ రైల్వే క్రాసింగ్, ఈస్గాం రైల్వే క్రాసింగ్ వద్ద ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి వడివడిగా అడుగులు పడుతున్నాయన్నారు.

## ప్రధాని మోడీ సారాధ్యమేదేశానికి శ్రీరామరక్ష


### టీచర్స్ ఎమ్మెల్సీ మల్కకొమురయ్య

### చిత్రలేఖనంలో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందజేత



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 18 (నినాదం):** ప్రధాని నరేంద్ర మోడీ సారాధ్యమే దేశానికి శ్రీరామ రక్ష అని టీచర్స్ ఎమ్మెల్సీ మల్కాకొమరయ్య స్ప ష్టం చేశారు. ప్రపంచ దేశాలు ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని ప్రశంసిస్తున్నాయని పేర్కొన్నారు. గురువారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో సేవాపక్వాడ్ అభి యాన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు బీజే పి మహిళా మోర్చాఆధ్వర్యంలో చిత్రలేఖనం పో టీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అ తిథిగా టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య హాజరై, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బ హుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,నరేంద్ర మోడీవికసిత్ భారత్ కార్యక్రమం ద్వారా 2047 నాటికి, భారతదేశాన్ని అగ్ర గామిగా నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నారని, మోడీ నాయకత్వంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత దేశం నాలుగో స్థానంలో నిలిచిందని తెలిపారు. వి ద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై మక్కువ పెం చుకొని, క్రీడారంగంలో సైతం భారతదేశాన్ని నంబ ర్ వన్ స్థానంలో నిలిపి,తమ ఉజ్వల భవిష్యత్తు ను నిర్మించు కోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమా ర్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ,బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అ శోక్ రావు, జిల్లా సేవే పక్వాడ అభియాన్ కన్వీనర్ నల్ల మనోహర్ రెడ్డి, కో కన్వీనర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, మహిళా మోర్చా కన్వీనర్ నిర్మల గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్,రమేష్,బిజెపి నా యకులు ఏగోళం సదయ్య గౌడ్, కొమ్ము తిరుపతి, పవన్, సతీష్, శ్రీనివాస్, విద్యార్థిని విద్యార్థులు పా ల్గొన్నారు.

## మిలాద్-ఉన్-నబి వేడుకల్లో అన్నదానం



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 18(నినాదం)** వనపర్తి జిల్లా కేంద్రంలోని చిట్యాల రోడ్డులో ఉన్న ఆదర్శనగర్ డబుల్ బెడ్రూం కాలనీలో గురువారం ముస్లిం సోదరులు మిలాద్ ఉన్ నబీ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకల సందర్భంగా కుల మతాలకతీతంగా ముస్లిం సోదరులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పండగ ఏదైనా అంద రూ కలిసిమెలిసి జరుపుకొని ఐకమత్యాన్ని చాటాలని ముస్లిం నేతలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఎండి.సలీం, మహ మ్మద్ అఖిల్ పాషా, ఎండి.నిరంజన్, ఎండి.ఖలీల్, అఫ్రోజ్, నిరంజన్, ఎండి.మైను, సోహెల్, సుభాన్, ఇమ్రాన్, సైముద్దీన్, ఉమేర్, అయాజ్, మహమ్మద్, ఫరాన్ తదితరులు పాల్గొన్నారు

## మక్కాన్ సింగ్ సేవా సమితి'


# అందరికి ఆపన్న హస్తం..!

**చేయూత అందించి సమస్యలు పరిష్కరించడమే ప్రధాన లక్ష్యం**

**కష్టసుఖాల్లో తోడుండే విధంగా కార్యక్రమాలు**

**ప్రజా ఆరోగ్యం కోసమే ఉచిత మెడికల్ క్యాంపులు**

**మక్కాన్ సింగ్ సేవా సమితి అధ్యక్షురాలు మనాలి ఠాకూర్**




**గోదావరిఖని సెప్టెంబర్ 18 (నినాదం) :** మక్కాన్ సింగ్ సేవా సమితి అందరికి ఆపన్న హస్తం అందిస్తుంది అని ఆ సేవా సంస్థ అధ్యక్షురాలు మనాలి ఠాకూర్ అన్నారు. ఈ మేరకు ఆ సంస్థ పేరుపైన గురువారం వసంత నగర్ వర్కర్స్ క్లబ్ నందు ఉచిత మెగా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. మెడి కవర్, మమత హాస్పిటల్ సౌజన్యంతో క్యాంపు ఏర్పాటు చేసినట్లు మనాలి తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు మనాలి ఠాకూర్ మాట్లాడుతూ...... ఇబ్బందులలో ఉన్న నియోజకవర్గ ప్రజలందరికీ చేయూత అందించి సమస్యలు పరిష్కరించడమే సేవా సమితి ప్రధాన లక్ష్యం అని తెలిపారు. కష్టసుఖాల్లో తోడుండే విధంగా నిత్యం మందులని కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆనందం వ్యక్తం చేశారు. మెడికల్ క్యాంపులో వివిధ రకాల టెస్టులు, ఉచితంగా మందులు అందించామని అన్నారు. ప్రజల కోసం పరితపించే ప్రజానాయకుడు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రజా పాలన అందించడం కోసం అహర్నిశలు పాటు పడుతున్నా డని ఆనందభాష్పాల కన్నీటి పర్యం తం అయ్యారు. మెడికల్ క్యాంప్ ఏర్పాటుకై తమ వంతుగా డాక్టర్లు అనిల్ కుమార్, మోహన్ రావు, రాజశేఖర్ రెడ్డి, లక్ష్మీ వాణి, నర్సులు, మెడికల్ స్టాఫ్ సహాయ సహకారాలు అందించడం పట్ల కృతజ్ఞతలు తెలి పారు. సుమారు ఒక వెయ్యి మందికి పైగా ప్రజలు ఉచిత మెడికల్ క్యాంపు వినియోగించుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు మనాలి ఠాకూర్.

# అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు


### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తిరుమలాయపాలెం మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు






**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 18:(నినాదం):** అర్హులైన నిరు పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి గురు వారం తిరుమలాయపాలెం మండలంలో అదనపు కలెక్టర్ పి శ్రీజతో కలిసి పలుఅభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మేకలతండలో 10లక్షలతో నిర్మించనున్న అంతర్గత సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు, మేడిదపల్లి గ్రామంలో 20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంత ర్గత సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు, 12లక్షల అంచనా వ్యయంతో నిర్మించ నున్న అంగన్వాడీ కేం ద్రం భవన నిర్మాణ పనులకు, తిమ్మక్క పేటలో 10లక్షలతో నిర్మించనున్న అంతర్గత సిమెంట్ రోడ్ల నిర్మాణాలకు మంత్రి శంకుస్థాపన చేశారు.మంత్రి పొంగు లేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కుక్కలతండా గ్రామంలో ఖమ్మం-వరంగల్ ఆర్అండ్‌బి రోడ్డు నుండి కుక్కలతండా వయా భూక్యాతండ వరకు 3కోట్ల 50 లక్షలతో నిర్మించనున్న బి.టి.రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని, ఇదే గ్రామంలో గతంలో 25లక్షలతో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం పూర్తిచేశామని, ప్రస్తుతం మరో 10లక్షలు మంజూ రు చేయడం జరిగిందని, గ్రామపంచాయతీ భవనానికి 20 లక్షలు, మంచినీటి పథకానికి 5.5లక్షలు మంజూరు చేసామ న్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం పేద ప్రజలకు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అ న్నారు. పేద ప్రజల ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, ఉగాది నుంచి నిరుపేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ, రాష్ట్ర వ్యాప్తంగా 11 లక్షల నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశామని తెలిపారు. రైతు భరోసా కింద పెట్టుబడి సహాయం ఎకరానికి 12 వేల రూపాయలకు పెంచడం జరిగిందని, గురుకులాల్లో చదివే పిల్లలకు 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జిలు పెంచామన్నారు. గత పాల కులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో పేదలను మోసం చేస్తే, మన ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో మొదటి విడతలో 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేశామని, మిగిలిన అర్హులకు కూడా తదుపరి విడుతలలో తప్పనిసరిగా ఇండ్లు మంజూరు చేస్తా మని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు మరో 3సార్లు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తా మన్నారు.ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదా రులకు నిధులు బ్యాంకు ఖాతాలలో జమ చేస్తు న్నట్లు తెలిపారు. అర్హులైన నిరు పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసే బాధ్యత ప్రభు త్వం తీసుకుందని అన్నారు. కార్యక్ర మం లో ఆర్ అండ్‌బి ఎస్ఇ యాకోబు, పీఆర్ఎస్ఇ జి. వెంకట్ రెడ్డి, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, తిరుమలాయ పాలెం మండల తహసీల్దార్ విల్సన్, ఎంపిడివో సిలార్ సాహెబ్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం
### పొంచి ఉన్న పెను ప్రమాదం





విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతో మండల కేంద్రంలోని జీసీసీ ఏరియా పరిధిలో చెట్లకు విద్యుత్ తీగలు తగిలి మంటలు వస్తుండడంతో స్థానిక ప్రజలకు పెను ప్రమాదం పొంచి ఉంది. అసలే వర్షాకాలం కావడంతో చెట్ల ద్వారా విద్యుత్ ప్రసరించి, పొరపాటున ఎవరికైనా తగిలితే ప్రాణ నష్టం వాటిల్లుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పటికప్పుడు విద్యుత్ లైన్లను స్థానిక విద్యుత్ శాఖ తనిఖీ చేయాల్సి ఉండగా, వారి నిర్లక్ష్యంతో ఇలా చెట్ల కొమ్మలకు విద్యుత్ తీగలు తగులుతున్నా కూడా పట్టించుకోవట్లేదని వారు ఆరోపిస్తున్నారు. ఇకనైనా ఏదైనా పెద్ద ప్రమాదం జరిగి, ప్రాణ నష్టం కలుగక ముందే మండల విద్యుత్ అధికారులు చర్యలు చేపట్టాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

**- గుండాల, సెప్టెంబర్ 18 (నినాదం)**

### పనులను వేగవంతం చేయాలని
## కలెక్టర్ మను చౌదరీ ఆదేశాలు
### ట్రైబల్ వెల్ఫేర్ అఫ్లేటెడ్ రెసిడెన్షియల్ బాలికల స్కూల్ కాలేజీ నూతన భవనాన్నిసందర్శించిన కలెక్టర్ నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్ మను చౌదరి





**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, సెప్టెంబర్18 ( నినాదం):** తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ అఫ్లేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కం కాలేజ్ గర్ల్స్ భవన నిర్మాణం పనులు ప్రత్యేక శ్రద్ధ వహించి త్వరిత గతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆదేశించారు.గురువారం మేడ్చల్‌మండలంలోని సోమవారం గ్రామంలో నిర్మిస్తున్న తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ అఫ్లేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ జూనియర్ కాలేజ్ భవన నిర్మాణాన్ని జిల్లా కలె క్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భవన నిర్మాణ పనులు ఎంతవరకు పూర్తయ్యాయని ఇంకా ఎన్ని రోజు లలో పూర్తవుతుందని ఏ ఏ పనులు పెండింగ్ లో ఉన్నాయని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాధాన్యత క్రమంలో అత్య వసరమైన నిర్మాణాలను ముందుగా పూర్తి చేయాలని సూచించారు. డార్మెంటరీ తరగతి గదులు కిచెన్ టాయిలెట్స్ వంటి వాటిని ముం దుగా పూర్తి చేసుకుని వినియోగించుకోవాలని ఆదేశించారు. బోడుప్పల్ లో ప్రైవేటు బిల్డింగ్ లో నిర్వహిస్తున్న ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ను దసరా సెలవుల లోపు తరలించాలని ఆర్సి ఓను ఆదేశించారు. నిర్మాణ పనులను చేపట్టాలని అత్యవసరమైన వాటిని ముందుగా పూర్తి చేసు కుని భవనాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.మొత్తము ఎంత మంది విద్యార్థులు ఉన్నారని కలెక్టర్ అడిగి తెలు సుకున్నారు.అదనంగా అవసరమైన నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపాలని సూచించారు. కార్యక్ర మంలో మేడ్చల్ ఎమ్మార్వో భూపాల్ ఆర్సిఓ నాగార్జున ప్రిన్సిపల్ మమత పాల్గొన్నారు.

# సత్తుపల్లి అభివృద్ధికి కట్టుబడి వున్నా
### మంత్రి తుమ్మల నాగేశ్వరావు

### నీలాద్రి అర్బన్ పార్క్ లో పలు అభివృద్ధి పనులు, అటవీశాఖ మీటింగ్ హాల్ ను ప్రారంభించిన మంత్రి







**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 18: (నినాదం) :** సత్తుపల్లి సమగ్ర అభివృద్ధికి చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. గురువారం సత్తుపల్లి పట్టణంలోని నీలాద్రి అర్బన్ పార్క్ లో నూతనంగా ఏర్పాటు చేసిన చైన్ లింక్ ఫెన్సింగ్, ఎకోఫ్రెండ్లీ సఫారీ వెహికల్‌ను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్‌దత్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టారాగమయి దయనంద్, సిసిఎఫ్ భీమా నాయక్, జిల్లా అటవీశాఖ అధికారి సిద్దార్థ్ విక్రం సింగ్‌లతో కలిసి ప్రారంభించారు. బ్యాటరీ అపరేటెడ్ వెహికల్ లో కలెక్టర్ ను ప్రక్కన కూర్చోపెట్టుకొని మంత్రి డ్రైవింగ్ చేస్తూ పార్క్ మొత్తం వీక్షించారు. తర్వాత సత్తుపల్లి ఖమ్మం ప్రధాన రోడ్డులోని అటవీశాఖ డివిజన్ కార్యాలయం నందు అటవీ అమరవీరుల స్థూపం వద్ద పుష్పగూచ్ఛం ఉంచి నివాళులు అర్పించి మొక్కను నాటారు.

పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన పోడియంను ప్రారంభించారు. అనంతరం అటవీశాఖ సత్తుపల్లి కార్యాలయంలో నూతనంగా నిర్మించిన మీటింగ్ హాల్ ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారం భించారు. అడవుల సంరక్షణ పర్యవేక్షణ కోసం అటవీ సిబ్బందికి రక్షణ పరిక రాలు, మొబైల్ ఫోన్‌లను మంత్రి అందజేశారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ సత్తుపల్లి పట్టణ సుందరీకరణ కోసం చిత్తశుద్ధితో పనిచేస్తే ప్రజల హృదయాల్లో అధికారులు,ప్రజాప్రతినిధులు చిరస్థాయిలో నిలిచిపోతారని అన్నారు. బేతుపల్లి హై లెవెల్ కెనాల్, వేంసూరు ఎత్తిపోతల పథకం వంటి కొన్ని అభివృద్ధి పనులను భగవంతుడు శ్రీరామచంద్రుని ఆశీస్సులతో పూర్తిచేసే అవకాశం సత్తుపల్లి ప్రజలు తనకు అందించారని మంత్రి తెలిపారు. నీలాద్రి అర్బన్ పార్క్ అభివృద్ధి కోసం ప్రతిపాదనలు తయారు చేస్తే ప్రభుత్వంతో చర్చించి నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తామని అన్నారు. మన దగ్గర ఉన్న చెరువు, బడి, కళాశాల, రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు. సింగరేణి వల్ల సత్తుపల్లి నియోజక వర్గ పరిధిలో ఉత్పన్నమయ్యే పర్యావరణ కాలుష్యాన్ని తగ్గిస్తూ నష్ట పోయిన గ్రామాల అభివృద్ధికి నిధులుమంజూరు చేసేలా సంబంధిత శాఖ మంత్రి, సింగరేణి ఎండితో చర్చిస్తామని, దీనికి అనుగుణంగా సమగ్ర రిపోర్టు తయారు చేయాలని తెలిపారు.సీతారామ ఎత్తిపోతల పథకం క్రింద యాతాలకుంట టన్నెల్, ఇతర పనులు పూర్తి చేసేం దుకు అవసరమైన భూసేకరణ పూర్తిచేస్తే రాబోయే జూన్ నాటికి గోదావరి జలాలను తీసుకుని వస్తానని మంత్రి తెలిపారు.

వేంసూరు మండలానికి కృష్ణ జలాలతో పాటు గోదావరి జలాలు అం దించేందుకు కృషి చేస్తానని అన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా మన్మోహన్ సింగ్‌ఎర్త్ సైన్స్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఆయిల్ పామ్ పంట సాగు విస్తరిస్తున్న నేపథ్యంలో కల్లూరు గూడెంలో మరోఫ్యాక్టరీ నిర్మాణం చేస్తున్నామని, ఆయిల్ పామ్‌పంట ఉత్పత్తి పెరిగేందుకు తెనే టీగలను పెంచాల న్నారు. చిన్నపిల్లలు ఆకర్షితులయ్యే విధంగా జంతువులు, ఇతర వసతు లను పార్కులో ఏర్పాటు చేయాలని, దీనికి అవసరమైన పూర్తి సహాయ, సహకారం ప్రభుత్వం తరపున అందిస్తామని అన్నారు. మొక్కల పెంపకం ప్రణాళిక ప్రకారం చేయాలని, రోడ్ల విస్తరణ ప్రణాళికలు ఉన్న ప్రదేశాలలో రోడ్లకు కొంత దూరంలో మొక్కలు పెట్టాలని, కరెంట్ తీగలు క్రింద ఎటువంటి మొక్కలు పెట్టాలో ప్రణాళిక సిద్ధం చేసుకో వాలన్నారు.

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సత్తుపల్లి ప్రాంతంలో ఓపెన్‌కాస్ట్ మైనింగ్ ద్వారా వచ్చే దుష్పరిణామాలను తగ్గించేందుకు వీలుగా అర్బన్‌పార్క్‌ను వీలైనంత మేరకు ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని, మంత్రితో కలిసి నీలాద్రి అర్బన్ పార్క్‌లో అభివృద్ధి పనులు ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. అర్బన్ పార్క్ అభివృద్ధికి కృషి చేస్తున్న అటవీశాఖ సిబ్బందికి కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. సాంకేతికతను వినియోగిస్తూ నీలాద్రి అర్బన్‌ఫారెస్ట్‌లో మనం సృష్టించిన వన సంపదను శాశ్వతంగా కాపాడుకోవాలని కలెక్టర్ తెలిపారు.

అర్బన్ ఫారెస్ట్‌సంరక్షణ కోసంఅటవీశాఖకు డ్రోన్ కెమెరాలను అందించడం జరుగుతుందని, వెలుగు మట్ల,నీలాద్రి అర్బన్ ఫారెస్ట్ సంరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. అర్బన్ ఫారెస్ట్ సందర్శనకు ప్రజలు అధి కసంఖ్యలో వచ్చేలా చూస్తే వన సంపద సంరక్షణకు ఉపయో గపడుతుందన్నారు.ప్రతినెలా అటవీ సంరక్షణ కోసం ఎఫ్.పి.సి. కమిటీ సమావేశాలు నిర్వహించి క్షేత్ర స్థాయిలో ఉత్పన్న మయ్యే చిన్నచిన్న సమస్యలు ఏర్పాటుకు పరిష్కరించు కోవాలన్నారు. అడవుల సంరక్షణకు ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఎస్ మంజుల, సత్తుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, కల్లూరు మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్, సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### కల్కి-2 నుంచి
## తప్పుకున్న దీపిక



ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కల్కి 2898 ఏడీ' పార్ట్-2 నుంచి దీపక తప్పుకున్నారు.గతేడాది విడుదలైన ఈ చిత్రం భారతీయ సినిమాకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చి ఎన్నో అవార్డులను సొంతం చేసుకుంది. దీనికి సీక్వెల్ ఉన్నట్లు- ఇప్పటికే చిత్రబృందం వెల్లడించిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ మూవీ టీమ్ సడెన్ షాక్ ఇచ్చింది. దీని సీక్వెల్‌లో దీపికా పదుకొణె నటించడం లేదని స్పష్టం చేసింది. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణ సంస్థ పోస్ట్ పెట్టింది.'కల్కి' సీక్వెల్‌లో దీపిక భాగం కాదని అధికారికంగా తెలియజేస్తున్నాం. తొలి భాగం కోసం ఆమెతో సుదీర్ఘ ప్రయాణం చేసినప్పటికీ రెండో పార్ట్‌లో భాగస్వామి కాలేకపోయింది. గొప్ప టీమ్‌తో కల్కి సీక్వెల్ మీ ముందుకు వస్తుంది. భవిష్యత్తులో దీపిక మంచి సినిమాలతో అలరించాలని కోరుకుంటు న్నాం అని వైజయంతీ మూవీస్ పోస్ట్ పెట్టింది. నిర్మాణ సంస్థ ప్రకటనతో అభిమానులు షాక్ అవుతున్నారు. గత కొన్ని రోజులుగా దీపికా పేరు నిత్యం సోషల్ మీడియాలో వైరల్‌గా మారు తున్న విషయం తెలిసిందే. ఇటీవల ఆమె ఓభారీ ప్రాజెక్ట్ నుంచి వైదొలగినట్లు కూడా వార్తలు వచ్చాయి. ఇప్పుడు ఈ భారీ అప్‌కమింగ్ సినిమా నుంచి ఆమె వైదొలగడం చర్చనీయాంశంగా మారింది.

## కిస్ మూవీ ట్రైలర్ విడుదల



తమిళ నటుడు కవిన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'కిస్'. 'దాదా' సినిమాతో మంచి హిట్ అందుకున్న కవిన్.. ఈ రొమాంటిక్ కామెడీ చిత్రంలో నటిస్తుండటంతో సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ప్రముఖ కొరియోగ్రాఫర్ సతీష్ కృష్ణన్ ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతుండగా.. రోమియో పిక్చర్స్ బ్యానర్‌పై రాహుల్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం సెప్టెంబర్ 19న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా, సినిమా నుంచి తాజాగా తెలుగు ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఇందులో కవిన్.. ప్రేమ, ముద్దు అంటే అస్సలు ఇష్టపడని యువకుడి పాత్రలో కనిపిస్తున్నారు. గతంలో జరిగిన సంఘటనల కారణంగా ప్రేమపై నెగిటివ్ భావాలు ఏర్పడిన అతడి జీవితంలోకి 'ప్రీతి' అనే అమ్మాయి ప్రవేశించిన తర్వాత ఎలాంటి మార్పులు జరిగాయి? అన్నదే ఈ సినిమా ప్రధాన కథాంశం.ఈ చిత్రం తెలుగు, తమిళంతో పాటు- హిందీ భాషల్లో కూడా విడుదల కానుంది.

## ఎఎన్నార్ 101 జయంతి స్పెషల్
### డక్టర్ చక్రవర్తి, ప్రేమాభిషేకం రీ-రిలీజ్ థియేటర్లలో ఉచితంగా ప్రదర్శన

దివంగత అక్కినేని నాగేశ్వరరావు 101వ జయంతి సందర్భంగా అభిమానులకు ప్రత్యేక బహుమతి సిద్ధమైంది. ఆయన నటించిన సూపర్‌హిట్ క్లాసిక్ చిత్రాలు డాక్టర్ చక్రవర్తి, ప్రేమాభిషేకం మళ్లీ పెద్ద తెరపైకి వస్తున్నాయి. ముఖ్యంగా, ఈ సినిమాలను ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని ఎంపిక చేసిన థియేటర్లలో అది కూడా ఉచిత టిక్కెట్లతో ప్రదర్శించనున్నారు. ఇది నిజంగా అభిమానుల్లో విశేష ఆనందాన్ని కలిగిస్తోంది. ఈ రెండు ప్రసిద్ధ చిత్రాలు సెప్టెంబర్ 20 నుంచి మళ్లీ రీ-రిలీజ్ అవుతున్నాయి. పెద్ద తెరపై ఏఎన్ఆర్ మాయాజాలాన్ని మళ్లీ ఆస్వాదించే అరుదైన అవకాశం ఇది. ఈ ప్రత్యేక ప్రదర్శనలకు టిక్కెట్లు- బుక్ మై షో లో ఉచిత రిజర్వేషన్ కోసం అందుబాటులో ఉన్నాయి. ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, ఒంగోలు వంటి ప్రధాన నగరాల్లోని ప్రముఖ థియేటర్లలో ప్రదర్శనలు జరగనున్నాయి. వీటిలో వైజాగ్‌లో క్రాంతి థియేటర్, ఒంగోలులో స్వర్ణ ప్యాలెస్, విజయవాడలో కృష్ణ టాకీస్, అలాగే హైదరాబాద్‌లోని ఒక ప్రసిద్ధ థియేటర్ కూడా ఉన్నాయి. రాబోయే రోజుల్లో మరిన్ని కేంద్రాలను జోడించే అవకాశం ఉందని సమాచారం. ఏఎన్ఆర్ జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక కార్యక్రమం ద్వారా ఆయన నటన, సిల్వర్ స్క్రీన్‌పై సృష్టించిన మాయాజాలాన్ని అభిమానులు మరోసారి ఆస్వాదించనున్నారు. అభిమానులు తమ తమ నగరాల్లోని థియేటర్లకు వెళ్లి, కుటుంబసభ్యులతో కలిసి ఈ క్లాసిక్ సినిమాలను చూసి ఆనందించాలని పిలుపునిచ్చారు.





## కుటుంబ గొడవలతో మౌనంగా ఉన్నా
### దక్ష ప్రమోషన్‌లో వెల్లడించిన మంచు లక్ష్మి



ఇంట్లో ఎవరు హిట్ అందుకున్నా.. అది అందరి విజయంగా భావించి ఆనందిస్తానని నటి మంచు లక్ష్మి అన్నారు. తన తండ్రి మోహన్‌బాబుతో కలిసి ఆమె నటించిన యాక్షన్ చిత్రం 'దక్ష' 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చిత్ర ప్రచారంలో ఆమె బిజీగా ఉన్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తమ కుటుంబంలో జరిగిన గొడవలపై మాట్లాడారు. మిరాయ్' విజయాన్ని నేను కూడా ఎంజాయ్ చేస్తున్నాను. కుటుంబంలో ఎవరికి సక్సెస్ వచ్చినా మా అందరిదిగా భావించి ఆనందిస్తా. ఒకరి కష్టం వృథా కావాలని ఎప్పుడూ కోరుకోను. జీవిత పాఠాలు నేర్చుకోవాలి అనుకుంటాను.. కానీ, కష్టానికి ప్రతిఫలం రాకుండా ఉండాలని ఎప్పుడూ కోరుకోను. ఎందుకంటే ఈ రంగంలో ఎన్ని ఇబ్బందులు ఉంటాయో నాకు తెలుసు. ఒక ఆర్టిస్ట్‌గా వాళ్లకు సలహాలు ఇస్తాను. 'మిరాయ్' సక్సెస్‌ను ఎంజాయ్ చేయమని మొన్న కలిసినప్పుడు కూడా మనోజ్‌కు చెప్పానని అన్నారు. ఒక కుటుంబంలో ఏదైనా సమస్య వచ్చినప్పుడు అందరూ నలిగిపోతారు. అలా జరగదు అని చెప్పడం అబద్ధం. కానీ, మేము ఉండేది అద్దాల మేడలో.. ఏం చెప్పినా తల, తోక కట్ చేసి వాళ్లకు నచ్చినట్లు- రాసుకునే రోజులివి. అలాంటప్పుడు సైలెంట్‌గా ఉండడమే ఉత్తమం అని నాకు అనిపించింది. అందుకే మౌనంగా ఉన్నాను. గతంలో ఏది ఒప్పు, ఏది తప్పు అని ఆలోచించేదాన్ని. ఇప్పుడు అలా ఆలోచించడం లేదు. దీని వల్ల నేను ఆనందంగా ఉంటానా, బాధపడతానా అని ఆలోచిస్తున్నాను. జీవితంలో ఏదైనా మనకు ఒక పాఠం నేర్పడానికే వస్తుంది. ఏది జరిగినా మౌనంగా ఆలోచిస్తే ప్రశాంతత లభిస్తుందని మంచు లక్ష్మి చెప్పారు.

## సెప్టెంబర్ సినిమాలకు కలసి వచ్చింది
### కిష్కింధపురి సక్సెస్ మీట్‌లో అనిల్ రావిపూడి



ఈ సెప్టెంబర్‌లో థియేటర్లు కళకళలాడుతున్నాయని అనిల్ రావిపూడి పేర్కొన్నారు. ఇది సక్సెస్‌ఫుల్ సెప్టెంబర్ అన్నారు. వరుస సినిమాలతో పండగ వాతావరణం నెలకొందని.. ఇదే కొనసాగాలని కోరుకుంటున్నానని అన్నారు. బెల్లంకొండ సాయి శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'కిష్కింధపురి' ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి పాజిటివ్ టాక్ సొంతం చేసుకుంది. తాజాగా ఆడియన్స్‌కు ధన్యవాదాలు చెబుతూ టీమ్ హైదరాబాద్‌లో సక్సెస్ మీట్ నిర్వహించింది. ఈ ఈవెంట్‌కు దర్శకుడు అనిల్ రావిపూడి, బాబీ, అనుదీప్, వశిష్ఠలతో పాటు- హీరో సాయి దుర్గా తేజ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. హారర్ సినిమాలు ఎలా ఉన్నా అందరూ ఆదరణ సొంతం చేసుకుంటాయని అందరూ అనుకుంటారు. కానీ, వాటిలో కంటెంట్ ఉంటేనే ప్రేక్షకులు ఆదరిస్తారు. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ వాళ్ల నాన్న ఎంత పెద్ద నిర్మాతో అందరికీ తెలిసిందే. అయినా సాయి మాత్రం ఏ సినీ నేపథ్యం లేనట్లు- కష్టపడుతుంటాడు. అనిల్ రావిపూడి- చిరంజీవి కాంబినేషన్‌లో రానున్న సినిమాలో కొన్ని సన్నివేశాలు చూశాను. చాలా బాగున్నాయి. కచ్చితంగా బ్లాక్‌బస్టర్ అవుతుంది. ఈ సినిమాతో విజయాన్ని సొంతం చేసుకున్న నిర్మాత సాహు గారపాటి.. సంక్రాంతికి చిరంజీవి చిత్రంతో మరోసారి మంచి ఫలితాలు చూస్తారని బాబీ నమ్మకంగా చెప్పారు.తెలుగు సినిమాలకు థియేటర్‌లలో జనాలు రావడం లేదని ఈ మధ్య కామెంట్స్ వినిపించాయి. కానీ, సెప్టెంబర్‌ను మాత్రం ఆడియన్స్ సెలబ్రేట్ చేసుకున్నారు. సాయి దుర్గాతేజ్ అంటే నాకు చాలా ఇష్టం. ఒక బ్రదర్‌గా ఆయన ఎప్పుడూ నాకు తోడున్నారని సాయి శ్రీనివాస్ తెలిపారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 83330 68787